


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 16 సెప్టెంబర్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 286

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం శుద్ధ ద్వాదశి మ.3.02, శ్రావణం సా.4.50, వర్జ్యం రా.8.47 నుంచి 10.19 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.52 నుంచి 5.42 వరకు

## మూడు సూత్రాలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం



2లో

- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

బోరబండలోని నాట్కో ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణ భారత్ ట్రస్ట్ హైదరాబాద్ చాప్టర్, ఏఐజీ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభించారు.

### కేజ్రీవాల్ "సోనియాగాంధీ" మోడల్ అనుసరిస్తున్నారని
## బీజేపీ ఎద్దేవా "జిమ్మిక్"గా కాంగ్రెస్ వర్ణన

- రెండు రోజుల తర్వాత రాజీనామా చేస్తానని కేజ్రీవాల్ ప్రకటన
- కేజ్రీవాల్‌ది "సోనియా గాంధీ" మోడల్
- భార్యని సీఎం చేయడానికే రెండు రోజుల వ్యవధి
- ఢిల్లీ సీఎంపై మండిపడుతున్న బీజేపీ
- జిమ్మిక్‌గా కొట్టిపారేసిన కాంగ్రెస్



వివరాలు-6లో

### వందే భారత్ రైళ్లు
# ప్రారంభించిన ప్రధాని

- ఝార్ఖండ్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- టాటానగర్-పాట్నా వందేభారత్ రైలుకు టాటా నగర్‌లో ప్రారంభోత్సవం
- అదే సమయంలో మిగతా ఐదు రైళ్లకు వర్చువల్‌గా ప్రారంభోత్సవం
- రూ.660 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం
- తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు



6లో

వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైళ్లు టాటానగర్-పాట్నా, బ్రహ్మపూర్-టాటానగర్, రూర్కెలా-హౌరా, డియోఘర్-వారణాసి, భాగల్పూర్-హౌరా, గయా-హౌరా వంటి ఆరు కొత్త మార్గాలలో ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. ఈ వందే భారత్ రైళ్లు గంటకు 160 కి.మీల వేగంతో ప్రయాణిస్తాయని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. 24 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిత్యం 120 ట్రిప్పులతో ఇవి ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో వివిధ రైల్వే ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేశారు.

### రెండు రోజుల్లో సీఎం పదవికి
# రాజీనామా

- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రకటన
- ప్రజలు తీర్పు ఇచ్చే వరకు సీఎం కుర్చీలో కూర్చోను
- ఎన్నికలు జరిగే వరకు మరొకరికి సీఎంగా బాధ్యతలు
- సిఎంగా అతిషిని ప్రకటించే అవకాశం

మరో రెండు రోజుల తర్వాత తాను ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేయబోతున్నానని అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. ప్రజలు తీర్పు ఇచ్చే వరకు తాను సీఎం కుర్చీలో కూర్చోనన్నారు. ప్రతీ ఇళ్లు, ప్రతీ వీధికి వెళ్లి ప్రజలను కలుస్తానన్నారు. తాను ఏ తప్పు చేయలేదని, నిర్దోశినని నమ్మితే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ రోజు జరిగిన ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# చంద్రబాబు స్థితప్రజ్ఞుడు

- జనం డబ్బుకు కాదు.. లొంగేది.. అభిమానానికని నిరూపించారు
- జనం కుంగిపోకుండా జాగ్రత్త పడ్డారు
- మాటలతోనే ధైర్యం చెప్పారు

నలభై సంవత్సరాల సుధీర్ఘ అనుభవం ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఇటీవల చోటుచేసుకున్న వరదలు ఎంతో ఉపయోగపడింది. ఒకవైపు ప్రకాశం బ్యారేజి వద్ద గంటకో విధంగా పెరుగుతున్న వరద నీరు, మరోవైపు రోజు రోజుకీ వరద నీటి మట్టాన్ని పెంచుకుంటూ గ్రామాలను ముంచెత్తుతున్న బుడమేరు. ఈ రెండు విపత్కర పరిస్థితులను సద్దుమణిచే ప్రయత్నంలో ఉన్న బాబుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఆ పార్టీ నుంచి ఎదురైన విమర్శలు చిన్నపాటి ఆటంకాలు, చికాకును కలిగించాయి.



2లో

### చంద్రబాబు
## నోరు విప్పాలి



7లో

- ట్విటర్‌లో షర్మిల ట్వీట్

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలల అంశంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసి వైద్యాన్ని ప్రైవేటు పరం చేస్తున్నారా ? అని చంద్రబాబును ఆమె ప్రశ్నించారు. ఇప్పటికే వైద్య విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### మెరుగైన రహదారులు
# నిర్మిస్తాం



2లో

- ప్రజల సౌకర్యార్థం మరిన్ని ఆర్టిసి బస్సులు ఎలక్ట్రికల్ బస్సులు త్వరలో ఏర్పాటు చేస్తాం
- ప్రజా సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం
- రవాణా శాఖ యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి

## అంతా ఇంతే!



ఈ నటి జత్వానీ కేసులో ఇంకెందరున్నారో సార్

### ముగ్గురు ఐపీఎస్ అధికారులపై
# సస్పెన్షన్ వేటు

- ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు. విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా సస్పెన్షన్
- ఐపీఎస్ అధికారి విశాల్‌గున్నిని సస్పెన్షన్ చేస్తూ ప్రభుత్వ ఉత్వర్వులు
- ముంబయి నటి వ్యవహారంతో పాటు ముగ్గురిపై పలు అభియోగాలు
- ఒక వైసీపీ నేతపై కేసు నమోదు

ముంబై నటి కాదంబరి జెత్వానీ వేధింపుల కేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు సస్పెండ్ అయ్యారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు. విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా తాతా, మరో ఐపీఎస్ అధికారి విశాల్‌గున్నిని సస్పెన్షన్ చేస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్వర్వులు జారీ చేసింది.



2లో

### జగన్‌కు మాట్లాడే
# అర్హత లేదు



3లో

- ఆక్రమణలు తొలగింపుపై రాజీపడం
- బుడమేరుకు స్థాయికి మించి వరద
- జగన్‌కి వరదలపై మాట్లాడే అర్హత లేదు
- చంద్రబాబు నిర్ణయాలతో నష్టం తగ్గింది
- మంత్రి నారాయణ ఫైర్

### ఇక అందుబాటులో
# సబ్ రిజిస్ట్రార్

- రాచరికపు పోకడలకు స్వస్తి పలుకుతూ ఆదేశాలు జారీ చేసిన ఆర్ పి సిసోడియా
- న్యాయస్థానాలలో న్యాయమూర్తి తరహాలో కూర్చునే విధానానికి చెల్లుచీటి
- ఎత్తైన పోడియం, ప్రత్యేకంగా ఉండే కుర్చీ, అడ్డుగా ఎర్రని వస్త్రం ఇక కనిపించవు
- కొనుగోలు, అమ్మకం దారులకు తగిన గౌరవం లభించేలా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రజలతో స్నేహ పూర్వకంగా ఉండేలా ప్రభుత్వ ఆదేశాలు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇకపై రాజరికపు పొకడలు కనిపించవు. న్యాయస్థానాలలో న్యాయమూర్తుల తరహాలో సబ్ రిజిస్ట్రార్లు కూర్చొనే విధానానికి చెల్లు చీటి పలికేలా రిజిస్ట్రేషన్‌ల శాఖ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల రూపు రేఖల మార్పుకు సంబంధించి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తాజా అదేశాలు జారీ చేసారు.



7లో

# మూడు సూత్రాలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం : వెంకయ్యనాయుడు

**ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బోరబండలోని నాట్కో ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణ భారత్ ట్రస్ట్ హైదరాబాద్ చాప్టర్, ఏఐజీ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రారంభించారు. కార్పొరేట్ ఆస్పత్రి వైద్యులే పేదల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు చేసి, తగిన సూచనలు ఇవ్వాలన్న మంచి ఆలోచనతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దురలవాట్లకు దూరంగా ఉండటం.. ఈ మూడు సూత్రాలను తప్పనిసరిగా పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం మన సొంతమని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. వీటిపై వైద్యులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.
బోరబండ బస్తీలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో భాగస్వాములైన ఏఐజీ ఆస్పత్రి యాజమాన్యానికి, ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ నవీన్‌రెడ్డి, శిబిరంలో సేవలు అందించిన వైద్యులకు స్వర్ణ భారత్ ట్రస్ట్ నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.




# చంద్రబాబు స్థితప్రజ్ఞుడు

**● జనం డబ్బుకు కాదు.. లొంగేది.. అభిమానానికని నిరూపించారు ● జనం కుంగిపోకుండా జాగ్రత్త పడ్డారు ● మాటలతోనే ధైర్యం చెప్పారు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నలభై సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఇటీవల చోటుచేసుకున్న వరదలు ఎంతో ఉపయోగపడింది. ఒకవైపు ప్రకాశం బ్యారేజి వద్ద గంటకో విధంగా పెరుగుతున్న వరద నీరు, మరోవైపు రోజు రోజుకీ వరద నీటి మట్టాన్ని పెంచుకుంటూ గ్రామాలను ముంచెత్తుతున్న బుడమేరు. ఈ రెండు విపత్కర పరిస్థితులను సద్దుమణిచే ప్రయత్నంలో ఉన్న బాబుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఆ పార్టీ నుంచి ఎదురైన విమర్శలు చిన్నపాటి ఆటంకాలు, చికాకును కలిగించాయి. అయితే రాజకీయాల్లో అనేక ఎత్తు పల్లాలను చవిచూసిన చంద్రబాబు వాటిని పట్టించుకోకుండా వరద బాధితులను కాపాడేందుకు అహరహం శ్రమించారు. జనం డబ్బుకు కాదు.. లొంగేది.. అభిమానానికని నిరూపించారు.
అనూహ్యంగా వచ్చిపడిన బుడమేరు వరదకు ప్రభుత్వమే ఖంగుతున్నది. మునుపెన్నడూ లేని రీతిలో ఎదురైన ఈ విపత్కర పరిస్థితిని ఏ విధంగా పరిష్కరించాలో మొదటి ఒకటి రెండు రోజులు అటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇటు ఉన్నతాధికారులకు అర్థం కాలేదు. అయినా కంగారు పడలేదు. ప్రజల్ని కంగారు పెట్టలేదు. స్థితప్రజ్ఞతతో వ్యవహరించారు. ఆయన పనితీరును చూసి జనం కూడా కంగారు పడలేదు. కారణం.. వారి కష్టాన్ని తన కష్టంగా భావించిన చంద్రబాబును చూసుకుని. వరదలు వచ్చినప్పుడు ఆయన విశ్రాంతి మందిరంలో కూర్చుని అధికారులను పంపించలేదు. తానే స్వ యంగా మోకాళ్లోతు నీటిలో దిగారు. ప్రజలకు ఏమీ తీసుకువెళ్లలేదు.. కొండంత మనోధైర్యాన్ని తప్ప. తొలి రెండు రోజులు పాపం.. అలానే జరిగిపోయింది. ఆ సమయంలో అసలు ఏం చేయాలో కూడా అర్థం కాలేదు. అయినా.. జనం కుంగిపోకుండా జాగ్రత్త పడ్డారు. తన మాటలతోనే వారికి ధైర్యం చెప్పారు. చేయాల్సిన పనులు తర్వాత నుంచి వేగం పెంచారు. ఆహారం, నీరు.. అందించారు. ఎక్కడెక్కడ నుంచో మనుషులను రప్పించారు. నేనున్నానంటూ.. ముందుకు సాగారు. ఇతమిత్థంగా చెప్పాలంటే.. ఇప్పటి వరకు వరద ప్రభావిత ప్రాంతాల్లోని వారికి అందింది.. రేషన్, ఆహారం, తాగునీరు మాత్రమే. కానీ, వారు రెచ్చిపోలేదు. తమకు ఏమీ చేయలేదన్న బాధ కూడా వారిలో పెద్దగా కనిపించడం లేదు. రీజన్.. ఏదైనా చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్న భావనను వారిలో నింపగలిగారు. ఆ భరోసాను చంద్రబాబు ఇప్పటికే ఇచ్చేశారు. ఇక, పవన్ కల్యాణ్.. క్షేత్రస్థాయికి వెళ్లలేదు. కానీ, ఆయన చేయాల్సింది ఆయన చేశారు. పంచాయతీలకు లక్ష చొప్పున 400 పంచాయతీలకు ఇచ్చారు. కోటి రూపాయలను వరద ప్రభావిత ప్రాంతాల కు సాయంగా అందించారు. ఇదీ.. ఆయన రాకపోయినా.. జరిగిపోయిన పని. మంత్రి మనోహర్ ఇటీవల జగన్ గురించి కొన్ని వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో జగన్ నేర్చుకోవాల్సింది చాలా ఉందని చెప్పారు. నాలుగు రాళ్లు వేయడం తేలిక.. రాళ్లు తీయడమే కష్టమని చెప్పారు. చంద్రబాబు, పవన్‌లు చేసింది.. రాళ్లు వేయడం కాదు.. కష్టాల రాళ్లను తొలగించడం. దీనినుంచే జగన్ చాలా నేర్చుకోవాలి!! నేర్చుకుంటారా? లేదా? అనేది చూడాలి. ప్రజలను ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితం చేయాలని చూసిన మాజీ ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల్లో బొక్క బోర్లా పడ్డారు. అప్పుడు ఇటీవల చోటుచోసుకున్న సంఘటనలు వల్ల స్పష్టమైన అంశం ఏమిటంటే ...జనం డబ్బుకు కాదు.. లొంగేది.. అభిమానానికి

# ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్ వేటు



**● ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు. విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా సస్పెన్షన్ ● ఐపీఎస్ అధికారి విశాల్‌గున్నిని సస్పెన్షన్ చేస్తూ ప్రభుత్వ ఉత్వర్వులు ● ముంబయి నటి వ్యవహారంతో పాటు ముగ్గురిపై పలు అభియోగాలు ● ఇప్పటికి ఐదుగురు పోలీస్ అధికారులపై చర్యలు ● ఒక వైసీపీ నేతపై కేసు నమోదు ● ఇంకా ఎందరిపై కేసులు నమోదు కానున్నాయో?**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముంబై నటి కాదంబ్రి జ్వానీ వేధింపుల కేసులో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు సస్పెండ్ అయ్యారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు. విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా తాతా, మరో ఐపీఎస్ అధికారి విశాల్‌గున్నిని సస్పెన్షన్ చేస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్వర్వులు జారీ చేసింది. ఈ నటి వ్యవహారంలో ముగ్గురి ఐపీఎస్ లపై పలు అభియోగాలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నటి కాదంబ్రి జ్వానీ తనకు జరిగిన అన్యాయాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు. ఈ కేసులో వైసీపీకి చెందిన కీలక నేతలు ఇచ్చిన సూచనల మేరకు అప్పట్లో కేసు నమోదు అయిందని, తనను, కుటుంబాన్ని 40 రోజులకుపైగా రిమాండ్ లో ఉంచడం వంటి అనేక విషయాలను ఆమె ఆధారాలతో సహా ప్రభుత్వానికి వివరించారు. ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులు చేపట్టిన విచారణలో వైసీపీ నేత కుక్కల విద్యాసాదర్, అ సమయంలో విజయవాడలో పనిచేసిన ఏసీపీ హనుమంతరావు, అప్పటి ఇబ్రహీంపట్నం సీఐ ఎం సత్యనారాయణల ప్రమేయం పూర్తిగా ఉన్నట్టు నిర్ధారణ అయింది. నటి ఇంటరాగేషన్‌లో ఏసీపీ హనుమంతరావు కీలక పాత్ర వహించారు.. అలాగే సీఐ సత్యనారాయణ దర్యాప్తు అధికారిగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించిన అంశాలను పరిశీలించకుండానే ఉన్నతాధికారుల ఆదేశంతో కేసు నమోదు చేసి అరెస్టు చేశారనే అభియోగాలు రావడంతో వారిని మూడు రోజుల క్రితం ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అలాగే కుక్కల విద్యాసాగర్ పై శనివారం ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు.

# మెరుగైన రహదారులు నిర్మిస్తాం

**● ప్రజల సౌకర్యార్థం మరిన్ని ఆర్టిసి బస్సులు ఎలక్ట్రికల్ బస్సులు త్వరలో ఏర్పాటు చేస్తాం ● ప్రజా సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం ● రవాణా శాఖ యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ● ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రజల సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ లో మెరుగైన రహదారులు నిర్మిస్తామని అలాగే మరిన్ని ఆర్టీసీ బస్సులతో పాటు ఎలక్ట్రిక్ బస్సులు కూడా త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని ప్రజా



సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని రవాణా శాఖ యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరంలో ఆరు నూతన బస్సులను వారు పూజలు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ ఆర్టీసీని విలీనం చేశారే కానీ సమస్యలు పరిష్కరించక పోవడం వలన ఆర్టీసీ ఉద్యోగుల యొక్క భద్రత, వారి జీవన విధానం కుంటుపడిందని మండిపడ్డారు. వైఎస్సార్ పార్టీ కార్యాలయం కోసం ఆర్టీసీ స్థలాలు తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన 90 రోజులకే ప్రతిరోజు రాష్ట్రంలో మూడు నూతన బస్సులు నడుపుతున్నామని, వచ్చే ఐదు సంవత్సరాలలో ఐదు వేల నూతన బస్సులను తెప్పించేందుకు ముఖ్యమంత్రితో చర్చిస్తామని తెలిపారు. ఇప్పటికే 1400 బస్సులకు గాను 600 బస్సులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బస్సులు నడుస్తున్నాయన్నారు . ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రస్తుతం మార్పు కనిపిస్తోందని, మరింత అభివృద్ధి దశలో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు ఉంటుందని తెలిపారు. ఇందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామానికి నూతన రోడ్లు వేయడం మరమ్మత్తులతో కూడిన రోడ్లను తప్పకుండా వేయడం జరుగుతుందన్నారు. గత వైఎస్సార్ ప్రభుత్వంలో జాతీయ రహదారులు కేంద్ర ప్రభుత్వం అనుమతించినప్పటికీ, వైయస్సార్ ప్రభుత్వం భూమి సేకరించకపోవడం వల్ల ఈరోజు రహదారులు నిర్మించలేక పోయామని తెలిపారు. అనంతరం నూతన బస్సులో వారు కొద్దిసేపు ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ప్రజా రవాణా అధికారి మధుసూదన్, బీజేపీ నాయకులు కోటి సూర్య ప్రకాష్ బాబు, రాజారెడ్డి, డి.చెర్లోపల్లి నారాయణస్వామి, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ, మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు, జింక రామాంజనేయులు, డిపో మేనేజర్ సత్యనారాయణ, షేక్ ఇనాయతుల్లా, సూపర్వైజర్లు సికిందర్, శ్రీరాములు డిపో ఉద్యోగులు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున డీఎస్పీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమీరణలో మంత్రి నారాయణ

**● రాజధానిలో ల్యాండ్ పూలింగ్ కోసం రంగంలోకి దిగిన మంత్రి నారాయణ ● ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు ఇచ్చే రైతుల ఇళ్లకు వెళ్లిన మంత్రి నారాయణ ● మంత్రి నారాయణ చొరవతో భూములిచ్చేందుకు ముందుకొస్తున్న రైతులు ● ఎర్రబాలెం లో 11 మంది రైతుల నుంచి 12.27 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ ద్వారా స్వీకరణ ● ఎవరైనా భూములు ఇవ్వాలనుకుంటే వారి ఇళ్లకే వెళ్లి తీసుకుంటామన్న మంత్రి ● ల్యాండ్ పూలింగ్ ద్వారా ముందుగా భూములు ఇచ్చే రైతులకు ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్న భూముల్లో ప్లాట్‌ల కేటాయింపు ● భూములిచ్చిన మరుసటి రోజే ప్లాట్ ఎంపిక చేసుకునే అవకాశం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ రాజధాని అమరావతి ప్రాంతంలో పర్యటించారు. గతంలో రాజధానికి భూములు ఇవ్వని రైతులు కూడా ఈరోజున స్వచ్ఛందంగా భూములు ఇవ్వడానికి సిద్ధపడ్డారన్నారు. భూములు ఇచ్చే రైతుల ఇంటికి నేరుగా తానె వస్తానని చెప్పారు. గతంలో భూములు ఇచ్చిన రైతులకు లాటరీ పద్ధతిలో ఫ్లాట్స్ ఇచ్చినట్లు చెప్పారు.

ఇవుడు కొంత మేర భూములు మాత్రమే అవసరం అన్నారు. కాబట్టి ఇప్పుడు భూములు ఇచ్చే రైతులకు ఓపెన్ ఆఫర్ ఇస్తున్నామని చెప్పారు.

ప్రభుత్వం దగ్గర ఎక్కడ భూమి ఉందో...అక్కడ వారు కోరుకున్న ప్లాట్స్ ఇవ్వనున్నట్లు చెప్పారు.
జగన్ ప్రభుత్వం రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను అపహాస్యం చేసిందన్నారు మంత్రి నారాయణ.



# ఒక్క మెడికల్ కాలేజీ తీసుకురాని బాబు

గుంటూరు : రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని మాజీ మంత్రి ఆర్కే రోజా అన్నారు. పులివెందుల మెడికల్ కళాశాలకు సీట్లు కేటాయించిన వాటిని రద్దు చెయ్యమని సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎన్ఎంసీకి లేఖ రాయడం దుర్మార్గమని ఎక్స్ వేదికగా మండిపడ్డారామె. వైఎస్ జగన్ చేసిన మంచి ప్రజల్లో చర్చ జరుగుతుందని ఏకంగా ఆయన పేదలకు, ప్రజలకు చేసిన మంచి వ్యవస్థలను నిర్వీర్యం చేయడం దారుణం. చంద్రబాబు తన పాలనలో ఒక్క ప్రభుత్వ మెడికల్ కళాశాలను తీసుకురాలేదు.
ఇప్పుడు వైఎస్ జగన్ ప్రభుత్వ గతంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం పేరుతో ప్రైవేటుపరం చేయాలనుకోవడం క్షమించరాని నేరం. ..వైఎస్ జగన్‌పై ఉన్న ఈర్ష్య, ద్వేషంతో సీఎం చంద్రబాబు ఇలా మన రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేయాలనుకోవడం, ప్రతిభ గల పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయాలనుకోవడం అన్యాయం. రాష్ట్రంలో జగన్ పాలనలో నిర్మాణం చేపట్టిన మెడికల్ కళాశాలలు అన్నీ ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నా అని అన్నారామె.

# వైద్య సిబ్బంది నియామకానికి వినతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పెనుగొండ నియోజకవర్గంలో పీహెచ్ సీలకు నూతన భవనాలు నిర్మించాలని, వైద్య సిబ్బందిని నియమించి మెరుగైన వైద్య సదుపాయలు కల్పించాలని రాష్ట్ర ఆరోగ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పాలసముద్రం సమీపంలో నాసన్ కంపెనీకి ఎదుట రెడ్ క్రాస్ సొసైటీకి కేటాయించిన భూమిని ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పరిశీలించారు.త్వరగా చర్యలు చేపట్టి సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు అన్నారు. బ్లడ్ బ్యాంకు, డయాలసిస్ , కాన్సర్ టెస్టింగ్ సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. పెనుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని పీహెచ్ సీలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని, నూ తన బిల్డింగుల నిర్మాణం చేపట్టాలని మరింత వైద్య సిబ్బందిని నియమించాలని, వైద్యేసేవల్ని మెరుగు పర్చాలని మంత్రి సత్య కుమార్ కి మంత్రి వినతిపత్రం అందజేశారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్

**ఈ నెల 30 నుంచి ఓటు నమోదు కార్యక్రమం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నగారా మోగింది. 2025 మార్చి నెలలో ఎన్నికలు నిర్వహించనున్నారు. కృష్ణా గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు చేసుకోవడానికి అధికారులు షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఓటు హక్కు నమోదుకు సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేశారు. ఈ నెల 30 నుంచి నవంబర్ 6 వరకు ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. పాత ఓటరు లిస్టును పరిగణనలోకి తీసుకోరు. కొత్తగా ఓటు హక్కుకు అర్హులైన వారితో పాటు గతంలో ఓటు హక్కు ఉన్నవారు కూడా మరలా కొత్తగా ఓటు హక్కును పొందాల్సి ఉందని అధికారులు సూచించారు. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా ఓటు హక్కును నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిలకు ఫారమ్ 18లో, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫారమ్ 19లో ఓటు హక్కును పొందాల్సి ఉంది. ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఎన్నికలు జరిగే నియోజకవర్గాల పరిధిలో నివసించే వారంతా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదకు గ్రాడ్యుయేట్ డిగ్రీ ప్రొవిజినల్ లేదా అటెస్టెడ్ జిరాక్స్ కాఫీ తప్పనిసరి. వీటితో పాటు ఫొటో ఆధార్, ఓటర్ ఐడీ లేదా రెసిడెన్స్ ప్రూఫ్‌ను సమర్పించాల్సి ఉంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగు నియోజకవర్గాలలో ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సెకండరీ పాఠశాల ఆపై ఇనిస్టిట్యూషన్‌లో పనిచేస్తూ ఉండాలన్నారు. అసెంబ్లి ఎన్నికలలో ఓటు హక్కు లేకపోయినా అర్హత కలిగి ఉంటే ఈ ఎన్నికలలో ఓటరుగా నమోదు కావచ్చని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా లేదా స్థానిక తహశీల్దారు కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలన్నారు. ఎమ్మెల్సీ నియోజకవర్గాల పరిధిలోని టీచర్లు, గ్రాడ్యుయేట్లు తప్పనిసరిగా ఫారమ్ 18, 19 ద్వారా ఓటరుగా నమోదు కావాలని అధికారులు కోరారు.

# మంగళగిరి స్టేషన్‌కు సురేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విచారణ నిమిత్తం వైసిపి మాజీ ఎంపి నందిగం సురేష్ ను మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు పోలీసులు తీసుకెళ్లారు. టిడిపి రాష్ట్ర కార్యాలయం పై దాడికి సంబంధించిన కేసులో ఈనెల 5 వ తేదిన నందిగం సురేష్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. ఐతే 15 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు పోలీసు కస్టడీకి అనుమతించింది కోర్టు. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం విచారణ అధికారి మంగళగిరి రూరల్ సర్కిల్ కార్యాలయానికి వెళ్లి ఆయన్ని విచారణ చేశారు.

## అరుణాచలేశ్వరుడిని దర్శించుకున్న
# ఏపీ హోమ్ మంత్రి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తిరువణ్ణామలైలోని అరుణాచలేశ్వరుడిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి అరుణాచల గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మొన్నటి వరకూ విజయవాడలో ఉంది వరద బాధితుల కోసం వంగలవూడి అనిత చేపట్టిన సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. పునరావాస కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించారు. ట్రాక్టర్‌పై కూర్చుని సింగ్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ, యనమలకుదురు, చిట్టినగర్ ప్రాంతాల్లో తిరిగి బాధితులను పరామర్శించారు. ఐతే ప్రస్తుతం వరద మొత్తం క్లియర్ కావడంతో అరుణాచలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. ఐతే ఆలయానికి వచ్చిన వంగలపూడి అనితకు ప్రొటోకాల్ ప్రకారం ఆలయ పాలక మండలి సభ్యులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న తర్వాత తీర్థప్రసాదాలను అందజేశారు. అరుణాచలేశ్వరుడిని దీపాలతో అలంకరించి ఆరాధించారు.

# ఏపి సిఎం సహాయ నిధికి విరాళాల వెల్లువ

హైదరాబాద్/అమరావతి : ఎడ తెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలు, వరదలతో విజయవాడలో వరద నీరు పోటెత్తింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఈ నేపథ్యంలో పదుల సంఖ్యలో మరణించారు. వందలాది ఇళ్లు నీటి ముంపులో ఉండిపోయాయి. వేలాది మంది పునరావాస కేంద్రాలకు తరలించారు. దీంతో సహాయక చర్యలను చంద్రబాబు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక చేపట్టింది. అలాంటి వేళ.. వరద బాధితులను ఆదుకునేందుకు ఇప్పటికే పలువురు ముందుకు వచ్చారు... వస్తున్నారు. ఆ క్రమంలో ఆదివారం హైదరాబాద్‌లో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును పలువురు ప్రముఖులు కలిశారు. ఈ సందర్భంగా సీఎం సహాయ నిధికి భారీగా విరాళాలు చెక్కుల రూపంలో అందించారు. వారి వివరాలు..

1) జీవీకే ఫౌండేషన్ ఛైర్మన్ జీవీకే రెడ్డి, జీవీ సంజయ్ రెడ్డి రూ.5 కోట్లు.
2)కాంటినెంటల్ కాఫీ తరవున చల్లా శ్రీశాంత్ రూ. కోటి 11 లక్షలు.
3)చల్లా రాజేంద్రప్రసాద్ ఫ్యామిలీ ఫౌండేషన్ తరవున చల్లా అజిత రూ. కోటి.
4)కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఛైర్మన్ అరుణ్ అలగప్ప, ఎండీ శంకర్ సుబ్రహ్మణ్యం రూ. కోటి 50 లక్షలు.
5)ట్రైజియో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ వేములపల్లి అశోక్, రోహిత్ వేములపల్లి రూ. కోటి
6)లారస్ ల్యాబ్స్ ఫౌండర్ సీఈఓ డాక్టర్ సత్యనారాయణ చావా, నాగరాణి చావ రూ. కోటి.
7)చలసాని చాముండేశ్వరి, శ్రీరామ్ రూ. 25 లక్షలు
8)అనంతవురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రూ.2 లక్షలు
9)నరసింహారావు రూ.2 లక్షలు అందించారు

# జాతి నిర్మాణంలో ఇంజినీర్ల పాత్ర కీలకం : పవన్ కళ్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: జాతి నిర్మాణంలో ఇంజినీర్ల పాత్ర కీలకమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజినీర్స్ డేగా ఈరోజు జరుపుకున్నాం. ఈ సందర్భంగా ఆయన దేశ అభివృద్ధికి సూచికలైన ఇంజినీర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని ట్వీట్ చేశారు. ఈ సంవత్సరం ఇంజినీర్స్ డే సందర్భంగా 'సుస్థిరమైన భవిష్యత్తు కోసం ఆవిష్కరణ' అనే నినాదంతో ఇంజినీర్లు లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగడం అభినందనీయమని వ్యాఖ్యానించారు. అభివృద్ధి చెందుతున్న దశ నుంచి అభివృద్ధి సాధించిన దేశంగా భారతదేశం వేగంగా ప్రయాణించడానికి కారణం ఇంజినీర్లు అని వారి సేవలు అమూల్యమైనవని ప్రశంసించారు. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే ప్రతి సవాలును ఇంజినీర్లు సమర్థవంతంగా ఎదుర్కొని దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నట్టు పవన్ కల్యాణ్ అభిలషించారు.

**కోనోకార్పస్ చెట్టు పర్యావరణానికి హానికరం...**

మనం నాటిన ప్రతి చెట్టు మన పిల్లల భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నారు పవన్ కళ్యాణ్.. అయితే కోనోకార్పస్ చెట్టు పర్యావరణానికి, నీటికి, ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందన్నారు. భూమి అందాన్ని, సమతుల్యతను దెబ్బతీసే వృక్ష జాతులను నాటకుండా ఉండడమే మంచిదన్నారు. వేప, రావి వంటి స్థానిక చెట్లు పెంచుకోవడం మంచిదన్నారు.

# జగన్‌కి మాట్లాడే అర్హత లేదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి నారాయణ ఆదివారం పర్యటించారు. కండ్రికలో జరుగుతున్న పారిశుధ్య పనులను, బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. విజయవాడలో పరిస్థితి మెరుగుపడిందన్నారు. ఆక్రమణలు తొలగింపుపై రాజీపడం.. బుడమేరు ఆక్రమణల తొలగింపు విషయంలో ఎక్కడా రాజీ పడం అన్నారు నారాయణ. ఏ పార్టీ వారు ఎంతటి బలవంతులు ఉన్న బుడమేరు ప్రక్షాళనలో ఎవర్ని ఉపేక్షించమన్నారు. కొంత మంది కోసం 7 లక్షల మంది ఇబ్బందులు పడ్డారన్నారు. త్వరలోనే రామలింగేశ్వరం వద్ద రిటైనింగ్ వాల్‌ను కూడా ఎత్తు పెంచుతామన్నారు. స్ట్రాం వాటర్ డ్రైవ్ పనులు వైసీపీ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే ఇంత విషమ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి అయిందన్నారు . ఎవరికి ఎంత నష్ట పరిహారం ఇవ్వాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారని మంత్రి నారాయణ వెల్లడించారు.

**బుడమేరుకు స్థాయికి మించి వరద..**

విజయవాడలో ఎక్కడ నీరు లేదు పూర్తిగా బయటకు వెళ్లిపోయిందన్నారు నారాయణ. కృష్ణానదికి భారీగా వరదలు రావడం, బుడమేరుకు స్థాయికి మించి వరద రావడం మూడు ప్రాంతాల్లో గండ్లు పడటం వల్లే ఈ ఉపద్రవం ఏర్పడిందన్నారు. వైసీపీ నాయకులు ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియట్లేదన్నారు. బుడమేరు ప్రక్షాళన చేస్తామన్నారు. ఈ నెల 1వ తేదీ ఉదయం 8 గంటలకు బుడమేరులో ఒక అడుగు మాత్రమే వరద ఉందన్నారు. ఆ తర్వాత రెండు గంటలకు మూడు అడుగులకు పైగా వరద పెరిగిపోయిందన్నారు. బుడమేరు ప్రక్షాళనకు త్వరలోనే ఒక కంపెనీ వేస్తామన్నారు. బుడమేరు ప్రక్షాళనలో కొంత ఆక్రమించుకున్న వారికి ఇబ్బంది ఉండవచ్చన్నారు. బుడమేరులో ఎంత మేర ఆక్రమణలు ఉన్నాయో వాటన్నింటిని తొలగిస్తామన్నారు. బుడమేరు ఆక్రమణలో పేదలు ఎవరు ఉన్నా వారికి ఇబ్బందులు లేకుండా వారికి టిడ్కో ఇళ్లు ఇస్తాని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

**జగన్‌కి వరదలపై మాట్లాడే అర్హత లేదు..**

విజయవాడలో వచ్చిన భారీ వర్షాలతో చిరు వ్యాపారులు నష్టపోయారన్నారు నారాయణ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ఆదుకుంటాయని హామీ ఇచ్చారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లను త్వరలోనే మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో రోడ్లు ఏ మేరకు దెబ్బతిన్నాయనేది ఎస్టిమేషన్స్ తయారు చేస్తున్నామన్నారు. వరద పూర్తిగా తగ్గుముఖం పట్టగానే విజయవాడలో ఆగిపోయిన స్ట్రాం వాటర్ డ్రైన్ పనులు ప్రారంభిస్తామన్నారు. మాజీ సీఎం జగన్‌కి వరదలపై మాట్లాడే అర్హత లేదన్నారు. ఎప్పుడూ జగన్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించలేదని మంత్రి నారాయణ ఆరోపించారు.

**చంద్రబాబు నిర్ణయాలతో నష్టం తగ్గింది..**

ఇప్పుడొచ్చిన వరదలకు వేలమంది చనిపోవాల్సి ఉంది కానీ చంద్రబాబు నిర్ణయాలతో ప్రాణ నష్టం తగ్గిందన్నారు. అధికారులు, ప్రభుత్వం ఎక్కడా తప్పు చేయలేదన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి నష్టపరిహారం ఎవరెవరికి ఎంత చెల్లించాలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

యర్రంపాలెం బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచిలో

# దుర్వినియోగం రూ.67.52 లక్షలు వసూలు

- అధికారుల సమక్షంలో సెప్టెంబర్ 17 నుంచి చెల్లింపులు
- కలెక్టర్ పి ప్రశాంతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: జి . యర్రంపాలెం బ్యాంకు ఆఫ్ బరోడా బ్రాంచి లో దుర్వినియోగమై, రూ.67.52 లక్షలను ఈ నెల 17 నుంచి బ్రాంచి లో చెల్లింపులు జరుపు తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ ఆఫ్ బరోడా, జి. యర్రంపాలెం బ్రాంచ్ కు చెందిన వ్యాపార కరస్పాండెంట్ ముతాబత్తుల నానిబాబు ద్వారా కస్టమర్‌లకు చెందిన డిపాజిట్‌లను దుర్వినియోగం చేశారని, ఆ మొత్తాన్ని సంబంధిత ఖాతాదారులకు చెల్లింపులు జరపవలసినదిగా బ్యాంకు అధికారులను ఆదేశిం చామన్నారు. ఆ మేరకు సదరు మొత్తాన్ని తిరిగి ఖాతాదారులకు చెల్లింపులు జరపాలని బ్యాంకు నిర్ణయించి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ లో జమ చేయనున్నట్లు తెలిపారు. రూ. 67.52 లక్షలను విజన్ ఇండియా టెక్ సర్వీసెస్ లిమిటెడ్ నుంచి వసూలు చేసి, 17 వ తేదీ నుండి మా జి. యర్రంపాలెం బ్రాంచ్‌లోని బాధిత కస్టమర్‌లకు మొత్తాలను రీయింబర్స్ చేయనున్నట్లు బ్యాంకు అధికారులు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారని జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఇప్పటికే సంబంధిత సమాచారం

# నష్టపోయిన కార్మికులు, చిరు ఉద్యోగులను ఆదుకోవాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: బుడమేరు వరద ప్రాంతాలైన అజిత్ సింగ్ నగర్, రామా నగర్, వాంబే కాలనీ, శాంతినగర్, న్యూ రాజరాజేశ్వరి పేట తదితర ప్రాంతాల్లో ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, పలువురు సిపిఎం నేతలు పర్యటించారు. బాధితులను, కార్మికులను, వారి కుటుంబాలను పరామర్శించారు. ఇక బాధితులు వారి గోడును వెళ్లగక్కారు. గత 15 రోజులుగా పని లేదు, ఇప్పుడు పని దొరుకుతుందనే గ్యారెంటీ లేదన్నారు. కొన్నిచోట్ల ఉద్యోగాల నుండి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐతే ఈ ప్రాంతంలో భవన నిర్మాణం, హమాలీ, ఆటో, షాపు, ఫర్నిచర్, ప్రింటింగ్ ప్రెస్సులు, మునిసిపల్, ఆటోనగర్, హొటల్, క్యాటరింగ్, ఆసుపత్రులలో పని చేసే కార్మికులు, వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే కాంట్రాక్టు ఉద్యోగులు , ఇంటి పని వారు, చిరు వ్యాపారులు అత్యధిక సంఖ్యలో బొడుమేరు వరద ముంపు ప్రాంతాల్లో జీవిస్తున్నారన్నా విషయం తెలిసిందే. భవన నిర్మాణ కార్మికులకు పనిలేదు, ఆటోలు పూర్తిగా దెబ్బతిన్నాయి, చిరు వ్యాపారం లేదు, ఇళ్ల దగ్గర ఉన్న సరుకు కొట్టుకుపోయి తామంతా ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ కష్టాలు చెప్పలేనివిగా ఉన్నాయని వారు వాపోయారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ వరద బాధితులు అందరినీ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కార్మికులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులను ఆదుకోవడానికి ప్రభుత్వం, కార్మిక శాఖలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. భవన నిర్మాణం కార్మికులందరికీ సంక్షేమ నిధి ద్వారా కనీసం 10 వేల రూపాయలు తగ్గకుండా అదనపు సహాయం చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ వెల్ఫేర్ ఫండ్ ద్వారా అసంఘటిత కార్మికులకు సహాయం అందించాలని తెలిపారు. ప్రావిడెంట్ ఫండ్ నిధి ద్వారా రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈఎస్ఐ తక్షణమే వరద ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, తాత్కాలిక ఆసుపత్రి ఏర్పాటు చేసి మందులు అందించాలని, కార్మికుల ఆరోగ్యాలు దెబ్బతిన్నందున, వారికి జీతంతో కూడిన సెలవులు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులందరికీ 15 రోజులు పాటు వేతనంతో కూడిన సెలవు ప్రకటించేలా ప్రభుత్వం జీవో ఇవ్వాలని కోరారు. చిరు వ్యాపారులకు బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు రుణమాఫీ చేసి, సబ్సిడీతో కూడిన కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. ఉపాధి కోల్పోయిన కార్మికులకు ఉపాధి చూపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఈ శ్రమ పథకం ద్వారా కార్మికులను ఆదుకోవాలని, మరణించిన కార్మికులకు కార్మిక శాఖ 25 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఇంటి పని వారిని కార్మికులుగా గుర్తించి వారికి సహాయం అందించాలని కోరారు. దెబ్బతిన్న ఆటోలకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించాలన్నారు. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ పేరుతో సహాయం నిరాకరిస్తున్నారని, ఇన్సూరెన్స్ ఉన్న వారికి కూడా నామమాత్రపు పరిహారం చెల్లిస్తున్నారన్నారు. ప్రభుత్వ బ్యాంకులు, ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు ఆటో, ఇతర వాహనాలపై ఉన్న రుణాలు చెల్లింపులు వాయిదా వెయ్యాలని, కొత్త రుణాలు ఇవ్వాలని తెలిపారు. దెబ్బతిన్న చిన్న పరిశ్రమలు, వ్యాపారులను ఆదుకుని కార్మికులకు ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కార్మిక శాఖలు వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి, కార్మిక మంత్రులు స్పందించాలని కోరారు. ఈ పర్యటనలో బాబురావుతో పాటు కే.దుర్గారావు, పీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలపై వైసిపి-టిడిపి మాటల యుద్ధం

- ప్రభుత్వాన్ని విమర్శిస్తూ జగన్ ఘాటు ట్వీట్
- బిల్డప్ ఆపాలంటూ టీడీపీ స్ట్రాంగ్ కౌంటర్



అమరావతి : ఏపీ రాజకీయం వరదల నుంచి మెల్లిగా మెడికల్ కాలేజీలు, మెడికల్ సీట్ల వ్యవహారం వైపు టర్న్ తీసుకుంది. మెడికల్ సీట్లు వద్దంటూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ కు ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని, పేద విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లిందని వైసీపీ ఆరోపిస్తోంది. తాజాగా వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఇదే వ్యవహారంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. వైద్య విద్యా విధానంలో వైసీపీ తీసుకొచ్చిన సంస్కరణలను కూటమి ప్రభుత్వం నీరుగారుస్తోందని విమర్శించారు. **జగన్ ఘాటు ట్వీట్..** రాష్ట్రానికి ఎంబిబిఎస్ సీట్లు వస్తుంటే సంతోషించాల్సింది పోయి, అవసరం లేదంటూ సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడం చాలా దారుణం అని అన్నారు జగన్. ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేసే బృహత్తర యజ్ఞానికి భంగం కలిగించడం అత్యంత హేయం, దుర్మార్గం అంటూ మండిపడ్డారు. కొత్త మెడికల్ కాలేజీలు, ఎంబిబిఎస్ సీట్లకోసం పక్క రాష్ట్రాలు కేంద్రం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న తరుణంలో.. మన రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పిపంపించడం ఏ తరహా పరిపాలనకు నిదర్శనం అని నిలదీశారు. నాణ్యమైన విద్య, వైద్యం ప్రజల హక్కు అని, వాటిని ప్రజలకు అందించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు జగన్. ఆ బాధ్యతల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఓ మెడికల్ కాలేజీ లక్ష్యంగా తమ ప్రభుత్వ హయాంలో 17 కాలేజీల నిర్మాణం మొదలు పెట్టామని, గత విద్యా సంవత్సరం 5 కాలేజీల్లో తరగతులు కూడా ప్రారంభించామని, దానివల్ల అదనంగా 750 సీట్లు రాష్ట్రానికి వచ్చాయని గుర్తు చేశారు జగన్. కొత్త ప్రభుత్వం కూడా తమలాగే కృషి చేసి ఉంటే మరో 750 సీట్లు ఈ ఏడాది వచ్చేవని, కానీ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే కుట్రతో సీట్లు వద్దంటూ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసిందని అన్నారు. కొవిడ్ సంక్షోభంలో కూడా గత ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణాలకోసం రూ.2403 కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు మెడికల్ సీట్లన్నీ ఫ్రీ అని కూటమి నేతలు చెప్పారని, తీరా అధికారంలోకి వచ్చాక కాలేజీలను అమ్మేస్తున్నారని మండిపడ్డారు జగన్. ఇకనైనా చంద్రబాబు కళ్లుతెరిచి.. %చీవీజ%కి రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. "మీకు చేతకాకపోతే చెప్పండి, మేం అధికారంలోకి వచ్చాక పూర్తి చేస్తా"మంటూ ఘాటు ట్వీట్ వేశారు జగన్. **టీడీపీ కౌంటర్..** మొత్తం 8 పాయింట్లతో జగన్ వేసిన ట్వీట్ కి టీడీపీ వెంటనే కౌంటర్ ఇచ్చింది. "బెంగళూరు నుంచి ట్వీట్ వేసిన పులివెందుల ఎమ్మెల్యే గారికి... ఇదే మా సమాధానం" అంటూ వెటకారం చేసింది. ప్రతి నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ ఉండాలనేది కేంద్రంలోని %చీణూ% ప్రభుత్వ విధానం అని, ఆ విషయంలో జగన్ బిల్డప్ లు ఆపాలని కౌంటర్ ఇచ్చింది. పక్క రాష్ట్రం తెలంగాణ 17 మెడికల్ కాలేజీలకు అనుమతులు తెచ్చుకుంటే, అవినాష్ రెడ్డి బెయిల్ కోసం సాగిలపడి కేవలం 5 మెడికల్ కాలేజీలు చాలు అని చెప్పి జగన్, రాష్ట్రానికి శాపంగా మారారాని ట్విట్టర్లో బదులిచ్చింది టీడీపీ. 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు రూ.8,480 కోట్లు అవసరం అయితే, జగన్ కేవలం రూ.1,451 కోట్లు ఖర్చు పెట్టారని, మిగతా డబ్బులు దారి మళ్లించారని టీడీపీ ఆరోపించింది. అసలు బిల్డింగులే లేకపోతే, అనుమతులు ఎవరు ఇస్తారు? ఎలా ఇస్తారని సూటిగా ప్రశ్నించింది. వైసీపీ హయాంలో మెడికల్ కాలేజీల నిర్మాణం మాత్రమే ప్రారంభమైందని, భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పింది. జగన్ అసమర్థ, చేతకాని, దద్దమ్మ పాలన వల్లే, 5 మెడికల్ కాలేజీలకి %చీవీజ% అనుమతి నిరాకరించిందని గుర్తు చేసింది. ఇక పులివెందుల కాలేజీ కోసం కనీసం లెటర్ ఆఫ్ పర్మిషన్ కూడా జగన్ తీసుకోలేదని ఎద్దేవా చేసింది. భవనాలు లేకపోవడం, బోధన సిబ్బంది కొరత ఉండటంతో %చీవీజ% ప్రవేశాలకు అనుమతి నిరాకరించిందని క్లారిటీ ఇచ్చింది. గత టీడీపీ ప్రభుత్వంలో వైద్య రంగానికి 4శాతం బడ్జెట్ కేటాయిస్తే దాన్ని 1శాతానికి వైసీపీ ప్రభుత్వం తగ్గించిందని టీడీపీ ట్విట్టర్లో కౌంటర్ ఇచ్చింది.

# కిరణ్ కుమార్ రెడ్డికే బిజేపీ ఏపీ పగ్గాలు?

- భవిష్యత్ రాజకీయాలకు కేంద్ర నాయకత్వం పక్కా స్కెచ్



దక్షిణ భారత్‌లో బలం పెంచుకోవాలని భావిస్తున్న బీజేపీ ఏపీలో తన పునాదులు గట్టి చేసుకోవాలని చూస్తోందా? టీడీపీ, జనసేనతో పొత్తుపెట్టుకుని.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించినా.. సొంత బలం ఇంకా పెరగాలని భావిస్తోందా? ఓ కీలక సామాజిక వర్గంపై ఫోకస్ చేసి.. ఆ కులానికి చెందిన నేతలకు గాలం వేయాలని అనుకుంటోందా? అందుకోసం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రాయలసీమకు చెందిన ఓ కీలక నేతకు బాధ్యతలు అప్పగించబోతోందా? కమల నాథుల వ్యూహమేంటి? ఏపీపై ఆ పార్టీ స్కెచ్ ఏంటి? ఏపీ ప్రభుత్వ భాగస్వామి బీజేపీ%ఠా% భవిష్యత్ రాజకీయాలకు పక్కా స్కెచ్ వేస్తోంది. రాష్ట్రంలో బలపడాలని ఆశిస్తున్న కమలనాథులు కీలకమైన రెడ్డి సామాజికవర్గంపై ఫోకస్ చేశారంటున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలంటే రెడ్డిల మద్దతు అవసరమని భావిస్తున్న కాషాయదళంమాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని రంగంలోకి దింపాలని చూస్తోందని టాక్ వినిపిస్తోంది. రాయలసీమకు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి. రాష్ట్ర విభజన తర్వాత పదేళ్ల పాటు రాజకీయాలకు కాస్త దూరంగా వ్యవహరిస్తూ వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి%ఠా% పార్లమెంట్ ఎన్నికల ముందు బీజేపీలోకి ఎంట్రీ ఇచ్చారు. రాజంపేట నుంచి లోక్‌సభకు పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఒకవేళ ఆయన గెలిస్తే కేంద్ర మంత్రి అయ్యేవారని%ఠా% కానీ, ఫలితం వేరేలా వచ్చినందున ఆయన సేవలను పార్టీకి వాడుకోవాలని చూస్తున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం ఏపీ బీజేపీ చీఫ్‌గా ఉన్న పురందేశ్వరి స్థానంలో కిరణ్‌కుమార్‌రెడ్డికి ఏపీ బీజేపీ చీఫ్ బాధ్యతలు అప్పగించాలని కలమనాథులు ప్లాన్ చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పురందేశ్వరి పదవీకాలం త్వరలో పూర్తికానుండటం%ఠా% ప్రస్తుతం ఆమె ఎంపీగా ఉండటం వల్ల ప్రత్యామ్నాయంగా కిరణ్‌కుమార్‌రెడ్డికి అవకాశమివ్వాలని చూస్తున్నారని అంటున్నారు. పైగా కిరణ్‌కుమార్‌రెడ్డి సొంత సామాజికవర్గాన్ని ఆకట్టుకోవాలని ఇప్పటికే ప్లాన్ చేస్తున్న బీజేపీ%ఠా% కిరణ్‌కు ఇష్టం లేకపోయినా పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలనే పట్టుదల ప్రదర్శిస్తున్నట్లు చెబుతున్నారు.

ఏపీ రాజకీయాల్లో కులాల ప్రభావం ఎక్కువ. ఒక్కో సామాజికవర్గం ఒక్కో పార్టీతో ర్యాలీ అవుతుంటుంది. కమ్మ సామాజికవర్గం టీడీపీతోను, కాపులు జనసేనతోను, రెడ్డిలు వైసీపీకి మద్దతుగా ఉంటారనే ప్రచారం ఉంది. ఐతే గత ఎన్నికల్లో రెడ్డి సామాజికవర్గం అసంతృప్తితో వైసీపీకి దూరం జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో వైసీపీకి వెన్నుదన్నుగా నిలిచిన రెడ్డి సామాజికవర్గం%ఠా% 2024లో దూరం జరగడం వల్ల ఆ సామాజికవర్గం ప్రభావం ఎక్కువగా ఉండే రాయలసీమలో వైసీపీ ఘోరంగా దెబ్బతిన్నదని అంటున్నారు. రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 50కి పైగా నియోజకవర్గాలు ఉండగా, కేవలం ఏడు చోట్లే వైసీపీ గెలిచింది. దీంతో రెడ్డిల్లో అసంతృప్తిని క్యాష్ చేసుకోవాలని చూస్తున్న బీజేపీ%ఠా%. కిరణ్‌కుమార్‌రెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించాలని చూస్తోందంటున్నారు. రెడ్డి సామాజికవర్గం బీజేపీతో చేతులు కలిపితే.. భవిష్యత్‌లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగొచ్చని బీజేపీ వ్యూహంగా చెబుతున్నారు.

**ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లోనూ..**

ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే బీజేపీకి రెడ్డి సామాజికవర్గం నాయకత్వం వహించేది. రాష్ట్ర విభజన తర్వాత బీజేపీకి నలుగురు నేతలు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేస్తే అందులో ఇద్దరు కాపు, ఇద్దరు కమ్మ సామాజికవర్గ నేతలు%ఠా% దీంతో ఈ సారి రెడ్డి సామాజికవర్గం నేతలకు అవకాశం ఇవ్వాలని బీజేపీ అగ్ర నాయకత్వం ఆలోచిస్తోందంటున్నారు. అదేసమయంలో ఇప్పటివరకు అధ్యక్షులుగా పనిచేసిన వారంతా కోస్తా ప్రాంతానికి చెందిన నేతలే ఈ పరిస్థితుల్లో ఇటు సామాజిక న్యాయం, అటు ప్రాంతీయ సమీకరణలతో రాయలసీమకు చెందిన రెడ్డి నేతను బీజేపీ అధ్యక్షుడిని చేయాలని ప్లాన్ చేస్తోందంటున్నారు.

ఆ వర్గంలో బలమైన నేతగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి అయితే తమ వ్యూహం ఫలిస్తుందని బీజేపీ పెద్దల ఆలోచనగా చెబుతున్నారు. ఇదే సమయంలో ప్రస్తుత బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సేవలను ఏ విధంగా వాడుకోవాలనే అంశంపైనా బీజేపీ దృష్టిపెట్టిందంటున్నారు. పురందేశ్వరి నాయకత్వంలో టీడీపీతో పొత్తు కుదరడంతోపాటు 8 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల్లో గెలవడాన్ని చాలా ప్రాధాన్యంగా తీసుకుంది పార్టీ. ఆమెను రాష్ట్ర పార్టీ చీఫ్‌గా తప్పిస్తే మరో కీలక బాధ్యత అప్పగించొచ్చని అంటున్నారు. మొత్తానికి రాష్ట్రంలో బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలనే ఆలోచనతో బీజేపీ పెద్ద స్కెచ్చే వేస్తోందంటున్నారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై

# కూటమి వైఖరి ఏమిటీ :బొత్స



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కూటమి ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలని వైసీపీ నేతలు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. కూటమి పార్టీలు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అనుకూలమా లేక వ్యతిరేకమా? చెప్పాలంటూ మాజీ మంత్రి బొత్స ప్రశ్నించారు. ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం రైతులు వేలాది ఎకరాలు ఇచ్చారని, ఎంతో మంది ప్రాణ త్యాగం చేసి దాన్ని సంపాదించుకున్నట్లు బొత్స చెప్పుకొచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలంటూ రెండు వారాలుగా కార్మికులు నిరసన చేస్తున్నారని, దీనిపై ఏపీ ప్రభుత్వ వైఖరి ఏంటో చెప్పాలని ఆదివారం బొత్స కోరారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.." విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడాలి. కేంద్ర పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి స్టీల్ ప్లాంట్ పరిశీలించినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్లాంట్ కాపాడుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం. దీనిపై వైసీపీ వైఖరిని పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రధాని మోదీకి తెలిపారు. ప్రజాప్రతినిధులు రాజీనామాలు చేయడం వల్ల ఉపయోగం లేదు. వైసీపీ హయాంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమని కేంద్రానికి చెప్పడం వల్లే ప్రైవేటీకరణ జరగలేదు. వైసీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో కేంద్రంలోని ఎన్డీయేకి బలం ఎక్కువగా ఉంది. అయినా మేము ప్రైవేటీకరణ ఆపగలిగాం. ఇప్పుడు భాగస్వామ్య పార్టీల మీద ఎన్డీయే ప్రభుత్వం ఆధారపడి ఉంది. ఇప్పుడు సీఎం చంద్రబాబు ఒత్తిడి చేసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి" అని అన్నారు. మరోవైపు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.." విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో లేదు. ఉద్దేశపూర్వకంగా అప్పుల ఊబిలోకి నెట్టేశారు. ప్రజాప్రతినిధుల రాజీనామాలతో సమస్య పరిష్కారం కాదు. ప్రైవేటీకరణ ఆగాలంటే కేంద్ర ప్రభుత్వంతో సీఎం చంద్రబాబు మాట్లాడాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే మద్దతు పునఃసమీక్షించుకుంటామని ఆయన చెప్తే ప్రైవేటీకరణ ఆగిపోతుంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ తరపున పోరాడతాం" అని చెప్పుకొచ్చారు.

# జగన్ ఎందుకొచ్చారు? ఎందుకెళ్లారు?

- వరద ప్రభావం లేని ఏరియాల్లో హడావుడి
- తాకిడికి గురైన ప్రాంతాల్లో పైపైన తిరగేసి వెళ్లిపోయిన విపక్షనేత
- వరదలన్నీ కూటమి సర్కారు వైఫల్యమేనని తేల్చేసిన తీరు
- తన ప్రభుత్వ వైఫల్యాలను సమర్థించుకునే ప్రయత్నం
- ఏలేరు ఆధునీకీకరణ చేయకపోవడం వల్లే వరద అంటూ స్థాకుల విమర్శలు

అమరావతి : కాకినాడ జిల్లా ఏలేరు వరద బాధిత ప్రాంతాల్లో జగన్ పర్యటించి బెంగళూరు వెళ్లిపోయారు. కాకినాడ జిల్లాలోని వరద ప్రాంతాల్లో గట్టు దాటి పొలంలోకి దిగని ఆయన.. పెద్దగా వరద ప్రభావం లేని ఏరియాల్లో మాత్రం హడావుడి చేసి వెళ్లారు. ముంపునకు గురైన ప్రాంతాలను చూడమని అక్కడి వారు అడిగినా ఆయన వెళ్లలేదు. ఇక ఈ సందర్భంగా ఆయన మీడియా ముందుకు వచ్చి చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బెజవాడ తరహాలోనే ఏలేరు వరదలు కూడా.. మాన్ మేడ్ డిజాస్టర్ .. అని వ్యాఖ్యనించి విమర్శల పాలవుతున్నారు. అసలు ఆయన ఎందుకొచ్చారో? ఎందుకెళ్లారో? అని అక్కడ జనం చర్చించుకోవడం కనిపించింది. కాకినాడ జిల్లా ఏలేరు ప్రాజెక్ట్ వరద ప్రాంతాల్లో పర్యటించి వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ వరదలు కూడా కూటమి సర్కారు వైఫల్యమేనని తేల్చేశారు. వరద తాకిడికి గురైన ప్రాంతాల్లో పైపైన తిరగేసి వెళ్లిపోయిన ఆయన.. చంద్రా బాబుని టార్గెట్ చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఎక్కడా గట్టు దాటి పొలంలోకి దిగని ఆయన.. నెత్తిన చేతులు ఉంచుతూ, ముద్దులు పెడుతూ కనిపించి అందర్నీ ఆశ్చర్య పరిచారు. ఈ సందర్భంగా తన ప్రభుత్వ వైఫల్యాలను సమర్థించుకునే ప్రయత్నం చేసి విమర్శలు మూటగట్టుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏలేరు ఆధునికీకరణ పనులు చేపట్టలేకపోయిన మాట వాస్తవమేనని మాజీ సీఎం జగన్ అంగీకరించారు. తాను అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు భారీ వర్షాలు, ప్రాజెక్టు నిండా నీరు ఉండడం వల్లే ఆ పనులు చేయలేకపోయినట్టు వివరించారు. ప్రాజెక్టు ఆధునికీకరణ పనులు చేయాలంటే క్రాప్‌హాలిడే ప్రకటించాల్సి ఉంటుందని, దానివల్ల రైతులు నష్టపోతారనే కారణంతోనే పనులు చేయకుండా నాడు వదిలేశామని విచిత్ర వాదన వినిపించారు. ఏలేరు ఆధునికీకరణ చేయకపోవడం వల్లే వరద కాకినాడ జిల్లాను చాలావరకు ముంచేసింది. దానికి గత వైసీపీ పాలనే కారణమంటూ సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే, విజయవాడ, ఏలేరు వరదలు మ్యాన్‌మేడ్ వరదలంటూ అవగాహన లేని వ్యాఖ్యలు చేస్తున్నారు జగన్.. వాస్తవానికిజగన్ సీఎం కాకముందు అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం ఏలేరు ప్రాజెక్టు ఆధునీకరణకు టెండర్లు పూర్తి చేసి పనులకు శంకుస్థాపన చేసింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రివర్స్ టెండరింగ్ పేరుతో వాటిని రద్దు చేశారు. ఐదేళ్లూ ప్రాజెక్టు నిర్వహణను గాలికి వదిలేశారు. అయితే ఈ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి కూటమి ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఆ క్రమంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు. పంటనష్టాలను యాప్ సహాయంతో ప్రభుత్వం పారదర్శకంగా నమోదు చేస్తుంటే, జగన్ మాత్రం అసలు ఇంకా నమోదు జరగలేదని ఆరోపించారు. అదే సమయంలో చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై అక్కసును వెళ్లగక్కారు.

చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అని, పవన్‌కల్యాణ్ సినిమా ఆర్టిస్ట్ అని విమర్శించారు. బెజవాడలో రెండు సార్లు పర్యటించిన జగన్ పిఠాపురంలో ఒక సారి పర్యటించిన జగన్ వరదలను మ్యాన్ మేడ్ డిసాస్టర్ అనడాన్ని మంత్రి నాదేండ్ల మనోహర్ యద్దేవా చేశారు గత అయిదేళ్లలో జగన్ పరిపాలనే రాష్ట్రానికి పెద్ద మాన్ మేడ్ డిసాస్టర్ అని విమర్శించారు. జగన్ వెళ్లింది వరద బాధితులను పరామర్శించి, పెను విపత్తు కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి, కష్టంలో ఉన్న ప్రజలను ఓదార్చడానికి.. కానీ, జగన్ కాకినాడ జిల్లా పర్యటనలో ఇవేవీ కనిపించలేదు. బాధితులతో పెద్దగా మాట్లాడింది లేదు. కారుదిగి రెండడుగులు కూడా నడవకుండానే రోడ్లపైనే వారితో పొడి పొడిగా మాట్లాడి మమ అనిపించేశారు. ఏలేరు వరదకు అత్యధికంగా పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు మండలం అతలాకుతలం కాగా.. నిరసనలు, నిలదీతల భయంతో ఆ మండలాన్ని కాదని ఆ పక్కనే ఓ మోస్తరు ముంపు ఉన్న పిఠాపురం, యు.కొత్తపల్లి మండలాల్లో పర్యటించారు. వాస్తవానికి ఏలేరు వరద ముంపునకు ప్రధాన కారణం వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని బాధితుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. 2022లో జగన్ సీఎంగా ఉన్నప్పుడు గొల్లప్రోలులో ఓ సభకు హాజరై ఏలేరు ఆధునీకరణ ఫేజ్1, ఫేజ్2 పనులకు 292 కోట్లు మంజూరు చేస్తున్నట్టు గొప్పగా ప్రకటించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు

# బొగ్గు కొరత కొత్తగా వచ్చిన సమస్య కాదు

- వరదలు వల్ల నష్టాన్ని పూరించేందుకు కేంద్రం సిద్ధం
- కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



రాజమండ్రి : తూర్పు గోదావరి జిల్లాలోని రాజమండ్రిలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మీడియాతో మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కు బొగ్గు కొరత కొత్తగా వచ్చి న సమస్య కాదని వ్యాఖ్యానించారు. బొగ్గు కొరత రాకుండా చర్యలు తీసు కుంటామని అన్నారు. బొగ్గు కొరత కారణంగా ఉత్పత్తి నిలిచిపోయిన విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టికి వచ్చిందని చెప్పుకొచ్చారు. ఇక, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పిల్లా శ్రీనివాస్ రాజీనామా చేస్తానని చేసిన ప్రకటనపై స్పందించడానికి కేంద్ర మంత్రి నిరాకరించారు. కాగా, రాష్ట్రంలో ఆకస్మిక వరదలు రావడంతో నష్టాన్ని పూరించేందుకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ తెలిపారు. నష్ట నివేదికలు కేంద్రానికి అందాయని పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు మోడీ సర్కార్ నిధులు మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4

సోమవారం16 సెప్టెంబర్ 2024

editpage@suryaa.com

## రెడ్ సెల్యూట్



కొన్ని పుట్టుకలంతేనేమో
అమ్మ కడుపులోనే
అభ్యుదయ భావాల్ని
అణువణువునా నింపుకుని
బడుగు బలహీన వర్గాల
ఆత్మబంధువై పుట్టేస్తుంటారు...!!
తప్పటడుగులనుంచే
తప్పుని ఖండించిన గుణం
విద్యార్థి దశలోనే
పెత్తందారీ వ్యవస్థలపై
బెత్తం పట్టుకుని కదిలిన ధైర్యం...!!
పాఠ్య పుస్తకాల్లో రాణిస్తున్నా
తన మస్తిష్కం నిండా
మనిషి బతుకు పుస్తకాలే
తన బాటను నిర్దేశిస్తుంటే
ఎర్ర కండువా భుజాలపై
ఓ దండులా చేరి నడిపించిందేమో...!!
రాజకీయాలైనాజి
రాసే అక్షరాలదైనా ఒకటే దారి
తానెప్పుడూ పేదల పక్షపాతి
ఉద్యమ పోరాట పటిమ
తన నెత్తురులోనే వుందేమో..!!
పార్లమెంటు సమావేశాలైనా
రాజ్యసభ రాజకీయాల్లోనైనా
చెదరని చిరునవ్వు
బెదరని ఆత్మవిశ్వాసం
రెడ్ సెల్యూట్ కొట్టేలా చేసింది..!!
తుదిశ్వాస వరకూ
అక్షరాలతో దోస్తీ కట్టి
అభ్యుదయ భావాలను
దశదిశలా మోసుకెళ్ళిన
నడిచే ఎర్రటి పుస్తకం ఏచూరి....!!

**యు.ఎల్.ఎన్.సింహా**
**7702280542**

## చెలిమి ఇంకిపోని చెలిమ



కలవరపడవద్దని.
తాను తిరుగాడిన చోట
రాతి గుల్ల బాట
పాఠాలు విన్న ప్రతి రాయి
బతుకమ్మ పూల తురాయి
ఆత్మీయతలు పంచుకున్న కోట
పరిమళిస్తున్న ఈ పూదోట
పువ్వు పువ్వు మీద తుమ్మెద వాలి
ముచ్చటించినట్లు
ఏడ బాసిన ఎదలు ఏకమై
సొదలు చెప్పుకుంటున్నాయి
వికసించే మొగ్గలే
హరివిల్లు రంగుల విందు చేస్తున్నాయి
నవ పరిమళ మరుమల్లెలై
తోటమాలికే
కనువిందు చేస్తున్నా
తొలినాటి జ్ఞాపకాలు
తొంగి చూస్తున్నాయి
తొలి గంట మలి గంట నాదాలు
హంస నాధాలై మదిలో
తొందర పెడుతున్నాయి
చెలిమి ఇంకిపోని చెలిమై
స్నేహ దారలు ఉప్పొంగుతున్నాయి
కాంపౌండ్ వాల్ దగ్గర నిలబడి

**పి.ఐక్కారెడ్డి**
**9705315250**

## ఓ బాటసారి



పయనించే ఓ బాటసారి
దిగులు చెందకు మరోసారి
ధైర్యం సడలిపోనివ్వకు
దృఢ సంకల్పం చెక్కుచెదరనివ్వకు
చేరవలసిన మజిలీ కష్టతరం కావచ్చు
తీరం మసకగా కనిపించవచ్చు
హృదయం ఒంటరిది కావచ్చు
నీ ప్రయాణం ఆపకు
దారిలో ముళ్ల కంచెలు కాలిలో దిగినా
దాటుకుంటూ ముందుకు కొనసాగినా
ఒక్కటే గుర్తుంచుకోవాలి
చీకటి సూర్యుని కమ్మినా
అంధకారం తొలగిపోవలసినదే
వెలుగు రేఖలు పరచుకోవలసినదే
నీ ప్రయాణం ఆపకు
మధ్యాహ్నపు మండుటెండ కాల్చివేసినా
కడుపులో పేగులు మెలి పెడుతున్నా
దుఃఖం మదిలో సుడులుతిరుగుతున్నా
ప్రకృతి నియమం ఒక్కటే
సాయంత్రపు చిరుగాలికి వేడి
చల్లబడవలసినదే
సాహసం వదిలిపెట్టకు
ఆశయం వదిలిపెట్టకు
నీ ప్రయాణం ఆపకు

**అరుణ డేనియల్**
**9000606889**

## అరుణ తార!



వీడ్కోలుగా నింగికెగిసి శాల్యూట్
చేస్తోంది..
ప్రజాతంత్ర లౌకిక శక్తుల్ని ఏకం చేసిన
అసమాన పోరాట పటిమ శతకోటి
ఎర్రసూర్య ప్రభలతో ఉవ్వెత్తున
ఎగిసిపడి
నింగిన వెలుగై నిలిచింది!
మహోన్నతుడు నేడు భౌతిక
కాయమైనా
అతడి స్ఫూర్తి దివ్య
నీరాజనాలందుకొంటుంది
లెఫ్ట్ కు రైటన్న పెద్దన్న నడిచిన
బాట...
బడుగు బలహీన వర్గాల పాలిట
రాచబాటై
అవిశ్రాంత పోరాట లక్ష్యాల్ని
సాధించింది..
ఓ మహానాయకా అందుకో
అలుపెరుగని మా
లాల్ సలామ్...లాల్ సలామ్!!
ఇపుడు యుద్ధం ముగిసిందనుకొంటే
పొరపాటే...
ఇప్పుడిక ఆ ధైర్యం
అస్తమించిందనుకొంటే
గ్రహపాటే...
యోధుడు కూలినా లక్ష్యం
గురితప్పలేదు
వీరుడు ఒరిగినా వీరత్వం తొణకలేదు
తూరుపెందుకో మరీ ఎరుపెక్కింది!
సమరశంఖం తానే ఒక ఘర్జనై ఎగిసి
అతడి
గాథలే దిక్కులు పిక్కటిల్లేల
పాడుతోంది...
శ్రామిక రైతాంగ భావుటా సీతారాముడి

( శ్రీ సీతారాం ఏచూరికి నివాళి )

**భీమవరపు పురుషోత్తమ్**
**9949800253**

## మట్టిచరిత్ర మహాభాగ్యం!

మట్టి చరిత్ర మహాభాగ్యం
మట్టిలో పుట్టి
మట్టిలో పెరిగి
మట్టిలోనే కలిసిపోయే
మనిషి జీవిత చరిత్ర లెన్నో
ఈ లోకం లో
మట్టి చరిత్రలో
మహాభాగ్యం కలిగించిన
మహనీయులు ఎందరో
వేమన్న చెప్పిన వేదం లా
ఈ మట్టిలోనే పుట్టారు
మట్టిలో పెరిగారు
మట్టిలోనే కలసి పోయారు
అందుకే మట్టి మహాభాగ్యం
ప్రకృతి కాంతఒడిలో
మట్టి మహాభాగ్యం
పచ్చని చెట్లు పెరిగేది
ఈ మట్టి లోనే
అడవి మాతల్లి పుట్టింది
మట్టిలోనే
సకల జీవరాశులకు నిలయం
ఈ మట్టి మహాభాగ్యం
ఈ మట్టి మహా కావ్యం
మట్టి చరిత్ర కు జోహర్లు
మట్టి మహా వైభవానికి జేజేలు
ఎందరో మహానుభావులు
అందరికీ అభివందనాలు!

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**
**6300546700**

# వాసుదేవుడిలో ఐక్యమైన భీష్మాచార్యుడు



**వనం జ్వాలా నరసింహారావు**
**8008137012**



## శ్రీ మహాభాగవత కథ-2

**కంII చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

సూతుడు శౌనకాది మహామునులకు భాగవత కథ చెప్పడం కొనసాగిస్తూ, పరీక్షిన్మహారాజు జన్మ, ఆయన చేసిన కర్మలు, ఆయన పొందిన ముక్తి, పాండవుల మహా ప్రస్తానం, కృష్ణుడి కథ ఒకటి వెంట మరొకటి వినిపించాడు. కురుపాండవ యుద్ధంలో కౌరవ సేన, నాయకులు అంతా మరణించిన తరువాత, భీముడి గదాఘాతానికి ధుర్యోధనుడు తొడలు విరిగి నేలకూలాడు. అప్పుడు అశ్వత్థామ, రాజును సంతోష పరచడానికి, ద్రౌపది కొడుకుల తలలు క్రూరంగా నరికి తెచ్చి చూపించాడు ధుర్యోధనుడికి. దుఃఖిస్తున్న ద్రౌపదిని ఓదార్చి, తన గాండీవంతో అశ్వత్థామ శిరస్సును ఖండించి తెస్తానని ఆమెకు చెప్పాడుఅర్జునుడు అర్జునుడు. ఇది తెలుసుకున్న అశ్వత్థామ భయంతో ప్రాణాలు కాపాడుకోవడం కొరకు పరుగెత్తసాగాడు. అశ్వత్థామ తన ప్రాణాలను రక్షించుకోవడానికి సమాధిలో కూర్చుని, ప్రయోగమే తప్ప ఉపసంహారం తెలియని, 'బ్రహ్మశిరోనామక అస్త్రాన్ని' అర్జునుడి మీద వేశాడు. బ్రహ్మాండమైన తేజస్సుతో వేగంగా వస్తున్న దాని వివరాలు కృష్ణుడిని అడిగాడు అర్జునుడు. దాన్ని ఉపసంహరించడానికి బ్రహ్మాస్త్రం ప్రయోగించమని అర్జునిడికి సూచించాడు పరమాత్మ కృష్ణుడు. అలాగే చేశాడు అర్జునుడు. రెండు అస్త్రాలు భీకరంగా పోరాడుతుంటే, దానిమూలాన ముల్లోకాలకు భయం కలుగుతుంటే, కృష్ణుడి ఆజ్ఞానుసారం రెండు అస్త్రాలనూ ఉపసంహరించాడు అర్జునుడు. ఆ వెంటనే అశ్వత్థామను వెంటాడి పట్టుకున్నాడు. తాడుతో బంధించి తమ శిబిరం దగ్గరకు తీసుకువచ్చి అతడిని చంపుతానన్నాడు. ప్రాణ భయంతో పారిపోతున్న అతడిని కనికరించమని, కఠినంగా దండించవద్దని కృష్ణుడు అన్నాడు. బ్రాహ్మణుడు అపరాధం చేసినప్పటికీ అతడిని చంపకూడదన్న ధర్మాన్ని పాటించి అర్జునుడు అశ్వత్థామను చంపకుండా బంధించి తెచ్చి ద్రౌపది ముందు పడేశాడు. సిగ్గుతో తల వంచుకున్న ఆశ్వత్థామను అనాల్సిన మాటలన్నీ అన్నది ద్రౌపది. అతడు చేసింది చాలా అన్యాయమని చెప్పింది. 'బాలుర ప్రాణాలు తీయడం అసుర కృత్యం కదా తండ్రీ' అన్నది. పుత్రశోకంతో తాను బాధపడుతున్నట్లే అశ్వత్థామ తల్లి ఆయనను బంధించి తెచ్చినందుకు, చంపుతారేమోనని బాధపడుతుండవచ్చు కదా! అని అంటుంది ద్రౌపది. అతడిని చంపకుండా విడిచి పెట్టమని అంటుంది. ఒక్క భీముడు తప్ప అందరూ దానికి అంగీకారం తెలియచేశారు. 'బ్రాహ్మణుడిని చంపకూడదని వేదం చెప్తున్నది. వేద ధర్మాన్ని దృష్టిలో వుంచుకుని అతడిని రక్షించడం తక్షణ కర్తవ్యం' అని కృష్ణుడు భీముడికి సలహా ఇచ్చాడు. భీముడు కూడా ఒప్పుకున్నాడు. అప్పుడు అర్జునుడు తన కత్తితో అశ్వత్థామ శిరోజాలను ఖండించాడు. ఆ తరువాత తాళ్లను విప్పి తన శిబిరంలో నుండి బయటకు ప్రాణాలతో ఆయన్ను వెళ్ళగొట్టాడు. ఆ తరువాత పాండవులు మృతులైన బంధువర్గానికి దహన కృత్యాలు నిర్వర్తించి, తిలోదకాలు ఇచ్చారు. ఇదంతా జరిగిన తరువాత శ్రీకృష్ణుడు ద్వారకకు బయల్దేరుతున్న సమయంలో సుభద్ర-అర్జునుడి కోడలు, అభిమన్యుడి భార్య ఉత్తర ఆయన దగ్గరకు తత్తరపడుతూ వచ్చింది. తన కడుపులో ఉన్న బిడ్డడిని కాల్చేయడానికి ఒక బాణం ప్రయత్నం చేస్తున్నదని, దాన్నుండి శిశువును రక్షించమని ప్రార్థించింది. ఆ బాణం అశ్వత్థామ వేసిన దివ్యాస్త్రం అని తెలుసుకున్నాడు కృష్ణుడు. ఆ బ్రహ్మాస్త్రాన్ని అడ్డుకోవడం కోసం తన సుదర్శన చక్రాన్ని అడ్డువేశాడు కృష్ణుడు. పాండవ వంశాంకురాన్ని రక్షించడం కోసం వైష్ణవ మాయతో కప్పి అశ్వత్థామ బ్రహ్మాస్త్రాన్ని అణచి వేశాడు కృష్ణుడు. అలా అది నిరర్థకం అయిపోయింది. ఇదంతా గమనించుతున్న కుంతీదేవి శ్రీకృష్ణుడిని పరి-పరి విధాలుగా స్తుతించింది. ఆ మహానుభావుడు పాండవులకు చేసిన ఉపకారాలను గుర్తుచేసింది. తనను కీర్తిస్తూ ఉన్న కుంతీదేవి మాటకు అంగీకరించి, మరి కొంతకాలం హస్తినాపురంలో ఉండడానికి అంగీకరించాడు కృష్ణుడు. కురుపాండవ యుద్ధంలో కొన్ని అక్షౌహిణుల సైన్యం చనిపోవడం ధర్మరాజుకు బాధాకరం అనిపించింది. ఆయన ఆహారాన్ని తీసుకోకుండా అంపశయ్య మీద భీష్మాచార్యుడు పడి వున్న చోటుకు వెళ్లాడు ఒకనాడు. ఆ సమయంలో కృష్ణార్జునులు, తక్కిన పాండవులు ధర్మరాజుతో కూడి కురుక్షేత్రానికి వెళ్లారు. అక్కడ భీష్ముడికి నమస్కారం చేశారు. అప్పుడే అనేకమంది బ్రహ్మర్షులు, రాజర్షులు అక్కడికి వచ్చారు. భీష్ముడు పాండవులతో గత విషయాలను నెమరు వేసుకుంటూ సంభాషించాడు. తాను ప్రాణాలు విడవక ముందే సర్వేశ్వరుడు, దేవతా సార్వభౌముడు అయిన శ్రీకృష్ణుడు తన ముందర సాక్షాత్కరించడం వల్ల తన భాగ్యం పండిందని అన్నాడు భీష్ముడు. ఆ తరువాత స్వచ్ఛందంగా మరణించే వారు కోరుకునే ఉత్తరాయణం వచ్చిందని ఆయన తెలుసుకున్నాడు. భీష్ముడు ఆ తరువాత శ్రీకృష్ణుడిని స్తుతించసాగాడు అనేక విధాలుగా. యుద్ధ రంగంలో తన బంధు మిత్రులను చంపడానికి మనసొప్పక వెనక్కు పోదామన్న అర్జునిడికి గీతను చెప్పి, యుద్ధానికి పురిగోల్పే సందర్భాన్ని గుర్తు చేసుకున్నాడు. అక్కడ పోతన గారు రాసిన

సీ. కుప్పించి ఎగసినఁ గుండలంబుల కాంతి గగన భాగంబెల్లఁ గప్పి కొనఁగ!
నుఱికిన నోర్వక యుదరంబులోనున్న జగముల వ్రేఁగున జగతి గదలఁ!
జక్రంబుఁ జేపట్టి చనుదెంచు రయమునఁ బైనున్న పచ్చని పటము జాఱ!
నమ్మితి నాలావు నగుఁబాటు సేయక మన్నింపు మని క్రీడి మఱల దిగువఁ!
తే. గరికి లంఘించు సింహంబు కరణి మెఱసి, నేఁడు భీష్మునిఁ జంపుదు నిన్నుఁ
గాతు విడువు మర్జున! యనుచు మద్విశిఖ వృష్టిఁ దెరలి చనుదెంచు దేవుండు దిక్కు

నాకు తనను మన్నించమని అర్జునుడు వేడుకోవడం, 'నేడు భీష్ముడిని చంపి నిన్ను రక్షిస్తాను. నన్ను విడిచి పెట్టు....' అని శ్రీకృష్ణుడు అనడం గుర్తు తెస్తూ ఆ శ్రీకృష్ణుడే తనకు రక్ష అన్నాడు భీష్మాచార్యుడు. ఇలా మనస్సు ద్వారా, వాక్కు ద్వారా, దర్శించడం ద్వారా పరమాత్ముడైన కృష్ణుడిని హృదయంలో నిలుపుకుని, వాసుదేవుడిలో ఐక్యమైపోయాడు భీష్ముడు. మృతుడైన భీష్మాచార్యుల వారికి ధర్మరాజు పరలోక క్రియలు చేయించి, కృష్ణుడితో కలిసి హస్తినాపురానికి వెళ్లిపోయాడు. రాజ్యాన్ని ధర్మ మార్గంలో పాలించాడు ధర్మరాజు. ఆయన పాలన చేస్తున్నప్పుడు ప్రజలంతా హాయిగా ఉన్నారు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణి ఆధారంగా)**

## పుస్తకాల తోటలో (7)

**డా: అమ్మిన – 7729883223**



తెలంగాణ తెలుగుబాల సాహితీవేత్తల్లో మరో సీనియర్ బాలసాహితీవేత్త, తెలుగు విశ్వవిద్యాలయ బాల సాహితీ పురస్కార గ్రహీత పుప్పాల కృష్ణమూర్తి వ్రాసిన "వెన్నెల వాకిలి" పిల్లల కథా సంపుటి పుస్తకాలంకరణ ఎంత అందంగా ఉందో దానిలోని కథలు కూడా అంతే అందంగా ఉపయుక్తంగా ఉన్నాయి. 21 కథలు గల ఈ సంపుటిలో ప్రతి కథ ఒక ప్రత్యేకతను పుణికిపుచ్చుకొని విజ్ఞానంతో కూడిన చక్కని సందేశాల వెన్నెల కురిపించాయి, "పూల మొక్క" కథ నుంచి "కుట్ర" వరకు గల ఈ కథావళి లోని ప్రతి కథ పిల్లల మనసుకు హత్తుకుపోతూ అలరిస్తుంది. చిన్నపిల్లలకు చదువు పట్ల ఉండే అనాసక్తిని కథా వస్తువుగా తీసుకొని పూలు పూయని చెట్టును ఎలా నిరుపయోగంగా చూస్తామో చదువు లేని వ్యక్తిని కూడా అలాగే విలువ లేకుండా చూస్తాము అనే అద్భుతమైన సందేశంతో కూడిన కథ 'పూల మొక్క' చదువు పట్ల ఇష్టం లేని చందు అనే పిల్లాడికి అతను పెంచుకున్న ఎర్రమల్లె మొక్క సాయంగా అతనిలో చదువు పట్ల ఆసక్తి కలిగించి అతనిలో మార్పు రావడానికి తండ్రి చేసిన పనేంటో తెలుసుకోవాలి అంటే పూల మొక్క కథ చదివి తీరాల్సిందే...! విద్యార్థి ప్రతిభను బట్టి గౌరవించాలి తప్ప అతడి కులం మతం కుటుంబ నేపథ్యం ఆధారంగా కాదు అనే గొప్ప సందేశం కూడిన కథ "చెట్టు మనిషి" తిన్నావా చెట్టు ఫలాలు వాటి నాణ్యత అవసరంగాన్ని ఆ చెట్టు పెరిగిన ప్రాంతం దాని పరిసరాలు ముఖ్యం కాదు అనే వాస్తవాన్ని విద్యార్థుల కళ్ళకు కట్టినట్టు రచయిత ఈ కథలో దృశ్యరూపం చేశారు. ఇందులోని మరొక చక్కని యుక్తి సహిత సందేశాత్మక కథ "రాజు గారి మీసం" , రాజు గారి శిలా విగ్రహం చెక్కిన శిల్పి చేసిన చిన్న పొరపాటును యుక్తిగా ఎలా సరిచేసుకున్నాడో చెప్తూనే... మనం చేసే మంచి పనుల ద్వారా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించాలి తప్ప. అధికారం, హొదా,తో విగ్రహాలు ఏర్పాటు చేయించుకోవడం వల్ల లాభం లేదనే నిందు నిజాన్ని తెలపడంలో రచయిత సఫలీకృతుడయ్యారు. పొగడ్తల వల్ల ప్రయోజనం కన్నా నష్టాలే అధికం అనే సత్యాన్ని చాటిన మరో మంచి కథ "మాట్లాడే చిలుక" ఎదుటివారిని నమ్మించి మోసం చేయడం ద్వారా మోసపోయిన వారి కన్నా మోసం చేసిన వారికే నష్టం ఎలా జరుగుతుందో విడమర్చి చెబుతూ మంచి హెచ్చరిక అందించిన కథ "కుట్ర" కథలోని కథ కథనం ఎంత ఆసక్తికరంగా సాగి చదివింపజేస్తుందో కథల పేర్లు కూడా అంతే ఆసక్తికరంగా పెట్టడంలో రచయిత తీసుకున్న శ్రద్ధ, నైపుణ్యాలు, అభినందనీయం. కొంటె పందెం, పెంకి పిట్ట, తల లేని కోడి, టియ్యంగాడు, మొదలైన కథలు ఈ కోవకు చెందుతాయి. 2020 సం: తెలుగు విశ్వవిద్యాలయం బాలసాహితీ పురస్కారం పొందిన ఈ పుస్తకం తగిన అర్హత సొంతం చేసుకుంది, సంపూర్ణ రంగుల పత్రాలంకరణకు శిరంశెట్టి ఆనందరావు గీసిన బొమ్మలు అదనపు అందాన్ని అద్దాయి, ముచ్చటైన ఈ కథా సంపుటి ఆబాల గోపాలన్ని అలరిస్తుంది అనడంలో అతిశయం లేదు. పుస్తకం:- వెన్నెల వాకిలి (పిల్లల కథలు) పేజీలు:88, వెల: 100/- రూ, ప్రతులకు: నవతెలంగాణ పబ్లి షింగ్ హౌస్, హైదరాబాద్ -20. ఫోన్: 040-27665420.

## హిందూ సంస్కృతి ఎల్లప్పుడు ధర్మంతో సహజీవనం చేస్తుంది



వివాహము అనేది హిందూ సంస్కృతిలోని షోడశ సంస్కారాలలో ఒక మహత్తరమైన సంస్కారం. గృహస్థాశ్రమ రథానికి భార్యాభర్తలు ఇద్దరూ రెండు చక్రాలు. ఈ రెండు చక్రాల ఆధారం మీదనే ఆ రథము నడుస్తుంది. ఒక చక్రం యొక్క అవగుణం (లోపం)వల్ల రథ గతికి అవరోధం ఏర్పడుతుంది. రెండు చక్రాలు పడైనట్లైతే రథ చలనమే ఆగిపోతుంది. అని భార్యాభర్తలు ఇద్దరు (ప్రముఖంగా నూతన దంపతులు) తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని హనుమాన్ ప్రసాద్ పొద్దార్ గారు రాసిన ఆదర్శ దాంపత్య జీవనం అనే పుస్తకం మనకు తెలుపుతుంది. ఈ పుస్తకం వేల ఎంత అని నన్ను అడిగితే నేను మాత్రం రెండు కుటుంబాల ఆనందం అని నేను చెప్తాను. ఈ పుస్తకం లో సవివరముగా భర్త విధులు, భార్య విధులు, పతి ప్రవర్తన, సుఖమయ జీవనానికి ఉపాయాలు, ఇంకా ఎన్నో విషయాలను ఈ పుస్తకం లో సులభంగా పాఠకులకు అర్థమయ్యే విధంగా రచయిత అందించారు. కానీ నేటి ఆధునిక వివాహ పోకడ ఎలా ఉంది అంటే ,Love at first sight divorce at first fight అనే విధంగా మన ఆధునిక వివాహ వ్యవస్థ తయారయింది అని నా అభిప్రాయం. ముఖ్యంగా పురుషుడు కన్నీరు పెట్టుకునేది ఇద్దరి స్త్రీ మూర్తుల దగ్గరనే మొదటి స్త్రీ మాతృ మూర్తి రెండవ స్త్రీ భార్య మాత్రమే.అటువంటి పురుషుడిని ఎలా గౌరవించాలి. భార్య అతనితో ఎలా ప్రవర్తించాలి అనే విషయాన్ని స్పష్టంగా వివరించడం జరిగింది.కావున దంపతులు అందరూ కూడా ఈ పుస్తకం తప్పక చదవాలి. వివాహం చేసుకోబోయే వారు అందరూ కూడా ఈ పుస్తకం చదివిన తర్వాతనే వివాహం చేసుకుంటే తమ యొక్క జీవిత బాగస్వామి ని సంపూర్ణంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది అని నా అభిప్రాయం... గృహస్థాశ్రమంలో భర్త ఈశ్వర స్థానము, భార్య శాంతి స్థానము అని పురాణాలు మనకి చెపుతున్నాయి. ఈ పుస్తకం నుండి ఒక మంచి మాట స్వాతంత్ర వివాహం ప్రేమ కాదు కేవలం మోహము మాత్రమే.. యువతి యువకులందరూ కూడా యధార్థమైన ప్రేమ ను ఆదరించాలి తమ వివాహాన్ని తల్లి దండ్రుల అభీష్టానికి విడిచి పెట్టాలి. ఇదే అన్ని విధాల శ్రేయోదాయకము, మరియు శుభవాహం.

**గోపాలుని లక్ష్మి సిరిఃయణా, 9948205204**

## డా.రాయారావు సూర్యప్రకాశ్ రావుకి కాళోజీ పురస్కారం



తెలంగాణ మహిళా సాహిత్య, సాంస్కృతిక సంస్థ ప్రతి ఏటా అందించే కాళోజీ పురస్కారానికి ప్రముఖ కవి, రచయిత డా.రాయారావు సూర్యప్రకాశ్ రావు ఎంపికయ్యారు. మహబూబ్ నగర్ లోని భారత్ స్కౌట్స్ భవనంలో ఈ నెల 22వ తేదీన జరిగే సభలో ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేస్తారు. గతంలో ప్రముఖ సాహితీవేత్తలు డా.ఏనుగు నరసింహారెడ్డి, డా.నాళేశ్వరం శంకరం తదితరులకు ఈ పురస్కారం అందజేశారు. ఇదిలాఉండగా ఆచార్య పాకాల యశోదారెడ్డి పేరిట ఏర్పాటు చేసిన పురస్కారానికి ప్రముఖ కవయిత్రి వీణారెడ్డి ఎంపికయ్యారు. కాళోజీ, యశోదారెడ్డి పురస్కారాలతో పాటు బోధనారంగంలో విశిష్ట కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ఈ సభలో అందజేస్తారు. ఉపాధ్యాయ దినోత్సవం, కాళోజీ జయంతి, పాకాల యశోదారెడ్డి జయంతి సందర్భంగా నిర్వహించే ఈ సభకు ముఖ్య అతిథులుగా సుప్రసిద్ధ కవులు, ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ ఆచార్యులు ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆచార్య మసన చెన్నప్ప హాజరవుతారు. ప్రముఖ కవి, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు డా.పొద్దుటూరి ఎల్లారెడ్డి, రిటైర్డు ఆర్.డి.ఓ. మద్ది అనంత్ రెడ్డి, సుప్రసిద్ధ సాహితీవేత్తలు డా.నలవోలు నరసింహా రెడ్డి, డా.వంగీపురం శ్రీనాథా చారి, ప్రముఖ విద్యా వేత్త లక్ష్మణ్ గౌడ్, ఆచార్య పాకాల యశోదా రెడ్డి కూతురు పాకాల లక్ష్మి రెడ్డి అతిథులుగా పాల్గొంటారు. కవులు, రచయితలు, పాఠశాలల ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాంఅన్నారు.

## భారత పురాణ, ఇతిహాసాలపై వర్చువల్ సమావేశం



హైదరాబాద్ : ప్రపంచ తెలుగు సమితి, "వరల్డ్ తెలుగు కన్సార్టియం" 2వ అంతర్జాతీయ సమావేశం వర్చువల్ అదివారం ఉదయం 5 గంటలకు ఉత్సాహంగా జరిగింది. ఈ సభలో భారతదేశం, అమెరికా, న్యూజీలాండ్ మొదలగు 7 దేశాలనుండి ప్రముఖులు, పండితులు, వక్తలు పాల్గొన్నారు. వీరందరూ భారత పురాణ, ఇతిహాసాలలో నుండి కొన్ని ముఖ్యాంశాల పై ప్రసంగములు, చర్చలు చేసి అందరికీ నూతనోత్సాహం కలిగించారు. ప్రపంచ తెలుగు సమితి వ్యవస్థాపకురాలు లలిత రామ్ ఈ సమితి ధ్యేయం తెలుగు సాహితీ సేవ, అంతర్జాతీయ సాహితీ వేత్తల సందర్శనము, మరియు భారతీయ సంస్కృతి, ప్రపంచ సాహిత్యాల వ్యాపనంపై విశేషంగా కృషి చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన వంగూరి చిట్టెన్ రాజు ప్రసంగంలో భారతీయ సాంప్రదాయం, చరిత్ర యొక్క ప్రాముఖ్యత వివరించారు. సాహిత్యంపై కాల ప్రభావం కలదని వివరించారు. డా. వంశీ రామ రాజు ప్రపంచ తెలుగు సభలతో, పుస్తక ప్రచురణలతో తెలుగును వెలుగుగా వ్యాపించాలి అని సెలవిచ్చారు. ప్రముఖ రచయిత భువనచంద్ర ఆత్మీయ అతిథిగా విచ్చేశారు. శ్రీహవిష, రాధిక మంగిపూడి సమన్వయ కర్తలుగా, రచయిత్రి షామీర్ జానకీ దేవి సహాయంతో సభను లాఘవంగా నిర్వహించారు. ఈ సభను మీర్స్ యూట్యూబ్ లో, కల్చురల్ టీ వీ ద్వారా తిలకించే అవకాశాన్ని కల్పించారు. వక్తలు ఆధ్యాత్మికత, సమాజశాస్త్రం, భగవద్గీత ప్రశస్తి, ఆదికావ్యం శ్రీ రామాయణ మహత్యం, శ్రీరాముని పరబ్రహ్మ తత్వం, మానవుడే కేంద్రం,_నమే మోక్షం అన్న అంశాలు, ఉత్తర గీత, యోగశాస్త్రం, అయోధ్యా రామ మందిర చరిత్ర, శ్రీ కాళహస్తి మహత్యం, మీనాక్షి శక్తి పీఠం తో ఒక సృజనాత్మక రచన, బసవ, మార్కండేయ, విష్ణు పురాణాలు, అభ్జిన శాకుంతలము, ఆముక్త మాల్యద మొదలైన అంశాలపై అమితోత్సాహంగా, క్షినాత్మకంగా ప్రసంగించారు.

## ఎర్ర మందారాలు ఏడుస్తున్నాయ్

సీతారాం ఏచూరి......
ఆయనో ఎర్రని పుప్పొడి రేణువు....
ఎన్నెన్నో ఎర్రని కలువులకు విత్తన దారి....
స్వార్థం లేని సోషలిజాన్ని,
జుంటితేనెల ధారను జివ్వకు
రుచి చూపించి...
నిజాయితి గల నాయకుడిగా
నిలబడ్డ ధ్రువతార ...!
ప్రజాస్వామిక విలువలకు,
పునాది రాళ్ళను పరిచిన పుడమిదార.....
కులతత్వ, మత తత్వ కుట్రలకు
మహాగోని వృక్షంలా అడ్డుపడిన అరుణతార....!
సంక్షేమ బాటలకు మహాసారధి....!
తెలుగు నేలన పుట్టి దేశ రాజకీయాలకు
దేహ శుద్ధి చేసిన సంఘజీవి....!
ప్రగతి శీల భావాలకు, ప్రాణం నిలబెట్టిన
ప్రజాకర్షకుడు, దేశ రక్షకుడు...
ప్రపంచీకరణ పోకడలు, పెట్టుబడుల వ్యవస్థ
దేశ ఆర్థిక విష పదార్థాలని గర్జించిన ఘనపాటి....!
నువ్వు నేలరాలినా నీ అక్షరాలు
ఎర్రని కాగడాలో వెలుతూరును
వెదజల్లుతానంటున్నాయ్...
నీ రాజకీయ పలుకులు ప్రజా వేదికల్లో పసిడి వెన్నెల్లా
పాలదారలవుతానంటున్నాయ్......
నీ వెక్కదున్నా ఎరుపెక్కిన ఎర్రని
ప్రజా పండువని ఎర్రని
మందారాలుఏడుస్తున్నాయ్...
నీ శ్వాస, మీ ధ్యాస మా గుండెల్లో రక్త ప్రసరణలు...
అవి ఆగి పోవు.....
ఎర్ర దారిలో ఉద్యమిస్తూనే ఉంటాయి....!
జోహార్ సీతారం ఏచురి..
జోహార్.... జోహార్.......!

**ఎల్. ఉపేందర్**
**9949492677**

## శ్రద్ధాంజలి...పుష్పాంజలి



వర్ధమాన రాజకీయాలలో
ధ్రువతార జాతీయ స్థాయి
కమ్యూజం యోధుడు
సీతారాం ఏచూరి ప్రజా గళం
మూగ ఓయింది
తెలుగింటి పోరాట గళం
మౌనంగా దివి కేగారు
కమ్యూనిజం ఉద్యమ కీర్తి నేత
మనం మరువలేని సీతారాం ఏచూరి
జనం మరువలేని మహనీయుడు
ప్రజా సమస్యలు పై
గళ మెత్తిన యోధుడు
అందరికీ అరుణతార
నైతిక విలువలు ప్రధానం
అని ఎలుగెత్తి చాటిన
కమ్యూనిజం ఉద్యమ స్ఫూర్తి
తర తరాలకు సందేశం
ఆయన కీర్తి అజరామరం
జోహారు! జోహారు!
సీతారాం ఏచూరి గారూ
అందుకోండి మా అక్షరాంజలి
కన్నీటి నివాళులతో
శ్రద్ధాంజలి...పుష్పాంజలి

**ఎల్. ప్రఫుల్ల చంద్ర**
**6300546700**

## బుడమేరు దుడుకుతనం



తన నడక దారి కి అడ్డొచ్చిన కోపం
రాకాసి మబ్బు ఎగదోసిన పాపం
బెజవాడ నగరి కి ఎదురైన శాపం.
కలివిడిగా కదలాడే వీధులు
నేడు కన్నీళ్లు పొంగిన నదులు
అన్నపూర్ణ లోగిలి లో
కన్న బిడ్డల ఆర్తనాదాలు
ఉరుకుల పరుగుల పుర వాసులు
ఉప్పొంగిన నీటి చెరలో బందీలు
కృష్ణమ్మ కొంగు చాటు పిల్లలకు
గొంతు తడప గుక్కెడు నీళ్ళు కరవు
అయినా కోల్పోని గుండె దిటవు
ప్రకృతి కోపగిస్తే
మనిషి బ్రతుకు మహా బరువు
రండి,
ఊరూవాడా కలిసి వద్దాం
కష్టంలో చేయందిద్దాం

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**ఫోన్ : 9440836931**

## మన జాతీయ భాష హిందీ..!

చక్రవర్తులు, రాజులెందరు మారిన
వాసికెక్కిన రాజ్యాల కాలం ముగిసిన
యుగ యుగాల సృజనను ఒడిసిపట్టిన
వెయ్యేళ్ల సాహిత్య చరిత్ర హిందీ..!
కబీర్ సమాజ సంస్కరణకి
తులసి భక్తి ప్రచారానికి
సూర్ దాస్ వాత్సల్య ప్రసారానికి
మీరా ప్రేమ ప్రవాహానికి ఆధారం
హిందీ..!
రహీం అనుభవ సారానికి
వృంద్ నీతి సందేశాలకి
బిహారి కవితా చతురతకి
ఘనానంద్ విరహానికి ఆలవాలం
హిందీ..!
జయశంకర్ ప్రసాద్ దేశభక్తికి
సుమిత్రానందన్ ప్రకృతి అనురక్తికి
నిరాలా ప్రవచించిన ప్రగతి గీతానికి
మహాదేవి అభివ్యక్తికి మైదానంహిందీ..!
ముక్తిబోతు సమ సమాజ ఫొంతసికి
నాగార్జున తీసుకున్న ప్రజాపక్షానికి
షంషేర్ మేల్కొల్పిన చైతన్యానికి
ధూమిల్ రాసిన ప్రజాస్వామ్యం
హిందీ..!
మన జన అభిమతమై
భారత బహుజన హితమై
సహజాత హృదయాన్ని ఆవిష్కరించిన
జీవన సమన్వయ భాష హిందీ..!
ఉత్తరమైన, దక్షిణమైన,
ఈ బహుభాషల దేశంలో
అణుకువతో రాణించి విస్తరించిన
భారత భాషల వారధి హిందీ..!
మన జాతీయ భాష హిందీ..!!

**డా. పిసాల వరప్రసాద్,**
**9490189847**

## మలి సంధ్య

సూర్యుడు అప్పుడే
వదిలివెళ్లిన కాంతి
ఆకాశంలో పులుముకున్నది!
రెక్కలున్నాయని కొత్తగా
గుర్తొచ్చినట్లు పక్షులెగురుతున్నాయి
కిచకిచ రాగాలతో!
ఆకాశం ముస్తాబవుతుంది
జాబిల్లిని నుదుట దిద్దుకోవాలని
వెన్నెల పైట వేసుకుందామని!
పందిరిన మల్లెల గుసగుసలు
తమను అందుకునే పడతులు
ఎప్పుడొస్తారోననే ఎదురు చూపులు!
పగలూ రాత్రుల సంగమ వేళ
ప్రకృతి పరవశింప చేసే వేళ
ఆవిష్కరించిన అందమైన దృశ్యం!

**జగ్గయ్య.జి**
**9849525802**

## కవిత్వం ఒక నిర్వచనం

కవలం నిరాశే కవిత్వమా? కాదు
మానవ అనుభవాల్ని ఆశల్ని
ప్రతిధ్వనించే పంక్తుల సమ్మేళనం
చుట్టూ చూస్తున్న ప్రపంచాన్ని
సంక్లిష్టమైన సాధారణమైన ఆశలను
భావోద్వేగాలను దృష్టిగోచరం చేస్తూ
ప్రాపంచిక అందాన్ని ఆనందాన్ని
కనులముందు ప్రత్యక్ష పరిచే
ఒక శక్తివంతమైన, సరళమైన
ఉన్నత ఉత్కృష్ట ప్రక్రియ
కవితకు హృదయాలను
హత్తుకునే శక్తి ఉంది
ఇది మనస్సులను మార్చగలదు
ప్రపంచంపై తనదంటూ ఒక
ప్రకృష్టమైన ముద్ర వేయగలదు

**-మండా వెంకట అప్పారావు**
**9347589272**

# సురక్షితంగా భూమికి చేరిన పొలారిస్ డాన్ వ్యోమగాములు

**● విజయవంతంగా పూర్తయిన స్పేస్‌ఎక్స్ ప్రాజెక్టు**

ఫ్లోరిడా : స్పేస్ఎక్స్ ' ఆధ్వర్యంలో నిర్వహించిన స్పేస్ వాక్ ప్రాజెక్టు పోలారిస్ డాన్ ప్రాజెక్టు ఆదివారం విజయవంతంగా ముగిసింది. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలో డ్రైటార్టగస్ బీచ్‌లో స్పేస్ క్యాప్సుల్ విజయవంతంగా సముద్రంలో దిగింది. బిలియనీర్ జేర్డ్ ఇస్సాక్‌మన్, పైలట్ స్కాట్ కిడ్‌పోటీట్, మిషన్ స్పెషలిస్ట్ అన్నా మెనోన్, సారా గిల్లీస్ సురక్షితంగా తీరానికి చేరుకొన్నారు. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని 'స్పేస్ఎక్స్ ఈ ప్రాజెక్టుతో అంతరిక్ష సంస్థ చరిత్ర సృష్టించింది. తొలిసారి అంతరిక్షంలో ప్రైవేట్ స్పేస్‌వాక్‌ను నిర్వహించిన సంస్థగా నిలిచింది. 'పొలారిస్ డాన్ ప్రాజెక్టు కింద ఫాల్కన్-9 రాకెట్ ద్వారా గత మంగళవారం నలుగురు వ్యోమగాములను నింగిలోకి పంపిన విషయం తెలిసిందే. జేర్డ్ ఇస్సాక్‌మన్, సారా గిల్లిలు ఒకరితర్వాత ఒకరు క్యాప్సుల్ నుంచి బయటకు వచ్చి స్పేస్‌వాక్ నిర్వహించారు. స్పేస్ఎక్స్ తయారు చేసిన స్పేస్‌సూట్‌ను పరీక్షించారు. వ్యోమగాములు స్పేస్‌వాక్ చేసిన మొదటి ప్రైవేట్ మిషన్ ఇదే. ఈ ప్రాజెక్టును మొత్తం స్పేస్ఎక్స్ అభివృద్ధి చేసింది. అంతరిక్షంలో ఐదు రోజులపాటు గడిపిన ఈ బృందం దాదాపు 40 రకాల ప్రయోగాల్లో పాల్గొంది. మైక్రోగ్రావిటీలో మనిషి శరీరం ఎలా స్పందిస్తుంది. కిడ్నీల పనితీరు, వాటిల్లో రాళ్లు ఏర్పడటం, స్పేస్‌లో సీపీఆర్ ప్రొసీజర్ వంటి అంశాలను పరిశీలించారు. వీరి అంతరిక్ష నౌక అత్యధికంగా 875 మైళ్ల ఎత్తుకు చేరుకొంది. చంద్రుడిపైకి అపోలో మిషన్ల తర్వాత మానవుడు ఈ స్థాయి ఎత్తుకు చేరడం ఇదే తొలిసారి. ఇక వీరు స్పేస్‌వాక్‌ను కూడా 740 కిలోమీటర్ల ఎత్తులో నిర్వహించారు. ఇది అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, హబుల్ స్పేస్ టెలిస్కోప్ కంటే అధిక ఎత్తన్నమాట. స్పేస్‌వాక్ నిర్వహించిన వారిలో ఇస్సాక్‌మన్ 264వ, సారా గిల్ 265వ వ్యక్తిగా రికార్డుల్లోకి ఎక్కారు. సాధారణంగా దీనిని ప్రొఫెషనల్ వ్యోమగాములు నిర్వహిస్తారు.





# వందే భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని

**● ఝార్ఖండ్‌లో పర్యటించిన ప్రధాని మోదీ ● టాటానగర్-పాట్నా వందేభారత్ రైలుకు టాటా నగర్‌లో ప్రారంభోత్సవం ● అదే సమయంలో మిగతా ఐదు రైళ్లకు వర్చువల్‌గా ప్రారంభోత్సవం ● రూ.660 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం ● తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు**

ఝార?ండ్: వందే భారత్ రైళ్లను ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైళ్లు టాటానగర్-పాట్నా, బ్రహ్మపూర్-టాటానగర్, రూర్కెలా-హౌరా, డియోఘర్-వారణాసి, భాగల్పూర్-హౌరా, గయా-హౌరా వంటి ఆరు కొత్త మార్గాలలో ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. ఈ వందే భారత్ రైళ్లు గంటకు 160 కి.మీల వేగంతో ప్రయాణిస్తాయని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. 24 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిత్యం 120 ట్రిప్పులతో ఇవి ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో వివిధ రైల్వే ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేశారు. ఝార?ండ్‌లోని టాటానగర్‌లో 20,000 మంది ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన- గ్రామీణ లబ్ధిదారులకు రూ.660 కోట్లను మంజూరు చేస్తున్నట్లుగా ప్రకటించారు.

తాజాగా కొత్త రైళ్లు అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు డియోఘర్ (ఝార?ండ్)లోని బైద్యనాథ్ ధామ్, వారణాసి(ఉత్తరప్రదేశ్)లోని కాశీ విశ్వనాథ ఆలయం, కాళీఘాట్, కోల్‌కతా(పశ్చిమ బెంగాల్)లోని బేలూర్ మఠం పుణ్యక్షేత్రాలకు సులువుగా ప్రయాణించవచ్చని రైల్వేశాఖ మంత్రి తెలిపారు. అంతేకాకుండా ధన్‌బాద్‌లోని బొగ్గు, గనుల పరిశ్రమలు, కోల్‌కతాలోని జూట్ పరిశ్రమలు, దుర్గాపూర్‌లో ఇనుము, ఉక్కు అనుబంధ రంగాలకు ఇవి ప్రోత్సాహకరంగా ఉంటాయన్నారు.

**21,000 కోట్లతో...**

దీంతోపాటు మోదీ రూ.21 వేల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఝార?ండ్‌లో ప్రధాని పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాని మోదీ దాదాపు ఆరు గంటల పాటు ఝార?ండ్‌లో ఉంటారు. ప్రధాని మోదీ భద్రత కోసం 3,000 మందికి పైగా పోలీసులు, సైనికులను మోహరించారు. ప్రధాని మోదీ ఫ్లాగ్ ఆఫ్ చేసిన వందే భారత్ రైళ్లు బెర్హంపూర్-టాటా, రూర్కెలా-హౌరా, డియోఘర్-బనారస్, హౌరా-గయా, హౌరా-భాగల్పూర్ మధ్య నడుస్తాయి. ఈ కొత్త వందే భారత్ రైళ్లు యాత్రికులు దేవఘర్‌లోని బైద్యనాథ్ ధామ్, వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయం, కాళీఘాట్, కోల్‌కతాలోని బేలూర్ మఠం వంటి మతపరమైన ప్రదేశాలకు త్వరగా చేరుకోవడానికి సహాయపడతాయి.

**టూరిజం...**

ఇప్పుడు దేశ ప్రాధాన్యతలు మారాతాయని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. తూర్పు భారతదేశం కోసం రైల్వే ప్రాజెక్టులు ప్రారంభించబడుతున్నాయి. ఇది ఈ ప్రాంతం ఆర్థిక వ్యవస్థకు ఊతాన్ని ఇస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ప్రజలు సాధికారత సాధిస్తారని పేర్కొన్నారు. వందేభారత్ వంటి ఆధునిక రైళ్లను నడపడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మోదీ వెల్లడించారు. వారణాసి, డియోఘర్‌లను వందే భారత్ రైలు ద్వారా అనుసంధానించిన తర్వాత, బాబా బైద్యనాథ్‌ను చూడటానికి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇది ఝార?ండ్‌లో పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందన్నారు. జంషెడ్‌పూర్ ఇప్పటికే పారిశ్రామిక నగరం. ఇక్కడ అనేక పారిశ్రామిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**మరోవైపుజి...**

ఝార?ండ్‌కు వెళ్లే ముందు ప్రధాని మోదీ ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. ఝార?ండ్ వేగవంతమైన అభివృద్ధి కోసం తాము కృతనిశ్చయంతో ఉన్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే నేడు ఉదయం 10 గంటలకు టాటానగర్‌లో ఆరు 'వందే భారత్'లకు జెండా ఊపి, పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. టాటానగర్‌లో రూ.660 కోట్లకు పైగా విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రధాని జాతికి అంకితం చేశారు. దీంతోపాటు 20,000 మంది ప్రధాన మంత్రి ఆవాస్ **యోజన గ్రామీన్..**



ఈ రైళ్లను ప్రారంభించడానికి మోదీ ఝార?ండ్‌కు వెళ్లాల్సి ఉంది. కానీ, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రయాణాన్ని రద్దు చేసుకోవడంతో.. ఈ కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు కొత్తగా రెండు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. వీటిని ఈనెల 16న అహ్మదాబాద్ నుంచి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. రెండు రైళ్లలో ఒకటి తెలంగాణలోని హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు, మరొకటి ఏపీలోని విశాఖపట్నం నుంచి ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ మధ్య రాకపోకలు సాగించనున్నాయి.



# తాజ్ మహల్‌కి ప్రమాద ఘంటికలు

**● ఆందోళన కలిగిస్తున్న లీకేజీలు**

ఆగ్రా: ప్రపంచంలోనే అందమైన కట్టడంగా ప్రాచుర్యం పొందింది తాజ్ మహల్..తన అమర ప్రేమకు చిహ్నంగా మొఘల్ చక్రవర్తి షాజహాన్ తన భార్య ముంతాజ్ కు జ్ఞాపక చిహ్నంగా కట్టించి మహా కట్టడం. ప్రపంచ వింతలలో ఒకటిగా చెప్పబడుతోంది తాజ్ మహల్. నాలుగువందల సంవత్సరాలు దాటినా ఇప్పటిక దాని శోభ,సౌందర్యం ఎంతమాత్రం తరగలేదు. పూర్తిగా పాలరాతితో కట్టిన తాజ్ మహల్ 1632 లో నిర్మాణం మొదలు పెట్టారు. దాదాపు 20 ఏళ్లు దీని నిర్మాణం కొనసాగింది. 1653 లో తాజ్ మహల్ నిర్మాణం పూర్తయింది. ప్రపంచ వింతల్లో ఒకటిగా విరాజిల్లుతోంది. 1983 లో యునెస్కో అరుదైన గుర్తింపు లభించింది. దీని నిర్మాణంలో దాదాపు 20 వేల మంది కార్మికులు పాల్గొన్నారు. అందుకే మహాకవి శ్రీశ్రీ తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెవరు అంటూ అడిగారు.

**భారీ వర్షాలతో లీకేజ్ :** తాజ్ మహల్ నిర్మాణానికి వెయ్యి ఏనుగులను ఉపయోగించారట. తాజ్ మహల్ కు సంబంధించిన సామాగ్రిని ఒక చోట నుంచి వేరే చోటుకు మార్చేందుకు ఈ వెయ్యి ఏనుగుల సాయం తీసుకున్నారు. నిండు పున్నమి రాత్రిలో తాజ్ మహల్ అందం రెట్టింపు అవుతుంది. తాజ్ మహల్ నిర్మాణానికి ఉపయోగించిన రాళ్లలో ఖురాన్ సూక్తులు కనిపిస్తాయి. కేవలం భారత దేశానికి చెందిన గ్రానైట్ తెల్ల రాతి ఫలకాలే కాదు విదేశాలనుంచి కూడా తెప్పించారట. అయితే అప్పుడే తెల్లరాతితో నిర్మించిన తాజ్ మహల్ తో పాటు నల్లరాతితో తయారుచేసిన తాజ్ మహల్ కూడా కట్టించాలని షాజహాన్ భావించారట. కాగా కొన్ని అనివార్య పరిస్థితిలో మొగల్ పాలకుల మధ్య అంతర్గత విభేదాలతో ఆ ప్రాజెక్టు అలానే అటకెక్కింది. తర్వాత వచ్చిన ఏ చక్రవర్తీ ఈ తరహా నిర్మాణానికి పూనుకోలేదు. అయితే ఇన్ని ప్రత్యేకతలు కలిగిన తాజ్ మహల్ పై ఢిల్లీ, ఆగ్రాలో కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

**ప్రమాదమేమీ లేదు:** తాజ్ మహల్ ప్రధాన గోపురంపై వర్షపు నీటి లీకేజీని అధికారులు గమనించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇంకా ఏ భాగాలలో డ్యామేజ్ అయిందో డ్రోన్ కెమెరాతో పరిశీలించారు. అయితే ప్రధాన గోపురంపై భాగాన లీకేజీ ఉందని గ్రహించారు. అక్కడ ఏర్పడిన చెమ్మ కారణంగానే వర్షపు నీరు లీకేజ్ అవుతూందని తాజ్ మహల్ నిర్వాహకులు చెబుతున్నారు. అయితే నాలుగు దశాబ్దాలుగా పర్యాటకులను కనువిందు చేస్తున్న తాజ్ మహల్ కు ప్రస్తుతం వచ్చిన ప్రమాదం ఏమీ లేదని అధికారులు అనడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సీపేజ్ వ్యవస్థలో లోపం కారణంగానే ఇది జరిగిందని అధికారులు చెబుతున్నారు. ఆగ్రాలో ఇటీవల గత 80 సంవత్సరాలుగా కురవని వర్షం కేవలం 24 గంటలలోనే కురిసింది. 151 మిల్లీమీటర్ల వర్షం కురవడంతో తాజ్ మహల్ కు స్వల్పంగా డ్యామేజ్ కలిగిందని..సాధ్యమైనంత త్వరలోనే ఈ లీకేజీలను పూడ్చేస్తామని అధికారులు చెబుతున్నారు. వర్షాలు కొద్దిగా తగ్గుముఖం పట్టగానే తాజ్ మహల్ కు రిపేర్ చేస్తామని అధికారులు అంటున్నారు.



## రెండు రోజుల్లో సీఎం పదవికి

# రాజీనామా చేస్తున్నా

**● ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రకటన ● ప్రజలు తీర్పు ఇచ్చే వరకు సీఎం కుర్చీలో కూర్చోను ● ఎన్నికలు జరిగే వరకు మరొకరికి సీఎంగా బాధ్యతలు ● సిఎంగా అతిషిని ప్రకటించే అవకాశం**

న్యూఢిల్లీ : మరో రెండు రోజుల తర్వాత తాను ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేయబోతున్నానని అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేశారు. ప్రజలు తీర్పు ఇచ్చే వరకు తాను సీఎం కుర్చీలో కూర్చోనన్నారు. ప్రతీ ఇళ్లు, ప్రతీ వీధికి వెళ్లి ప్రజలను కలుస్తానన్నారు. తాను ఏ తప్పు చేయలేదని, నిర్దోశినని నమ్మితే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ రోజు జరిగిన ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు వచ్చే ఫిబ్రవరిలో జరిగే అవకాశం ఉందన్నారు. అయితే.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఢిల్లీ ఎన్నికలను సైతం నవంబర్ లో నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీని ముక్కలు చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బీజేపీ కుట్రలు పన్నిందన్నారు. తన మనోధైర్యాన్ని కూడా దెబ్బతీయాలని ఆ పార్టీ చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయన్నారు. పార్టీలను ముక్కలు చేయడం, ఎమ్మెల్యేలను తీసుకోవడం, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం.. ఇదే బీజేపీ ఫార్ములా అని అన్నారు. తనను జైలుకు పంపించి ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బీజేపీ భావించిందని.. కానీ వారు ఏం చేయలేకపోయారన్నారు. ప్రతిపక్ష పార్టీల సీఎంలకు ఈ సందర్భంగా అరవింద్ కేజ్రీవాల్ పిలుపునిచ్చారు. అక్రమ కేసులతో జైలుకు పంపిస్తే రాజీనామా చేయవద్దన్నారు. ఎల్లుండి జరిగే పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో కొత్త సీఎం ఎంపిక ఉంటుందన్నారు. ఆ భగవంతుడు ఇచ్చిన ధైర్యంతో శత్రువులతో పోరాడతానన్నారు. ఢిల్లీ మద్యం కేసులో మార్చి 11న అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యారు. గత వారం ఆయన బెయిల్ పై విడుదలయ్యారు. అయితే.. సీఎం ఆఫీసుకు వెళ్లొద్దని.. అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయవద్దని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కండిషన్లు పెట్టింది.

**సిసోడియా కూడా ఏ పదవి తీసుకోరు: కేజ్రీవాల్**

ప్రజా తీర్పు అనంతరం మనీష్ సిసోడియా డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి పదవి చేపడతారని.. తానే స్వయంగా ఈ విషయం తనతో చెప్పినట్లు కేజ్రీవాల్ అన్నారు. సతేంద్ర జైన్, అమానతుల్లా ఖాన్ కూడా త్వరలో బయటకు వస్తారని సీఎం తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజలు తమ కోసం ప్రార్థించారన్నారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. తన చిన్న పార్టీ దేశ రాజకీయాలను మార్చేసిందన్నారు. జైలులో ఆలోచించడానికి సమయం దొరికిందని కేజ్రీవాల్ తెలిపారు. తాను జైలు నుంచి ఒకే ఒక్క లేఖ రాశానని.. ఎల్‌జీ సాహెబ్‌కి ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాసినట్లు గుర్తు చేశారు. జెండా ఎగురవేసేందుకు అతిషీ జీకి అనుమతి ఉందని లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్ ప్రకటన తర్వాత సీఎం బాధ్యతలు ఎవరు చేపడతారనే ప్రశ్న తలెత్తుతోంది. ఈ రేసులో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంలో మంత్రి అతిషి పేరు ముందంజలో ఉంది. అతిషి ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. విద్యాశాఖ బాధ్యతలు ఆయనపై ఉన్నాయి. కేజ్రీవాల్, మనీష్ సిసోడియా వంటి అనుభవజ్ఞులైన నాయకులు జైలులో ఉన్నప్పుడు, అతిషి ప్రతి రంగంలోనూ పార్టీ స్వరం పెంచారు. ఆమె కూడా ప్రతి వేదికపై కేజ్రీవాల్ భార్యకు అండగా నిలిచారు. కేజ్రీవాల్‌ను ఎక్కువగా విశ్వసించే నాయకులలో ఆయన ఒకరు. పార్టీ సీనియర్ నాయకులు జైలులో ఉన్న సమయంలో అతిషి రాజకీయ కార్యకలాపాలను మరింత నిశితంగా పరిశీలించారు. జూలై 2015 నుండి 17 ఏప్రిల్ 2018 వరకు ఢిల్లీ ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన మనీష్ సిసోడియాకు ఆమె సలహాదారుగా కూడా ఉన్నారు. 2020 ఎన్నికల తర్వాత పార్టీ ఆయనను గోవా యూనిట్‌కి ఇన్ ఛార్జ్‌గా చేసింది. ఢిల్లీలో జన్మించిన అతిషి పంజా బీ రాజ్‌పుత్ కుటుంబా నికి చెందిన వాడు. కేజ్రీవాల్ ప్రభుత్వంలో అతిషి 14 శాఖల బాధ్య తలను కలిగి ఉన్నారు. ఇది ప్రస్తుతం ఢిల్లీ ప్రభుత్వంలో అత్యధిక సంఖ్యలో మంత్రిగా ఉంది. దీనికి ఆర్థిక, విద్య, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ వంటి ప్రధాన మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఆయన ఎంత పెద్ద పాత్ర పోషిస్తున్నారో దీన్నిబట్టి అర్థమవుతోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన స్థానంలో అతిషీని జెండా ఎగురవేయడానికి అనుమతించాలని తన కోరికను వ్యక్తం చేశారు. జైల్లో ఉన్నప్పుడే ఆయన ఈ కోరికను వ్యక్తం చేశారు. ఆగస్టు 15న ఛత్రసాల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో అతిశి జెండాను ఎగురవేయాలని తెలిపారు. ఆయన ప్రతిపాదన తిరస్కరణకు గురైంది.



# సెబీ చీఫ్‌పై మరోసారి మండిపడ్డ కాంగ్రెస్

**● రూ.36.9 కోట్ల విలువైన లిస్టెడ్ సెక్యూరిటీల్లో ట్రేడింగ్ ● కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా ఆరోపణలు**

న్యూఢిల్లీః సెబీ చీఫ్ మాధబి పురీ బుచ్ పనితీరుపై కాంగ్రెస్ మరోసారి విరుచుకుపడింది. 2017-23 మధ్యకాలంలో రూ.36.9 కోట్ల విలువైన లిస్టెడ్ సెక్యూరిటీల్లో ట్రేడింగ్ చేశారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా ఆరోపించారు. ఆమె సంస్థ పూర్తికాల డైరెక్టర్‌గా నియమితులైన తర్వాత ఈ వ్యవహారం జరిగిందని చెప్పారు. ఇది సెబీ నిబంధనలను బేఖాతరు చేయడమేనన్నారు. మాధబి సెబీ నియమాలను ఉల్లంఘించడంతోపాటు చైనీస్ ఫండ్‌ల్లో పెట్టుబడులు, విదేశాల్లో ఆస్తులను కలిగి ఉన్నారని తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. '2017-21 సంవత్సరాల మధ్య మాధబి పురీ బచ్‌కి విదేశీ ఆస్తులు ఉన్నాయి. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు మొదటిసారిగా ఆమె ఏ ప్రభుత్వ సంస్థకు ఎప్పుడు తెలియజేసిందో ప్రకటించాలి. సింగపూర్‌లోని అగోరా పార్ట్‌నర్స్‌తో మాధబి బ్యాంక్ అకౌంట్‌పై సంతకం చేసింది నిజమో కాదో చెప్పాలి. వాన్‌గార్డ్ టోటల్ స్టాక్ మార్కెట్ ఈటీఎఫ్, ఏఆర్‌కే ఇన్నోవేషన్ ఈటీఎఫ్, గ్లోబల్ ఎక్స్ ఎంఎస్‌సీఐ చైనా కన్స్యూమర్, ఇన్వెస్కో చైనా టెక్నాలజీ ఈటీఎఫ్‌ల్లో ఈమె పెట్టుబడులు పెట్టారు. సెబీ ఛైర్‌పర్సన్ స్థాయిలో ఉన్న వ్యక్తి చైనాలో పెట్టుబడులు పెట్టడం నిజంగా ఆందోళనకరం' అని చెప్పారు. భారత్, చైనా సంబంధాలపై స్పందిస్తూ చైనా ఉత్పత్తులను వాడకూడదని ఉపన్యాసాలు ఇచ్చే ప్రధాని చైనా నుంచి పీఎం కేర్స్ విభాగం ఎందుకు నిధులు పొందుతోందో చెప్పాలన్నారు.

**అదానీ కంపెనీలో పెట్టుబడులు...**

సింగపూర్, మారిషస్‌లకు చెందిన డొల్ల కంపెనీల ద్వారా మాధబి అదానీ గ్రూప్‌ల్లో పెట్టుబడి పెట్టారని ఇటీవల హిండెన్‌బర్గ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఆమె 2017 నుంచి 2024 మధ్య ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి రూ.12 కోట్లకు పైగా వేతనం తీసుకున్నారని గతంలో కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖేరా ఆరోపించారు. ప్రముఖ సంస్థకు చీఫ్‌గా వ్యవహరిస్తూ వేరే సంస్థ నుంచి వేతనం తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు. మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీ చీఫ్‌పై ఇలా ఆరోపణలు రావడంపై ట్రేడర్లు, పెట్టుబడిదారుల్లో ఆందోళనలు నెలకొంటున్నాయి.

**ఉద్యోగుల ఫిర్యాదు:** సెబీ అధికారులు ఇటీవల సంస్థ చీఫ్ పనితీరుపై ఆర్థిక మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేసినట్లు కొన్ని మీడియా సంస్థలు నివేదించాయి. ఫిర్యాదులోని వివరాల ప్రకారం మాధబి కిందిస్థాయి ఉద్యోగులతో సమావేశాల్లో అరవడం, తిట్టడం, బహిరంగంగా అవమానిస్తున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ ఆపై స్థాయి సిబ్బంది మొత్తం సెబీలో 1000 మంది ఉన్నారు. అందులో 500 మంది వరకు ఈ ఫిర్యాదు లేఖపై సంతకాలు చేశారు.

# కేజ్రీవాల్ "సోనియాగాంధీ" మోడల్

**● రెండు రోజుల తర్వాత రాజీనామా చేస్తానని కేజ్రీవాల్ ప్రకటన ● కేజ్రీవాల్‌ది "సోనియా గాంధీ" మోడల్ ● భార్యని సీఎం చేయడానికే రెండు రోజుల వ్యవధి ● ఢిల్లీ సిఎంపై మండిపడుతున్న బిజేపీ ● జిమ్మిక్‌గా కొట్టిపారేసిన కాంగ్రెస్**

న్యూఢిల్లీ : అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా ప్రకటన రాజకీయాల్లో సంచలనంగా మారింది. రెండు రోజు తర్వాత తాను రాజీనామా చేయబోతున్నట్లు ప్రకటించారు. ఢిల్లీ ప్రజలు తనను నిజాయితీపరుడని తీర్పు ఇచ్చే వరకు తాను సీఎం కుర్చీలో కూర్చోనని ప్రకటించారు. ఇదిలా ఉంటే, కేజ్రీవాల్ ప్రకటనపై బీజేపీ, కాంగ్రెస్ ఎద్దేవా చేస్తున్నాయి. రెండు రోజుల తర్వాత రాజీనామా చేయాల్సిన అవసరం ఏంటని, ఇప్పుడే చేయొచ్చు కదా.. అంటూ సెటైర్లు వేస్తున్నాయి. కేజ్రీవాల్ ప్రకటనపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ బండారీ స్పందించారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలు అవినీతి లేని నాయకుడి నుంచి అవినీతితో సంబంధం ఉన్న నాయకుడిగా మారారని గుర్తించారు. ఆప్ ఇప్పుడు దేశవ్యాప్తంగా అవినీతి పార్టీగా కనిపిస్తోందని చెప్పారు. తన చెడిపోయిన ఇమేజ్‌ని పునరుద్ధరించే చర్యల్లో భాగమని భండారీ అన్నారు. కేజ్రీవాల్ "సోనియా గాంధీ" మోడల్ అనుసరిస్తున్నారని, రాబోయే ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఓడిపోతుందని భయపడుతుందని, మరొకరిని బలిపశువు చేసిన నిందలు మోపేందుకు ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు. మరో బీజేపీ నాయకుడు మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ.. కేజ్రీవాల్ త్యాగం చేస్తున్నట్లు పదవి విరమణ చేయడం లేదని, ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లకూడదని, ఫైళ్లపై సంతకాలు చేయకుండా సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడంతోనే రాజీనామా చేయాల్సి వచ్చిందని అన్నారు. కేజ్రీవాల్‌కి రాజీనామా చేయడం తప్పా వేరే మార్గం లేదని ఆయన అన్నారు. ఆప్ ఢిల్లీలోని ఏడు లోక్‌సభ స్థానాలను ఓడిపోయినప్పుడే, ఢిల్లీ ఓటర్లు తమ తీర్పును వెల్లడించారని చెప్పారు. తన భార్యని తదుపరి సీఎంగా చేయాలని ఎమ్మెల్యేలను ఒప్పించేందుకే కేజ్రీవాల్ రెండు రోజుల వ్యవధి తీసుకున్నారని ఆరోపించారు. ఇదిలా ఉంటే ఇండియా కూటమిలో మిత్రపక్షంగా ఉన్న కాంగ్రెస్ కూడా కేజ్రీవాల్ రాజీనామాపై వ్యంగ్యంగా స్పందించింది. కాంగ్రెస్



నాయకుడు సందీప్ దీక్షిత్ మాట్లాడుతూ.. అది కేవలం "జిమ్మిక్" అని కొట్టిపారేశారు. కేజ్రీవాల్ చాలా రోజుల క్రితమే రాజీనామా చేయాల్సిందని అన్నారు. ఆయన మళ్లీ సీఎం అయ్యే ప్రశ్నే లేదని చెప్పారు. బెయిల్ పై విడుదలైన నాయకుడని, సీఎం విధులకు దూరంగా ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశించడం ఇదే తొలిసారని ఆయన విమర్శించారు.

# జమ్ముకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

జమ్ము: జమ్ముకశ్మీర్‌లోని కరువా జిల్లాలోని బని ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఉగ్రవాద కదలికలు ఉన్నాయన్న సమాచారంతో భద్రతాబలగాలు ఆదివారం గాలింపు చేపట్టారు. దీనిని పసిగట్టిన ఉగ్రవాదులు సాయుధ బలగాలపై కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతాసిబ్బంది కూడా ఎదురు కాల్పులకు దిగారు. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నట్లు బని పోలీసు ఉన్నతా అధికారులు వెల్లడించారు.

అయితే, ఎంతమంది ఉగ్రవాదులు హతమయ్యారన్న విషయం తెలియాల్సి ఉంది. ఈ మధ్య కాలంలో ఉగ్రవాదులు, భద్రతాబలగాలకు మధ్య వరుస కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇన్నాళ్లు పూంఛ్, రాజౌరీ తదితర జిల్లాల్లోనే క్రియాశీలకంగా ఉన్న ఉగ్రకార్యకలాపాలు ఇటీవల ఇతర జిల్లాలకూ వ్యాపిస్తున్నాయి. మరోవైపు భారత భద్రతాబలగాలు కూడా తీవ్రంగా ప్రతిఘటించి.. ఉగ్రవాదులను హతమారుస్తున్నారు.

## రాష్ట్రంలో అందుబాటులో ఉన్న

# ఇసుక 14,00,415 మెట్రిక్ టన్నులు

**● రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్రంలోని 24 ఇసుక నిల్వ కేంద్రాలలో సోమవారం నాటికి 14,00.415 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఆదివారం 1665 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్రవ్యాప్తంగా 282 మంది దరఖాస్తు చేసుకోగా, వారిరందరికీ ఇసుకను సరఫరా చేసామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, వరద ప్రభావిత ప్రాంతాల వల్ల ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. వర్షాకాలం ముగిశాక ఇసుక నిల్వలకు కొరత ఉండదు అని మీనా తెలిపారు. పలు చోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో ఇసుక రవాణాకు సమస్యలు ఏర్పడుతున్నాయని వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని కోరారు.

# గంటలో మద్య నిషేధం ఎత్తేస్తా

**● అధికారంలోకి రాగానే మేం చేసే పని అదే ● జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ హామీ ● 2న పార్టీ ఆవిర్భావం కోసం ప్రత్యేక సన్నాహకాలు అవసరం లేదు**

పాట్నా: బీహార్ లో తమ పార్టీ అధికారంలోకి రాగానే మద్యంపై ఉన్న నిషేధాన్ని ఎత్తేస్తామని జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిషోర్ హామీ ఇచ్చారు. అక్టోబర్ 2న తమ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మీడియాతో ఆదివారంనాడు మాట్లాడుతూ, 2న పార్టీ ఆవిర్భావం కోసం ప్రత్యేక సన్నాహకాలు అవసరం లేదని, రెండు సంవత్సరాలు తాము సన్నద్ధంగా ఉన్నామని చెప్పారు. జన్ సురాజ్ ప్రభుత్వం ఏర్పడిన గంటలోపే మద్యపాన నిషేధాన్ని రద్దు చేస్తామన్నారు. ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ రాష్ట్రంలో చేపట్టిన యాత్రపై అడిగినప్పుడు, ఇప్పటికైనా ఆయన ప్రజల మధ్యకు వెళుతున్నందుకు బెస్ట్ విషెస్ చెబుతున్నానని అన్నారు. బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమొక్రాటిక్ అలయెన్స్ (ఎన్డీయే)లో చేరినందుకు ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తనకు చేతులు జోడించి క్షమాపణలు చెప్పారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ప్రశాంత్ కిషోర్ ఘాటుగా స్పందించారు. ఎవరు ఎవరికి చేతులు జోడించి క్షమాపణలు చెప్పారనేది ప్రధానం కాదని, ఇద్దరు నేతల వల్ల బీహార్‌కు నష్టమే జరిగిందని అన్నారు. 30 ఏళ్లుగా వారిని ప్రజలు వారిని భరిస్తూనే ఉన్నారని, ఈ ఇద్దరూ బీహార్‌ను విడిచి వెళ్లాలని తాము కోరుకుంటున్నామని ప్రశాంత్ కిషోర్ అన్నారు.





# చంద్రబాబు నోరు విప్పాలి.. ట్విటర్‌లో షర్మిల ట్వీట్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలల అంశంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. రాష్ట్రంలో కొత్త వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేసి వైద్యాన్ని ప్రైవేటు పరం చేస్తున్నారా ? అని చంద్రబాబును ఆమె ప్రశ్నించారు. ఇప్పటికే వైద్య విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పేదలకు చదువును మరింత దూరం చేసే ప్రణాళికలు ఏమైనా ఉన్నాయా ? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీశారు. ఏపీలోని ప్రభుత్వ వైద్య కళాశాలన్నింటినీ కూడా గుజరాత్ పబ్లిక్-ప్రైవేట్- పార్ట్నర్‌షిప్ విధానంలో నిర్వహించాలనే విషయంపై ఎందుకు అధ్యయనం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. దీనిపై చంద్రబాబు వెంటనే నోరు విప్పాలని డిమాండ్ చేశారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై సమాధానం చెప్పాలన్నారు. ఈ ఏడాది పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పాడేరుల్లోని వైద్య కళాశాలల్లో వసతులను కల్పించలేమని, వాటిని నిర్వహించడం సాధ్యపడదని, అదనపు సీట్లు కూడా అవసరం లేదంటూ మెడికల్ బోర్డుకు చంద్రబాబు లేఖ రాయడాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందన్నారు షర్మిల. ప్రభుత్వ రంగంలో అదనపు సీట్లు వస్తుంటే ఏ రాష్ట్రమైనా వద్దనుకుంటుందా ? అని ప్రశ్నించారు. ఇది కూటమి సర్కారుకు సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇది పూర్తిగా చంద్రబాబు నిర్లక్ష్యం ఫలితమేనని అన్నారు. లక్షలు పోసి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్న పిల్లల భవిష్యత్‌ను అగమ్య గోచరంగా మార్చారని, విద్యార్థుల ఆశలను నీరు గార్చారని ధ్వజమెత్తారు.

మెడికల్ సీట్ల కోసం ఏపీ విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయేలా చంద్రబాబు చేస్తున్నారంటూ షర్మిల విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ విధానం పెట్టి వైసీపీ సర్కార్ మెడికల్ సీట్లను అమ్ముకుంటే.. ఆ విధానాన్ని రద్దు చేస్తామని మాట ఇచ్చిన కూటమి సర్కార్.. ఇప్పుడు అదే విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు షర్మిల.



# ప్రకృతి వ్యవసాయంలో ఆధునిక సైన్స్

● మెక్సికో బృందం పర్యటన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రకృతి వ్యవసాయంలో ఆధునిక సైన్స్ దాగి ఉందని, సూర్యరశ్మి, గాలి, నీరు, మొక్కలు, సూక్ష్మజీవులు, మట్టి తదితర అన్ని అంశాలు ప్రకృతి వ్యవసాయంతో ముడిపడి ఉన్నాయని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి. విజయ్ కుమార్ స్పష్టం చేశారు. రైతుల సంక్షేమమే గాకుండా ప్రజల ఆరోగ్యం, భూమి పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ఓ పరిపూర్ణ విధానంతో ఏపీసీఎన్ఎఫ్ (ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ) కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు ఈ నెల 15 వ తేది నుండి 17 వ తేది వరకు మెక్సికో దేశ ప్రతినిధి బృందం తిరుపతి జిల్లాలో పర్యటించనుంది. అందులో భాగంగా ఆదివారం (15 వ తేదీన) తిరుపతి పట్టణం లోని ఓ ప్రైవేట్ హోటల్ లో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ టి. విజయ్ కుమార్ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా APCNF తో పాటు ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమి ఫర్ అగ్రో ఎకాలజి రిసెర్చ్ అండ్ లర్నింగ్ సెంటర్,(IGGARL%-ఐ జి గార్ల్) ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను మెక్సికో ప్రతినిధి బృందం కు వివరించారు. ఈ బృందంలో మెక్సికో ప్రభుత్వ ప్రతినిధి బృందంతో పాటు ప్రజా సంస్థల తరపున పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, రైతులు కూడా ఉన్నారు. మెక్సికో ప్రభుత్వం తరపున ఏరియా డైరెక్టర్ డియాజ్ మరియా నేటివిటీ నేతృత్వంలో ఆ దేశ కేంద్ర కార్యాలయం నుంచి కమ్యూనికేషన్స్ డైరెక్టర్ రామిరేజ్ పార్డో ఎరికా సోమి, మెక్సికన్ నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ పరిశోధకులు లోపెజ్ మెర్లిన్ డేవిడ్, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ మార్కెటింగ్ కంపెనీస్ ఆఫ్ రూరల్ ప్రొడ్యూసర్స్ సంస్థ సాంకేతిక నిపుణులు ఇసైయాస్ సోలాజానో మంజానో, శ్రీ ఫ్రాగోసో విల్లావిసెన్సియో పాబ్లో తదితరులు ఈ బృందంలో ఉన్నారు. వీరితో పాటు అంతర్జాతీయ దాతృత్వ సంస్థ నౌ పార్ట్నర్స్ (NOW Partners) నుంచి లియోనార్డో సిల్వా డి ఆండ్రేడ్, రెన్కే వాన్ గ్రెన్స్వెన్ లు కూడా మెక్సికన్ ప్రతినిధి బృందంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవిజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని విస్తరించి రాష్ట్రాన్ని రసాయన రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చి దిద్దాలని ముఖ్యమంత్రి గారు ఎంతో చిత్తశుద్ధి కలిగి ఉన్నారని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం వల్ల రైతులకు ఖర్చు తగ్గి ఆదాయం పెరగడమే గాకుండా అనేక ఆర్థికేతర ప్రయోజనాలు కలుగుతున్నాయని అన్నారు. వతావరణ ఎమర్జెన్సీ కి ప్రకృతి వ్యవసాయం ఓ పరిష్కార మార్గంగా ఉద్భవించిందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కార్యక్రమాన్ని శరవేగంగా విస్తరించే ప్రయత్నం చేస్తున్నాం అని, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం అమలు చేయడం వల్ల కార్యక్రమం విస్తరణ సులభతరం అవుతోందని అన్నారు. ఈ సందర్భంగా మెక్సికో ప్రతినిధి బృందం తమ పరిచయంలో భాగంగా తమ దేశంలోని వాతావరణ పరిస్థితులను, వ్యవసాయ విధానాలను, పంటల వివరాలను తెలియజేశారు. "నౌ పార్ట్నర్స్" ప్రతినిధులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పరిజ్ఞానాన్ని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించే క్రమంలో రైతు సాధికార సంస్థతో(ఆర్ వై ఎస్ ఎస్ ) భాగస్వామ్యం కావడం తమకు ఎంతో సంతోషం కలిగిస్తోందని అన్నారు. ఇదివరకే జాంబియా దేశంలో "ఏపీసీఎన్ఎఫ్" మోడల్ ను పరిచయం చేసిన "ఆర్ వై ఎస్ ఎస్" అతి త్వరలో మరిన్ని దేశాలకు విస్తరిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంపై రైతు సాధికార సంస్థ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ వై ఎస్ ఎస్ సీనియర్ అధికారులు శ్రీ సి. చంద్రశేఖర్. కే. సురేష్ బాబు,లక్ష్మానాయక్. సుధాకర్, డాక్టర్ సందీప్, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం,ఫార్మర్ సైంటిస్టు లు, మెంటార్ లు తదితరులు పాల్గొన్నారు. క్షేత్ర సందర్శన మెక్సికో బృందం ఆదివారం మధ్యాహ్నం తిరుపతి గ్రామీణ పరిధిలోని వేమూరు గ్రామంలో డి. అయ్యప్ప నాయుడు వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన డెమో పద్ధతిలో పాల్గొని ప్రకృతి వ్యవసాయంలో వినియోగించే బీజామృతం,ఘన జీవామృతం,ద్రవజీవామృతం,విత్తన గుళికల తయారి విధానమును ప్రత్యక్షంగా తెలుసుకొన్నారు. అనంతరం సి. రామాపురం గ్రామంలో పర్యటించి వేర్వేరు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ఏడాది పొడవునా పెరటి తోటలను నిర్వహించే నిరుపేద కుటుంబాలతో చర్చించారు. అనంతరం అదే గ్రామంలో మహిళా సంఘాలు, గ్రామ ఐక్య సంఘాల ప్రతినిధులతో ముచ్చటించి మహిళా సంఘాల బాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం అమలు చేస్తున్న తీరును, మహిళల పాత్రను అడిగి తెలుసుకొన్నారు.

# ఆరోగ్య రక్ష కార్యక్రమ లోగో ఆవిష్కరణ

● పాల్గొన్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

● నారా లోకేష్ ఆరోగ్య రక్ష పేరుతో నెల్లూరు రూరల్ లో వైద్య శిబిరాలు.



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిః పేదలకి కార్పొరేట్ హాస్పిటల్స్ వైద్యులతో వైద్య సేవలు అందిస్తామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నారా లోకేష్ ఆరోగ్య రక్ష కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 22వ తేదీ వచ్చే ఆదివారం నరసింహకొండ లో నరసింహస్వామి పాదాలచెంత ఈ కార్యక్రమాన్ని పారంబిస్తున్నామని తెలిపారు. పేదలకి అందుబాటులో కార్పొరేట్ హాస్పిటల్స్ వైద్యులతో వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. ముందు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయితే హాస్పిటల్ లో వైద్య సేవలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని ఎదుర్కొని యువగళం నిర్వహించిన లోకేష్ పేరు ఈ కార్యక్రమానికి పెట్టామని శ్రీ నారా లోకేష్ ఆరోగ్య రక్ష కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి తెలిపారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియ ని కూడా ఉచితంగా నిర్వహించి, అవసరమైన వైద్య సాయం కూడా అందిస్తామని చెప్పారు.. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి హాస్పిటల్ లో చికిత్స అందిస్తామని నారా లోకేష్ ఆరోగ్య రక్ష కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి వివరించారు.

# మోక్షగుండం గొప్ప సివిల్ ఇంజనీర్

● పాలనాదక్షుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ● ఆయన సేవలు చిరస్మరణీయం మాజీ మంత్రి దేవినేని ఉమా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సెప్టెంబర్ 15 మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.,. ఆయన సేవలను కొనియాడారు.

**ఆయన మాటల్లోనే...**

మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు విశ్వేశ్వరయ్య 1860 సెప్టెంబరు 15 న కర్ణాటకలోని చిక్కబళ్లాపుర్ తాలూకాలో ఉన్న ముద్దేనహళ్ళి గ్రామంలో మోక్షగుండం శ్రీనివాస శాస్త్రి, వెంకటలక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. 1881లో మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి బిఏ పూర్తి చేసిన విశ్వేశ్వరయ్య తర్వాత పుణే సైన్సు కాలేజీలో సివిల్ ఇంజనీరింగ్ చదివారు. చదువు పూర్తయ్యాక గవర్నమెంట్ ఆఫ్ బాంబే ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా నియమితులయ్యారు. తర్వాత దక్కన్ ప్రాంతంలో నీటిపారుదల వ్యవస్థను రూపొందించారు. ఈయన రూపకల్పన చేసిన ఆటోమాటిక్ వరద గేట్ల వ్యవస్థను 1903 లో మొదటిసారిగా పుణే సమీపంలోని ఖడక్ వాస్లా వద్ద నెలకొల్పారు. వరదల సమయంలో ఆనకట్ట భద్రతను దృష్టిలో ఉంచుకుంటూనే అత్యధిక నీటిని నిల్వచేయడానికి ఈ వ్యవస్థ ఎంతగానో దోహదపడింది. విశ్వేశ్వరయ్య పనితీరును గుర్తించిన బ్రిటిష్ పాలకులు సింధు రాష్ట్రంలోని ప్రముఖ సుక్కూర్‌బరాజ్ జలాశయ నిర్మాణానికి ఇంజనీర్‌గా నియమించారు. నాలుగేళ్లలో సింధు నది నీరు సుద్నోరుకు చేరేలా చేశాడు. మైసూర్ సమీపంలో నిర్మించిన కృష్ణరాజ సాగర్ ఆనకట్టకు ఆయనే చీఫ్ ఇంజనీర్‌గా వ్యవహరించారు. 1908లో మూసి నదికి వరదలు వచ్చాయి. దీంతో హైదరాబాద్ నగరాన్ని వరద ముప్పు నుంచి రక్షించేందుకు అప్పటి నిజాం నవాబు విశ్వేశ్వరయ్యను ఆహ్వానించి వరద సమస్యకు పరిష్కారం సూచించాలని కోరారు. నిజాం విన్నపం మేరకు హైదరాబాద్‌కు పటిష్టమైన మురుగునీటి పారుదల వ్యవస్థను ఆయన రూపొందించారు. మూసీ, ఈసీ నదులపై రిజర్వాయర్లను నిర్మించేలా ప్రణాళికలు రూపొందించి హైదరాబాద్ నగరానికి వరద ముప్పు తప్పించారు. 1908 లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఆయన మైసూర్ సంస్థానంలో దివానుగా పని చేశారు. భద్రావతి ఉక్కు కర్మాగారాన్ని లాభాల బాట పట్టించారు. ఆయన కృషిని గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం సర్ బిరుదుతో సత్కరించింది.1955లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న' విశ్వేశ్వరయ్యను వరించింది. సివిల్ ఇంజనీరింగ్‌లో నూతన ఒరవడి సృష్టించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యను స్మరించుకోవడం కోసం ఆయన జయంతిని సెప్టెంబర్15 జాతీయ ఇంజనీర్స్ డే జరుపుకొంటున్నాం. ఇలాంటి మహనీయులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో అంతా నడవాలని కోరారు.

# వరద బాధితులకు దివీస్ భారీ విరాళం

● మంత్రి లోకేష్ కు రూ.5 కోట్ల చెక్కు అందజేత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కృష్ణా నదికి కనీవినీ ఎరుగని రీతిలో సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న బాధితులను ఆదుకునేందుకు దివీస్ సంస్థ భారీ విరాళంతో ముందుకు వచ్చింది. దివీస్ సిఈఓ దివి కిరణ్ ఆదివారం హైదరాబాదులో మంత్రి నారా లోకేష్ ను కలిసి ఐదు కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. ఈనెల 1 నుంచి 8వ వరకు వరద బాధితులకు ఆహారాన్ని అందజేసేందుకు గాను అక్షయపాత్ర ఫౌండేషన్ కు మరో రూ. 4.8 కోట్లను దివీస్ సంస్థ అందజేసింది. మొత్తంగా రాష్ట్రంలో వరద బాధితుల కోసం 9.8 కోట్ల రూపాయల విరాళాన్ని అందించిన దివీస్ సంస్థను మంత్రి నారా లోకేష్ అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపుతో వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్న దాతలకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్.ఎస్.ఏ చిరుద్యోగులకు ఆర్థిక సాయం



ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి: ఇటీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాలు కారణంగా బుడమేరు వాగు ఉప్పొంగడంతో విజయవాడ వరద ప్రాంతంగా మారింది. దీంతో ఎన్నో కుటుంబాలు ఆకలి ఆర్తనాదాలతో పొట్ట చేత పట్టుకుని రోడ్లపై పడిగాపులు కాశారు. దీనిలో భాగంగానే సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న కొంతమంది చిరుద్యోగులకు సైతం ఆ వరద భారిన పడ్డారు. ఈనేపథ్యంలోనే సమగ్ర శిక్షా ఉద్యోగులంతా కలిసి స్వచ్ఛందంగా విరాళాలు సేకరించారు. ఆ సొమ్ములతో బాధిత కుటుంబాలకు ఫ్రిజ్, వాషింగ్ మెషిన్, నగదును బాధితులకు సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, ఏఎస్పీడీ డా.కె.వి.శ్రీనివాసులురెడ్డి అందజేశారు. వీరంతా సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సగటు మనిషికి అందుబాటులో సబ్ రిజిస్ట్రార్

● రాచరికపు పోకడలకు స్వస్తి పలుకుతూ అదేశాలు జారీ చేసిన ఆర్ పి సిసోడియా ● న్యాయస్థానాలలో న్యాయమూర్తి తరహాలో కూర్చునే విధానానికి చెల్లుచీటి ● ఎత్తైన పోడియం, ప్రత్యేకంగా ఉండే కుర్చీ, అడ్డుగా ఎర్రని వస్త్రం ఇక కనిపించవు

● కొనుగోలు, అమ్మకం దారులకు తగిన గౌరవం లభించేలా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

● సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండేలా ప్రభుత్వ అదేశాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇకపై రాజరికపు పోకడలు కనిపించవు. న్యాయస్థానాలలో న్యాయమూర్తుల తరహాలో సబ్ రిజిస్ట్రార్లు కూర్చొనే విధానానికి చెల్లు చీటి పలికేలా రిజిస్ట్రేషన్‌ల శాఖ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల రూపు రేఖల మార్పుకు సంబంధించి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తాజా అదేశాలు జారీ చేసారు. ప్రజలకు చేరువగా పరిపాలన ఉండాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ఆంకాక్షల మేరకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తీసుకున్నఈ కీలక నిర్ణయం ఫలితంగా ఇప్పటి వరకు రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉన్న విధానాలను సమూలంగా మార్చినట్లు అయ్యింది. ప్రస్తుత విధానం అమర్యాదరకరంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అంతరం పెంచేలా ఉందన్న విషయాన్ని గుర్తించిన రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ విధానం మార్పుకు శ్రీకారం చుట్టారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నట్టుగానే సబ్ రిజిస్ట్రార్లు కూర్చునే అమరిక ఉండేలని సిసోడియా ఇచ్చిన ఆదేశాలు ఇప్పటికే అమలవుతున్నాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమీషనర్ శేషగిరి బాబు ఇప్పటికే ఆ పనిలో ఉన్నారు. రెండు రోజులు సెలవు దినాలు రావటంతో మంగళవారం నాటికే కొత్త రూపుతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కనిపించేలా వేగవంతమైన చర్యలు చేపట్టారు. సబ్ రిజిస్ట్రార్లు కూడా సామాన్యులేననే భావన కలిగేలా రెవెన్యూ శాఖ చేపట్టిన కసరత్తు మంచి ఫలితాలను ఇస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు. సబ్ రిజిస్ట్రార్‌కు ప్రత్యేక ఎత్తైన పోడియం, బల్ల చుట్టూ ఉండే ఎర్రని వస్త్రం క్లాత్ కనిపించవు. సబ్ రిజిస్ట్రార్ కుర్చీ సైతం సగటు అధికారి మాదిరే ఉంటుంది. కుర్చీ, బల్లకు ప్రత్యేక వేదిక ఉండదు. నేల ఎత్తులోనే అవి ఉండాలని, చుట్టూ ఎలాంటి పార్టిషన్ ఉండకూడదని సిసోడియా స్పష్టమైన అదేశాలు ఇచ్చారు. దీంతో సబ్‌రిజిస్ట్రార్‌కి ప్రజలకు మధ్య టేబుల్‌తప్ప మరేమీ అడ్డంగా ఉండదు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలు, వారి కంటే ఎత్తులో ఉన్న సబ్‌రిజిస్ట్రార్ పోడియం ముందు నిలబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయటం ఇప్పటి వరకు అమలులో ఉన్న విధానం. భూములు రిజిస్ట్రేషన్‌ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుండగా, సామాన్య ప్రజలకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అత్యధిక గౌరవం దక్కాలన్నది ప్రభుత్వ భావనగా ఉంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండేలా ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తగిన మర్యాదలు ఇవ్వాలని మెమో జారీ అయ్యింది. సబ్‌రిజిస్ట్రార్ ముందు సరిపడా కుర్చీలు అందుబాటులో ఉంచడం ద్వారా రిజిస్ట్రేషన్‌కి వచ్చిన ప్రజలు కూర్చుని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తాజా ఆదేశాల ఫలితంగా రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యే వరకు కొనుగోలు, అమ్మకం దారులు నిలబడవలసిన అవసరం ఉండబోదు. లావాదేవీల సమయంలో సబ్ రిజిస్ట్రార్ సమక్షంలో కూర్చునే పని పూర్తి చేయించుకోవచ్చు. ఇటీవల సిసోడియా, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లి పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలు నేపథ్యంలో అక్కడి బ్రిటీష్ పోకడలను గుర్తించి మార్పులు తప్పనిసరని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు.

# మోడీ జన్మదినాన సేవా కార్యక్రమాలు

● బిజెపి మీడియా రాష్ట్ర ఇంఛార్జి పాతూరి నాగభూషణం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జీ జన్మదినోత్సవం సందర్భంగా పక్షం రోజుల పాటు సేవాకార్యక్రమాలు నిర్వహించనున్నామని బిజెపి మీడియా రాష్ట్ర ఇంఛార్జి పాతూరి నాగభూషణం తెలిపారు. 17 నుంచి అన్ని జిలాలలో యువ మోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నామని తెలిపారు.18 మరియు 19, స రెండు రోజులు కూడా రక్తదాన శిబిరాలు ఉంటాయన్నారు. సెప్టెంబర్ 2 నుంచి 18 స్థానిక ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరిసరాలు శుభ్రం చేయాలని, 23 న ఆయుష్మాన్ భారత్ పథకం ప్రారంభం సందర్భంగా 60 సంవత్సరాలకు పైబడిన వయసు గల మహిళలందరికీ ఉచిత్ ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యే లు ఈ కార్యక్రమానికి ముఖ్య భూమిక నిర్వహిస్తారన్నారు. పండిట్ దీనదయాళ్ ఉపాధాయయ జయంతి సెప్టెంబర్ 25 సందర్భంగా ప్రతి బూత్ లో పండిట్ దీనదయాళ్ ఉపాధాయ గారి జయంతి వేడుకలు ఉంటాయన్నారు.

**మహాత్మ గాంధీ జయంతి ౨ అక్టోబర్ 2** జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాల పరిసరాలు శుభ్రం చేసి అంజలి ఘటించాలి. ఇటువంటి కార్యక్రమాలు బిజెపి జాతీయ నాయకత్వం నిర్దేశించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నాయకత్వంలో కార్యక్రమాలు విజయవాడలో ఉదయం 6 గంటలకు BRTS రోడ్డు విజయవాడ నందు ప్రారంభించడం జరుగుతుంది .

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కూటమి వైఖరి ఏమిటీ-బొత్స



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కూటమి ప్రభుత్వ విధానం స్పష్టం చేయాలని వైసీపీ నేతలు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. కూటమి పార్టీలు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అనుకూలమా లేక వ్యతిరేకమా? చెప్పాలంటూ మాజీ మంత్రి బొత్స ప్రశ్నించారు. ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం రైతులు వేలాది ఎకరాలు ఇచ్చారని, ఎంతో మంది ప్రాణ త్యాగం చేసి దాన్ని సంపాదించుకున్నట్లు బొత్స చెప్పుకొచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలంటూ రెండు వారాలుగా కార్మికులు నిరసన చేస్తున్నారని, దీనిపై ఏపీ ప్రభుత్వ వైఖరి ఏంటో చెప్పాలని ఆదివారం బొత్స కోరారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.." విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడాలి. కేంద్ర పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి స్టీల్ ప్లాంట్ పరిశీలించినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్లాంట్ కాపాడుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం. దీనిపై వైసీపీ వైఖరిని పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే ప్రధాని మోదీకి తెలిపారు. ప్రజాప్రతినిధులు రాజీనామాలు చేయడం వల్ల ఉపయోగం లేదు. వైసీపీ హయాంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తాము వ్యతిరేకమని కేంద్రానికి చెప్పడం వల్లే ప్రైవేటీకరణ జరగలేదు. వైసీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో కేంద్రంలోని ఎన్డీయేకి బలం ఎక్కువగా ఉంది. అయినా మేము ప్రైవేటీకరణ ఆపగలిగాం. ఇప్పుడు భాగస్వామ్య పార్టీల మీద ఎన్డీయే ప్రభుత్వం ఆధారపడి ఉంది. ఇప్పుడు సీఎం చంద్రబాబు ఒత్తిడి చేసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి" అని అన్నారు. మరోవైపు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.." విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో లేదు. ఉద్దేశపూర్వకంగా అప్పుల ఊబిలోకి నెట్టేశారు. ప్రజాప్రతినిధుల రాజీనామాలతో సమస్య పరిష్కారం కాదు. ప్రైవేటీకరణ ఆగాలంటే కేంద్ర ప్రభుత్వంతో సీఎం చంద్రబాబు మాట్లాడాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే మద్దతు పునఃసమీక్షించుకుంటామని ఆయన చెప్తే ప్రైవేటీకరణ ఆగిపోతుంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ తరపున పోరాడతాం" అని చెప్పుకొచ్చారు.

# ఏపీలో 19న కొత్త లిక్కర్ పాలసీ నోటిఫికేషన్?

● ఆన్‌లైన్‌లో లాటరీ ద్వారా మద్యం షాపుల లైసెన్సులు జారీ?

● తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తామన్న ప్రభుత్వం

అమరావతి : ఏపీలో ఈ నెల 19న కొత్త మద్యం పాలసీ నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది. ఈ నెల 18న జరిగే క్యాబినెట్ భేటీలో కొత్త మద్యం పాలసీపై చర్చించనున్నారు. అనంతరం నూతన మద్యం పాలసీపై నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ కొత్త లిక్కర్ పాలసీని అక్టోబర్ 1 నుంచి అమలు చేయాలని చంద్రబాబు సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం. కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించి ఆన్ లైన్ లో లాటరీ ద్వారా షాపుల లైసెన్సులు జారీ చేయనుంది ప్రభుత్వం. వైసీపీ హయాంలో మద్యం షాపులు ప్రభుత్వం ఆధ్వర్యంలో నడవగా ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే అవకాశం ఉంది. అటు ఇప్పటికే తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త మద్యం విధానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీనికి సంబంధించిన కసరత్తు పూర్తైంది. కొత్త లిక్కర్ పాలసీకి సంబంధించిన విధివిధానాలు కూడా ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 18న జరిగే మంత్రి మండలి సమావేశంలో కొత్త లిక్కర్ పాలసీపై పూర్తిస్థాయిలో చర్చించి, ఈ నెల 19వ తేదీన దీనికి సంబంధించిన ప్రకటన రిలీజ్ చేసే అవకాశం ఉంది. కొత్త మద్యం పాలసీకి సంబంధించి ఇప్పటికే దశలవారిగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు సీఎం చంద్రబాబు. వివిధ రాష్ట్రాల్లో



అమలవుతున్న మద్యం పాలసీపై ఏపీ అధికారులు స్టడీ చేశారు. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అమల్లో ఉన్న మద్యం విధానాలపై అధ్యయనం చేశారు. అక్కడ ఏయే రకాల బ్రాండ్లు అమ్ముతున్నారు, ధరలు ఏ విధంగా ఉన్నా, మద్యం షాపుల నిర్వహణ ఎలా ఉంది తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరిగింది. దీనిపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు అధికారులు. దీనిపై దశలవారిగా సీఎం చంద్రబాబు, మిగతా మంత్రుల సమక్షంలో చర్చలు జరిపారు. తర్వాత ఒక కొత్త మద్యం విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. ఈ నెల 18న మంత్రి మండలిలో కొత్త లిక్కర్ పాలసీపై చర్చించి ఆమోదం తెలిపిన తర్వాత 19వ తేదీన నూతన మద్యం పాలసీకి సంబంధించిన ప్రకటనను ప్రభుత్వం విడుదల చేయనుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గత ప్రభుత్వం హయాంలో మద్యం పాలసీలో అమలు చేసిన విధివిధానాలను పూర్తిగా రద్దు చేసే అవకాశం ఉంది. ఆన్ లైన్ లో లాటరీ ద్వారా మద్యం షాపులు ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించే విధానాన్ని చంద్రబాబు సర్కార్ తీసుకురానుంది. గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహించింది. ప్రభుత్వమే సొంత మద్యం బ్రాండ్లను తయారు చేసింది. అయితే, జగన్ ప్రభుత్వం.. గతంలో ఉన్న బ్రాండ్లను రద్దు చేసి, నకిలీ బ్రాండ్లు సృష్టించి, నకిలీ మద్యాన్ని సరఫరా చేయటం వల్ల రాష్ట్రంలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ క్రమంలో తక్కువ ధరకే నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేసే విధంగా విధానం తీసుకొస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ, జనసేన హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ తరహా విధానంపై దృష్టి సారించింది.

# 17న వరద బాధితులకు ప్రభుత్వ సాయం

విజయవాడ : వరదల్లో నష్టపోయిన వారికి సాయం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం ఏర్పాట్లు కూడా చేస్తోంది. వరదల కారణంగా నష్టపోయిన వారికి ఈ నెల 17న సాయం అందించనుంది. ఇప్పటికే వరద నష్టంపై మంత్రులు అధికారులతో పలు దఫాలుగా సమీక్షించారు సీఎం చంద్రబాబు. ఇప్పటివరకు లక్ష ఇళ్లలో నష్టం జరిగినట్లు అంచనా వేసింది ప్రభుత్వం. ఇళ్లు దెబ్బతిన్న వారికి కొత్త ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక వరద వల్ల 2లక్షల 15వేల హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని అంచనా వేసింది ప్రభుత్వం. వీరికి కూడా సాయం అందించనుంది. వరదల కారణంగా దెబ్బతిన్న ద్విచక్ర వాహనాలకు సైతం పరిహారం ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. వరద బాధితులకు ఈ నెల 17వ తేదీలోపు పరిహారం అందిస్తామని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. అలాగే వరదలతో దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు రూ.10వేల చొప్పున పరిహారం ఇస్తామన్నారు. భవిష్యత్తులో ఉప్పుటేరు, ఎర్రకాలువ వరదలను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరదలు విజయవాడను అతలాకుతలం చేశాయి. బెజవాడ వాసులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. వరద నీరు కాలనీలను ముంచెత్తింది. దీంతో చాలా మంది కట్టుబట్టలతో మిగిలారు. వరదల్లో సర్వస్వం కోల్పోయారు. ముఖ్యంగా సింగ్ నగర్, వాంబే కాలనీ, సుందరయ్య నగర్, రాధానగర్, కండ్రిగ ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు వరద బాధితుల వాహనాలు, ఆస్తులకు సంబంధించిన ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎన్టీఆర్ జిల్లా సబ్ కలెక్టర్ ఆఫీసులో 29 కంపెనీలు మునిగిన వాహనాల బీమా క్లెయిమ్స్ కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశాయి.

భారీ వరదలతో విజయవాడలోని పలు ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ప్రజల వస్తువులు, సామాన్లు, వాహనాలు అన్నీ నీటిలో మునిగిపోయాయి. చాలా మంది సామాన్యులు తీవ్రంగా నష్టపోయారు. ఇక.. చిన్న చిన్న షాపుల్లో వస్తువులు పూర్తిగా పాడైపోయాయి.

ఎంతో మంది ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. విజయవాడలో వరదలకు అత్యంత ప్రభావితమైపవన ప్రాంతం అజిత్ సింగ్ నగర్. సెప్టెంబర్ 1న పొంగిన బుడమేరు వాగు.. పలు కాలనీలను ముంచెత్తింది.

## ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సారధ్యంలో

# మారథాన్ రెడ్ రన్ 2024



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సలహా మేరకు ఆ నెల 17న మారథాన్ రెడ్ రన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ %ఐతీ=ూ%. సిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులు , రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులతో సహా 17 నుండి 25 సంవత్సరాల లోపు వయస్సు గల యువతి యువకులు క్యాటగిరిలో స్త్రీలు పురుషులు మరియు ఇతర కమ్యూనిటీలు కూడా మారథాన్ (5%k% sÁH ) రాష్ట్రస్థాయిలో పాల్గొనడం జరుగుతుందన్నారు. విజయవాడలో ఉదయం 6 గంటలకు %దీ=ూ% రోడ్డు విజయవాడ నందు ప్రారంభించడం జరుగుతుంది .జిల్లా స్థాయిలో మారథాన్ కార్యక్రమంలో క్విజ్ మరియు రన్నింగ్ విభాగంలో పాల్గొని గెలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారిని జాతీయ స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు. జాతీయ రెడ్ రన్ 2024లో పాల్గొనడానికి రాష్ట్రాలు తప్పనిసరిగా మెడికల్ ఫిట్నెస్ చెక్ చేసుకుని సమ్మతి ఫారంపై అనుమతి పొందితే వాళ్ళని పంపించడం జరుగుతుందని వివరించారు. ఈ రాష్ట్రస్థాయి రెడ్ రన్ లో జిల్లా నుంచి ఎంపికైన మొదటి మరియు రెండో విజేతలు పురుషులు స్త్రీలు మరియు ఇతర కమ్యూనిటీలు ఆరుగురు గరిష్టంగా పాల్గొంటారన్నారు. గెలుపొందిన వారికి అర్హతను బట్టి మొదటి బహుమతి రెండో బహుమతి మూడవ బహుమతి నగదు (చేక్) రూపంలో ఇవ్వడం జరుగుతుందని వివరించారు.రూపొందించి అమలు చేస్తున్న ట్లు పాతూరి నాగభూషణం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.రాష్ట్రస్థాయిలో పాల్గొనడం జరుగుతుందన్నారు.




# విశాఖ రైల్వే జోన్‌పై కుప్పిగంతులు!

■ డిమాండ్‌కు యాభై ఏళ్లు పూర్తి ■ హామీకి పది, జోన్ ప్రకటనకు ఐదేళ్లు

■ రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించలేదన్న కేంద్రం

■ తీరా 52 ఎకరాలు కేటాయించాక మళ్లీ ఏవేవో కుంటిసాకులు

విశాఖపట్నానికి రైల్వే జోన్ డిమాండ్ ఈనాటిది కాదు. దాదాపు యాభై ఏళ్లకు ముందు నుంచే ఉంది. ఇంకా చెప్పాలంటే విశాఖ ఉక్కు ఉద్యమంతో పాటే ఇదీ మొదలైంది. అదిగో.. అప్పట్నుంచి ఇప్పటిదాకా ఈ జోన్ కల సాకారం కావడం లేదు. సుదీర్ఘ సీరియల్ను తలపించేలా కొనసాగుతూనే ఉంది. కేంద్రంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2014లో రాష్ట్ర విభజన హామీ అంశాల్లో విశాఖ రైల్వే జోన్ను కూడా చేర్చింది. కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు ఐదేళ్లు దాని అమలును పట్టించుకోవడం మానేసింది. దీనిపై వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఈ జోన్ కోసం ఆందోళనలు చేశాయి. దీంతో సార్వత్రిక ఎన్నికలకు రెండు నెలల ముందు 2019 ఫిబ్రవరి 27న కేంద్ర ప్రభుత్వం విశాఖ కేంద్రంగా 'దక్షిణ కోస్తా రైల్వే జోన్'ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ ప్రకటనతో ఇక ఈ జోన్కు అడ్డంకులు తొలగిపోయినట్టేనని అంతా సంబరపడ్డారు. మళ్లీ ఎప్పటి మాదిరిగానే జోన్ను గాలికొదిలేసింది. ఈ జోన్ గురించి ప్రస్తావన వచ్చినప్పుడల్లా కేంద్రం ఏవో కుంటిసాకులు చెబుతూ తప్పించుకుంటూ వస్తోంది. కొద్దిరోజులు అప్పటి వైసీపీ ప్రభుత్వం జోన్కు అవసరమైన స్థలాన్ని ఇవ్వడం లేదని, అందుకే ఆలస్యమవుతోందంటూ చెప్పుకొచ్చింది. ఇలా కొన్నాళ్లు కుంటిసాకులు చెబుతూ కాలయాపన చేస్తూ వచ్చింది. దీనిపై వైసీపీ ప్రభుత్వం స్పందించింది. కేంద్రం చెబుతున్నది అబద్ధమని, తాము జోన్ కోసం ఇదివరకే విశాఖలోని ముడసర్లోవ ప్రాంతంలో 52 ఎకరాలు ఇచ్చామని ఆధారాలతో సహా స్పష్టం చేసింది. దీంతో ఇరకాటంలో పడ్డ కేంద్రం మళ్లీ అందులో లొసుగులపై రంధ్రాన్వేషణ మొదలెట్టింది. వైసీపీ ప్రభుత్వం కేటాయించిన ముడసర్లోవ స్థలం ఆక్రమణలో ఉందని, అది వాటర్ బాడీస్లో ఉందని అభ్యంతరాలు వ్యక్తం చేసింది. దీనిపై జీవీఎంసీ (గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్) అధికారులు ఆ భూమిలో ఆక్రమణదార్లను ఖాళీ చేయించారు. అనంతరం మరోసారి సర్వే చేసి ఆక్రమణలు లేవని నివేదికను సిద్ధం చేశారు. అయినప్పటికీ దీనిపై వివాదాలను పూర్తిస్థాయిలో పరిష్కరించి ఇవ్వాలని, ప్రహరీ నిర్మించి ఇవ్వాలని రైల్వే శాఖ మెలిక పెడుతోందని తెలుస్తోంది. ఇలా రైల్వే జోన్ డిమాండ్కు యాభై ఏళ్లు, విభజన హామీల్లో చేర్చి పదేళ్లు, జోన్ ఏర్పాటు ప్రకటన చేసి ఐదేళ్లు అయిపోయింది. అయినప్పటికీ విశాఖ రైల్వే జోన్ ప్రక్రియ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. ఇలా ఎన్నికల సమయంలోనే విశాఖ రైల్వే జోన్పై ఏదో ఒక కదలిక తీసుకురావడం, ఆపై మళ్లీ మిన్నకుండి పోవడం కేంద్ర ప్రభుత్వానికి ఆనవాయితీగా చేసుకుందన్న భావన విశాఖ వాసుల్లో బలంగా నాటుకుపోయింది.




## పాలకుల్లో చిత్తశుద్ధి లోపమే శాపం..

విశాఖ రైల్వే జోన్ కార్యరూపం దాల్చకపోవడానికి రాష్ట్ర పాలకుల్లో చిత్తశుద్ధి లేకపోవడమే శాపంగా మారింది. ప్రతిపక్షంలో ఉండగా జోన్ కోసం గొంతెత్తిన నాయకులు అధికారం రాగానే చప్పబడిపోతున్నారు. కేవలం జోన్ కావాలంటూ ప్రకటనలకే పరిమితమవుతున్నారు. 2014-19 వరకు అధికారంలో ఉన్న అప్పటి టీడీపీ ప్రభుత్వం, 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గాని ఈ రైల్వే జోన్పై రోడ్డెక్కి గట్టిగా ఉద్యమించిన పాపాన పోలేదు. కేంద్రంతో గట్టిగా పోరాడితే తమకెక్కడ ఇబ్బందులెదురవుతాయోనన్న దృక్పథంతోనే ఉన్నారు. తాజాగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ వైఖరి కూడా అలాగే ఉంది. సత్వరమే విశాఖలో సౌత్ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేసేలా ప్రస్తుత కూటమి ప్రభుత్వం కృషి చేయాలని విశాఖ వాసులు కోరుతున్నారు.

## విభజన చట్టంలో పొందుపరచి..

2014 నాటి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అవశేష ఆంధ్రప్రదేశుకు ఒక రైల్వేజోన్ ఏర్పాటుపై సాధాసాధ్యాలను పరిశీలించి ఒక నిర్ణయం తీసుకోవలసి ఉందని పేర్కొంది. గతంలో ఏపీలోని అత్యధిక శాతం రైల్వే మార్గం సికింద్రాబాద్ కేంద్రంగా పనిచేసే దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉండేది. దువ్వాడ నుంచి విశాఖపట్నం, శ్రీకాకుళం మీదుగా ఇచ్ఛాపురం వరకు, విజయనగరం మొదలు పార్వతీపురం మీదుగా కూనేరు వరకు, కొత్తవలస నుంచి అరకు మీదుగా గోరాపుర్ వరకు ఉన్న ఉత్తరాంధ్ర ప్రాంతపు రైల్వే మార్గం తూర్పు కోస్తా రైల్వే జోన్ పరిధిలో ఉండేది. ఇది భువనేశ్వర్ కేంద్రంగా పని చేసేది. విశాఖపట్నం వరకు ఉన్న రైళ్లను భువనేశ్వర్ వరకు తరలించడం వంటి చర్యలతో భువనేశ్వర్ కేంద్రంగా ఉన్న ఈస్ట్ కోస్ట్ రైల్లే జోన్ పక్షపాతంతో పని చేస్తోందన్న అభిప్రాయం ఉంది. విశాఖపట్నం కేంద్రంగా కొత్త రైల్వే జోన్ కావాలన్న కోరిక ప్రజల్లో చాలా బలంగా ఉండేది. ఈ నేపథ్యంలో నాలుగున్నరేళ్ల క్రితం ఈ దక్షిణ కోస్తా రైల్వే జోన్ ను ప్రకటన చేసింది.

## కొత్త ప్రభుత్వంలో..

ఇక ప్రస్తుతం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువు దీరనుండటం, ఉత్తరాంధ్ర ప్రాంతానికే చెందిన శ్రీకాకుళం ఎంపీ రామ్మోహననాయుడు కేంద్ర మంత్రిగా నియమితులు కావడంతో విశాఖ రైల్వేజోన్‌కు కదలిక వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రామ్మోహన్‌నాయుడు కూడా పలుమార్లు విశాఖ జోన్ కోసం పార్లమెంట్‌లో తన గళం వినిపించారు. ఇప్పుడు రామ్మోహన్ మంత్రిగా ఉండటంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రైల్వేజోన్‌కు ప్రాణం పోసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జోన్ ఏర్పాటులో భూ కేటాయింపులే ప్రధాన అడ్డంకిగా చెబుతున్నారు. గత ప్రభుత్వం ముడసర్లోవ రిజర్వాయర్ సమీపంలోని కృష్ణాపురంలో 55 ఎకరాల భూమి కేటాయించినట్లు చెబుతున్నారు. ఐతే ఆ భూమి వాటర్ ప్రాజెక్టుకు సమీపంలో ఉండటం వల్ల భవన నిర్మాణాలకు అభ్యంతరాలు వచ్చే అవకాశం ఉందని వాటిని తిరస్కరిస్తోంది రైల్వేశాఖ. వైసీపీ ప్రభుత్వం మాత్రం మొండిగా అవేభూములు తీసుకోవాలన్నట్లు పట్టుదల ప్రదర్శించింది. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం భూ సమస్యను పరిష్కరిస్తే రైల్వేజోన్‌కు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయే అవకాశం ఉంది. విశాఖ రైల్వేజోన్ ఉత్తరాంధ్ర వాసుల చిరకాల కల. జోన్‌తోపాటు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని ఇక్కడివారు చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు తమ ప్రాంత ప్రతినిధి క్యాబినెట్‌లో ఉండటం టీడీపీ కూడా జోన్‌కు అనుకూలంగా ఉండటంతో వీలైనంత త్వరగా దక్షిణ కోస్తా జోన్ ప్రారంభమవ్వాలని ఆశిస్తున్నారు.

### జోన్ ప్రయోజనాలివీ..

- కొత్త రైల్వే లైన్లు - కొత్త ప్రాజెక్టులు
- రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటుతో సి-తరగతి ఉద్యోగ నియామకాలకు వీలు - జనరల్ మేనేజర్ కార్యాలయం ఏర్పాటు వల్ల 5 వేల మంది ఉద్యోగావకాశాలు - కొత్తగా మూడు వేల క్వార్టర్ల నిర్మాణం జరగనుంది
- డిమాండ్ ఉన్న ప్రాంతాలకు రైల్వే బోర్డుతో పనిలేకుండా కొత్త రైళ్లు నడపొచ్చు. - లోకల్ ట్రైన్లను కూడా నడుపుకోవచ్చు. జోన్ కేంద్రంలో జోనల్ ఆస్పత్రి ఏర్పాటవుతుంది. - ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీ ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయి.
- విశాఖలో ప్లాట్ఫారాలు, రిజర్వేషన్ కౌంటర్లు పెరుగుతాయి.

## రైల్వే జోన్ స్వరూపం ఇదీ

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటును 2019 ఫిబ్రవరి 27న కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. విజయవాడ, గుంటూరు, గుంతకల్, రైల్వే డివిజన్లు ఇందులో ఉంటాయని పేర్కొంది. తూర్పు కోస్తా రైల్వే పరిధిలో ఉన్న వాల్తేరు డివిజన్ను రెండు భాగాలు చేసి ఆంధ్రప్రదేశ్లోని భాగం దక్షిణ కోస్తా రైల్వే జోన్ల ఉంచింది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, కొంతమేర తమిళ నాడు రాష్ట్రాల్లో 3,500 కి.మీల మేర ఉండనుంది. ఈ జోన్ పరిధిలో మొత్తం 186 స్టేషన్లున్నాయి. వీటిలో ఏ-1 కేటగిరిలో 3, ఏ-2లో 21, బి-కేటగిరీలో 22, సి-కేటగిరీలో మూడు, డి-కేటగిరీలో 14, ఇ-కేటగిరీలో 77, ఎఫ్-కేటగిరీలో 46 ఉన్నాయి. రూ.8 వేల కోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టే కేకే (కొత్తవలస-కిరండోల్) లైన్ ను కొత్తగా ఏర్పాటయ్యే రాయగడ డివిజన్లోకి కలిపారు. వాల్తేరు డివిజన్లో సగం (దాదాపు 600 కి.మీలు) రాయగడ డివిజన్లోకి వెళ్తుంది. ఒడిశా ఒత్తిడితోనే ఇలా చేశారన్న వాదన బలంగా ఉంది. ఆది నుంచి తూర్పు కోస్తా రైల్వేలో ఒడిశా ఆధిపత్యమే కొనసాగుతోంది. ఇప్పుడు విశాఖలో సౌత్ కోస్టల్ జోన్ ఏర్పాటు జాప్యంలోనూ ఇవే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బివి రమణ, 9440740015






సూర్య
విజయవాడ
సోమవారం
16 సెప్టెంబర్ 2024




## డైమండ్ లీగ్ ఫైనల్.. వేలికి గాయమైనా పోటీలో పాల్గొన్నా: నీరజ్ చోప్రా

భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా డైమండ్ లీగ్ ఫైనల్స్లో మరోసారి రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. శనివారం జరిగిన పోటీలో అత్యుత్తమంగా 87.86 మీటర్ల దూరం ఈటెను విసిరిన నీరజ్ కేవలం ఒక్క సెంటీమీటర్ తేడాతో అగ్రస్థానాన్ని కోల్పోయాడు. అయితే ఆ సమయంలో చేయిగాయంతోనే పోటీలో పాల్గొన్నానని నీరజ్ సామాజిక మాధ్యమాల ద్వారా తెలిపాడు. గాయానికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దాంట్లో ఎడమ చేతి ఉంగరవు వేలుపై పగులు ఉన్నట్లు కనిపిస్తోంది. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ ఈ సంవత్సరం ఎన్నో అనుభవ పాఠాలను నేర్చుకున్నానని నీరజ్ వెల్లడించాడు. 2024 సీజన్ ముగిసింది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఈ ఏడాది కాలంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఆటపరంగా, మానసికంగా మెరుగయ్యా. కొన్ని ఎదురుదెబ్బలు కూడా తగిలాయి. డైమండ్ లీగ్ కోసం ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు గాయపడ్డాను. ఎక్స్రే తీయిస్తే ఎడమచేతి ఉంగరవు వేలు విరిగినట్లు తేలింది. అది నాకు మరో సవాలు. నా టీమ్ సహాయంతో పోటీలో పాల్గొన్నా. ఈ ఏడాది ఇదే చివరి పోటీ. నా సొంత అంచనాలను అందుకోలేకపోయినప్పటికీ ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. 2024 నాకు మంచి అథ్లెట్గా పేరునిచ్చింది. నా వెంటే ఉండి నన్ను ప్రోత్సహించినందుకు అందరికీ కృతజ్ఞతలు. పూర్తిగా కోలుకుని ఫిట్గా తిరిగి రావాలనుకుంటున్నాను. మళ్లీ 2025లో కలుద్దాం అంటూ నీరజ్ చోప్రా ఎక్స్ (ట్విటర్)లో రాసుకొచ్చాడు. నిరుడు జరిగిన డైమండ్ లీగ్ ఫైనల్స్లోనూ నీరజ్కు రెండో స్థానమే దక్కింది.

# ఇండియా -ఏ జయభేరి

## 186 పరుగుల తేడాతో ఇండియా - డీ జట్టుపై విజయం

- విరోచిత ఇన్నింగ్స్ ఆడిన తెలుగుతేజం రిక్కీ భుయ్
- సెంచరీతో కదంతొక్కిన రిక్కీ
- ఇండియా సీ, బీ మ్యాచ్ డ్రా





అనంతవురం విద్య మేజర్ న్యూస్ : దులీప్ ట్రోఫీలో ఇండియా- ఏ జట్టు విజయభేరి మోగించింది. ఆదివారం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్లో ఇండియా- డీతో జరిగిన మ్యాచ్లో 186 పరుగుల భారీ తేడాతో ఇండియా- ఏ జట్టు గెలుపొందింది. తెలుగు తేజం రిక్కీ భుయ్ విరోచిత ఇన్నింగ్స్లో సెంచరీ సాధించినా..అతనికితోడు ఎవరూ క్రీజ్లో నిలబడకపోవడంతో డీ జట్టు 301 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఏ జట్టులో ఆల్ రౌండర్ సామ్స్ ములానీ 89 పరుగులతో పాటు తొలి ఇన్నింగ్స్లో ఒక వికెట్, రెండో ఇన్నింగ్స్లో మూడు వికెట్లు తీయడంతో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్గా ఎన్నికైయ్యాడు. ఇండియా -సీ, బీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. 8 వికెట్లతో పాటు 38 పరుగులు సాధించిన అన్షుల్ కాంబోజ్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్గా ఎన్నికయ్యాడు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్గా ఎన్నికైన వారికి అనంతవురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ అవార్డులను అందజేశారు.

సెంచరీతో కదంతొక్కిన రిక్కీ భుయ్ :

488 పరుగుల విజయలక్ష్యంతో బరిలో దిగిన ఇండియా -డీ జట్టు ఓవర్నైట్ స్కోర్ 62/1తో ప్రారంభించింది. యష్దుబే, రిక్కీ భుయ్ లు నెమ్మదిగా పరుగులు రాబట్టే ప్రయత్నం చేశారు. యష్ దుబే 94 బంతుల్లో 5 బౌండరీల సహాయంతో 37 పరుగులు చేసి రనౌట్ అయ్యాడు. రెండో డౌన్లో వచ్చిన దేవదత్ పడిక్కల్ కేవలం ఒక పరుగు చేసి సామ్స్ ములానీ బౌలింగ్లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఈ దశలో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, రిక్కీ భుయ్ లు జతకలిశారు. వీరిద్దరూ అవకాశం దొరికినప్పుడల్లా బంతికి బౌండరీగా మలిచారు.

రిక్కీ భుయ్ 195 బంతులు ఎదుర్కొని 14 బౌండరీలు, 3 భారీ సిక్సర్ల సహాయంతో 113 పరుగులు చేశాడు. 41 పరుగులు చేసి శ్రేయస్ అయ్యర్ 41(8 ఫోర్లు) చేశాడు. శ్రేయస్ అవుటయ్యాక వికెట్ కీపర్ సంజు సామ్సన్, రిక్కీ భుయ్ లు కాసేవు అలరించారు. 45 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్లతో 40 పరుగులు చేశాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా.. రిక్కీ భుయ్ దూకుడు తగ్గలేదు. చూడచక్కని షాట్లతో అందరినీ అలరించాడు. దూకుడుగా ఆడుతున్న రిక్కీ భుయ్ ను తనుష్ కొటియన్ అవుట్ చేశాడు. సౌరభ్కుమార్ 22, హర్షిత్ రాణా 24 పరుగులు చేశారు. ఇండియా ఏ బౌలర్లలో సామ్స్ ములానీ 3, తనుష్ కొటియన్ 4, రియన్ పరాగ్, ఖలీల్ అహ్మద్ చెరో వికెట్ తీసుకున్నారు.



ఇండియా సీ, బీ మ్యాచ్ డ్రా:

ఓవర్నైట్ స్కోర్ 309/7తో ప్రారంభించిన ఇండియా బీ జట్టు తొలి ఇన్నింగ్స్లో 108 ఓవర్లలో 332 పరుగులకు ఆలౌట్ అయ్యింది. దీంతో ఇండియా సీ జట్టుకు 193 పరుగుల మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. ఇండియా బీ జట్టు కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ 286 బంతుల్లో 157 (14 ఫోర్లు, సిక్సర్) పరుగులు చేశాడు. ఇండియా సీ బౌలర్ అన్షుల్ కాంబోజ్ 27.5 ఓవర్లలో 69 పరుగులిచ్చి 8 వికెట్లు పడగొట్టాడు. విజయకుమార్ వైశాక్, మయాంక్ మార్కండే చెరో వికెట్ తీసుకున్నారు. అనంతరం ఇండియా సీ జట్టు రెండో ఇన్నింగ్స్లో 128/4 పరుగుల వద్ద డిక్లేర్డ్ చేసింది. జట్టులో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 93 బంతుల్లో 8 ఫోర్లు, సిక్సర్ సహాయంతో 62 పరుగులు (అర్ధసెంచరీ) సాధించాడు. రజత్ పటీదార్ 84 బంతుల్లో 5 ఫోర్ల సహాయంతో 42 పరుగులు చేశాడు. ఇండియా బీ బౌలర్లలో రాహుల్ చాహర్ 2, ముకేష్కుమార్, ముషీర్ ఖాన్ చెరో వికెట్ తీసుకున్నారు.



### అప్పుడు మేం పోటీదారులం మాత్రమే...

## స్నేహితులం కాదు



భారత జట్టు ప్రధాన కోచ్గా ఈ ఏడాది జులైలో భారత మాజీ ఆటగాడు గౌతమ్ గంభీర్ పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. జూన్లో జరిగిన టీ20 ప్రపంచ కప్తో మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగిసింది. దీంతో రాహుల్ వారసత్వాన్ని గంభీర్ అందుకున్నాడు. విరాట్ కోహ్లితో సహా ఇప్పటికీ భారత జట్టులో ఉన్న చాలా మంది ఆటగాళ్లతో అతడికి మంచి సాన్నిహిత్యం ఉంది. అయితే, విరాట్ గౌతీ బంధం దిల్లీకి ఆడే రోజుల నుంచి సాగుతుంది. ఈ నేపథ్యంలో మరొక దిల్లీ సహచరుడు, భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా.. జట్టులో ఒకే స్థానం కోసం గంభీర్తో తనకు తీవ్రమైన పోటీ ఉండేదని కెరీర్ ప్రారంభ రోజులను గుర్తు చేసుకున్నాడు.మేమిద్దరం జట్టులో ఒకే స్థానం కోసం పోటీపడేవాళ్లం. మేము ఆడుతున్నప్పుడు విరాట్ లేదా శిఖర్ ధావన్లో ఒక్కరికి మాత్రమే అవకాశం వచ్చేది. అప్పట్లో జట్టు అలా ఉండేది. నిజానికి వీరూకి కూడా ఓపెనర్గా అవకాశం ఉండేది కాదు. అతడు నాలుగో స్థానంలో బ్యాటింగ్కి వచ్చేవాడు. దాంతో విరాట్, ధావన్లలో ఒకరికి మూడో స్థానంలో అవకాశం ఉండేది. అయితే కెరీర్ ప్రారంభ రోజుల్లో జట్టులో స్థానం కోసం పోటీపడే వ్యక్తులుగా ఉండేవాళ్లమే కానీ అప్పటికీ గంభీర్కు, నాకు స్నేహబంధం లేదు. కానీ గంభీర్ చాలా అగ్రెసివ్గా ఆడతాడు. పరుగులు సాధించాలనే తపనతో ఉండేవాడు. ఏదనిపిస్తే అది ముక్కుసూటిగా మాట్లాడేవాడు.

సంపన్న కుటుంబంలో పుట్టినప్పటికీ అతడు క్రికెట్ వైపు అడుగులు వేశాడు. అతడి ఆర్థిక స్థిరత్వం కోసం క్రికెట్పై ఆధారపడాల్సిన అవసరమే లేదు. కానీ అతడికి క్రికెట్ పట్ల ఉన్న నిబద్ధత అతడిని రోజంతా గ్రౌండ్లోనే ఉండి ప్రాక్టీస్ చేసేలా చేసింది. గంభీర్ గోల్డెన్ స్పూన్తో పుట్టాడు. అంత శ్రమించాడు కాబట్టే ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాడు అంటూ గంభీర్తో తన స్నేహ ప్రస్థానాన్ని వెల్లడించాడు ఆకాశ్ చోప్రా.

# భారత్పై ఆడటం చాలా కష్టం

## నా ఫేవరెట్ ప్రత్యర్థి కాదు : ట్రావిస్ హెడ్




భారత్తో మ్యాచ్ అంటే ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ దూకుడుగా ఆడేస్తాడు. ఓవైవు వికెట్లు పడుతున్నా.. అతడు మాత్రం స్కోర్ బోర్డును పరుగులు పెట్టిస్తాడు. గతేడాది వన్డే ప్రపంచ కప్ ఫైనలే దీనికి ప్రత్యక్ష ఉదాహరణ. ఆ మ్యాచ్లో సెంచరీతో ఆసీస్ను ఛాంపియన్గా నిలిపాడు. నవంబర్ నుంచి భారత్-ఆస్ట్రేలియా మధ్య ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. డేవిడ్ వార్నర్ సుదీర్ఘ ఫార్మాట్కు వీడ్కోలు పలకడంతో అతడి స్థానాన్ని ట్రావిస్ హెడ్ భర్తీ చేస్తాడని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. ఉస్మాన్ ఖవాజా కూడా తనతో హెడ్ ఇన్నింగ్స్ను ప్రారంభిస్తే బాగుంటుందని అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. టీమ్ఇండియాతో పోరు అంటేనే చెలరేగిపోయే హెడ్ కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు తెలిపాడు. అదే సమయంలో భారత్తో ఆడటం అంత సులువేం కాదని పేర్కొన్నాడు. టీమ్ఇండియా నా ఫేవరెట్ ప్రత్యర్థి కాదనుకుంటా. ఇతర జట్లతో వలే వారితోనూ ఆడతా. గత రెండేళ్లుగా నేను మంచి ఫామ్లో ఉన్నా. అందుకే, భారత్పైనా నాణ్యమైన ఇన్నింగ్స్లు ఆడగలిగా. టీమ్ఇండియాతో పోరు చాలా కష్టంగా ఉంటుంది. అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శిస్తేనే పరుగులు రాబట్టేందుకు అవకాశం లభిస్తుంది. ఏమాత్రం అలసత్వం వహించినా వికెట్ పోయినట్లే. అందుకోసం నా సన్నద్ధత కూడా తీవ్ర స్థాయిలోనే ఉంటుంది. తప్పకుండా రాబోయే సిరీస్లో నావంతు భాగస్వామ్యం అందిచేందుకు ప్రయత్నిస్తా అని హెడ్ వ్యాఖ్యానించాడు. ప్రస్తుతం ఇంగ్లండ్తో ఆసీస్ టీ20 సిరీస్ ఆడుతోంది. హెడ్ దూకుడుగా ఆడుతూ అత్యుత్తమ ఫామ్ను కొనసాగిస్తున్నాడు.

ఆసీస్కు షమీ స్వీట్ వార్నింగ్!

భారత్-ఆస్ట్రేలియా మధ్య ఐదు టెస్టుల సిరీస్ కోసం ఆటగాళ్లు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత వన్డే ప్రపంచ కప్ తర్వాత శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకున్న షమీ కూడా బౌలింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీ నాటికి సిద్ధమయ్యేలా అతడు ప్లాన్ చేస్తున్నాడు.

ఈ క్రమంలో ఆసీస్కు ఓ స్వీట్ వార్నింగ్ ఇచ్చాడు. భారత్ జట్టే ఫేవరెట్. అందులో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పటికే ఆసీస్ శిబిరంలో దీనిపై ఆందోళన మొదలై ఉంటుంది. టీమ్ఇండియాను ఓడించాలంటే మీ నైపుణ్యాలకు మరింత పదును పెట్టండి అని షమీ పేర్కొన్నాడు.

### బంగ్లాతో టీ20 సిరీస్... ఆ స్టార్లకు విశ్రాంతి

## మళ్లీ ఇషాన్ ఎంట్రీ ఇస్తాడా?




భారత యువ క్రికెటర్ శుభ్మన్ గిల్ అన్ని ఫార్మాట్ల ప్లేయర్. టెస్టులు, వన్డేలు, టీ20లు ఆడుతూ బిజీగా ఉంటున్నాడు. బంగ్లాదేశ్తో రెండు టెస్టుల సిరీస్కు అతడు ఎంపికైన సంగతి తెలిసిందే. మరో నాలుగు రోజుల్లో మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. టెస్టుల్లో వన్డేల్లో బరిలోకి దిగే గిల్కు బంగ్లాతో టీ20 సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం. రోహిత్, విరాట్, యశస్వి జైస్వాల్తోపాటు గిల్ వంటి స్టార్ ప్లేయర్లను రాబోయే టెస్టులన్నింట్లోనూ ఆడించనుంది. శుభ్మన్ గిల్కు బంగ్లాతో టీ20 సిరీస్ నుంచి విరామం ఇస్తాం. అక్టోబర్ 7, 10, 13 తేదీల్లో మ్యాచ్లు జరుగుతాయి. న్యూజిలాండ్తో తొలి టెస్టు అక్టోబర్ 16 నుంచే ప్రారంభం కానుంది. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే పొట్టి ఫార్మాట్ నుంచి టెస్టుల్లో ఆడటం గిల్కు ఇబ్బంది. అందుకే ఇలాంటి నిర్ణయం తీసుకొన్నారు అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఇటీవలే గిల్ పరిమిత ఓవర్ల ఫార్మాట్లకు వైస్ కెప్టెన్గా ఎంపికైన సంగతి తెలిసిందే. అతడితోపాటు బుమ్రా, సిరాజ్కూ విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది.

ఇషాన్ వస్తాడా?

బుచ్చిబాబు టోర్నీ, దులీప్ ట్రోఫీలో అదరగొట్టిన ఇషాన్ కిషన్ జాతీయ జట్టులోకి వచ్చేందుకు మార్గం సుగమమైనట్లు కనిపిస్తోంది. బీసీసీఐ ఆగ్రహానికి గురై సెంట్రల్ కాంట్రాక్ట్ను కోల్పోయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఫామ్లోకి రావడంతోపాటు దేశవాళీలో ఆడుతున్నాడు. ఒకవేళ రిషభ్ పంత్కు కూడా బంగ్లాతో టీ20 సిరీస్ నుంచి విశ్రాంతి ఇస్తే.. వికెట్కీపర్గా ఇషాన్ కిషన్కు అవకాశం రావచ్చని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

# బాబర్ అజామ్.. విరాట్ నుంచి నేర్చుకో




సారథ్య బాధ్యతల కంటే వ్యక్తిగత ప్రదర్శనపై దృష్టిసారించాలని బాబర్ అజామ్కు పాకిస్థాన్ మాజీ క్రికెటర్ యూనిస్ ఖాన్ సూచించాడు.

ఈ విషయంలో భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లిని చూసి నేర్చుకోవాలని బాబర్కు హితవు పలికాడు. గత వన్డే ప్రపంచ కప్, పొట్టి కప్లో పాక్ ఘోర ప్రదర్శనతో విమర్శలపాలైంది. ఇప్పటికే టెస్టు కెప్టెన్సీని కోల్పోయిన అతడిని.. పరిమిత ఓవర్ల క్రికెట్ సారథ్య బాధ్యతల నుంచీ తప్పిస్తారని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో బాబర్ అజామ్కు యూనిస్ కీలక సూచనలు ఇచ్చాడు.

బాబర్ పై భారీ అంచనాలు ఉంటాయి. సోషల్ మీడియాలో అభిమానులు చాలా పోస్టులు పెడుతుంటారు. వాటన్నింటికీ బ్యాట్తోనే ఆటగాళ్లు సమాధానం ఇవ్వాలి. అందుకే, ప్లేయర్లు చాలా తెలివిగా సామాజిక మాధ్యమాలను వినియోగించాలి. ముందు అతడు ఫిట్నెస్పై దృష్టిపెట్టాలి. ఎల్లవేళలా అవకాశాలు వస్తూనే ఉండవు. తక్కువ వయసులోనే చాలా సాధించాడు. భవిష్యత్తులో ఏం చేయాలనేదానిపై ఓ స్పష్టతతో ఉండాలి. కెప్టెన్సీ చాలా చిన్న విషయం. ఆటగాడిగా నాణ్యమైన ప్రదర్శనే ముఖ్యం. విరాట్ కోహ్లినే తీసుకుంటే.. సారథ్యం నుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నాడు. నాటి నుంచి భారీగా పరుగులు చేస్తూ రికార్డులను తన పేరిట నమోదు చేస్తున్నాడు. దేశం కోసం ఆడటమే అత్యంత ముఖ్యం. ఆ తర్వాతే ఏదైనా ఉంటే అప్పుడు వ్యక్తిగత కీర్తి కోసం ప్రయత్నించాలి అని యూనిస్ తెలిపాడు.

బాబర్కు మళ్లీ కెప్టెన్సీ రావడం ఆశ్చర్యమే: ఇమాద్ వసీమ్

టీ20 ప్రపంచ కప్ ముంగిట పాక్ కెప్టెన్సీ మార్పు జరిగిన సంగతి తెలిసిందే. బాబర్ను పక్కన పెట్టి షహీన్ను తీసుకొచ్చింది. మళ్లీ బాబర్ను సారథిగా ఎంపిక చేసుకొని పొట్టి కప్ టోర్నీకి పంపించింది. కానీ, ఘోర ప్రదర్శన చేసింది. అసలు బాబర్ను మళ్లీ కెప్టెన్ చేయడమే తమను ఆశ్చర్యానికి గురి చేసిందని ఇమాద్ వసీమ్ వ్యాఖ్యానించాడు. అది సెలక్టర్ల నిర్ణయం. ఏది అత్యుత్తమమో వారు ఆలోచించి నిర్ణయం తీసుకొంటారు. జట్టును ఎంపిక చేసేదీ వారే. బాబర్ మళ్లీ పగ్గాలు చేపట్టడం కేవలం నన్నే కాదు పాకిస్థాన్ మొత్తాన్ని ఆశ్చర్యపర్చింది. ప్రపంచకప్లో మా జట్టు ప్రదర్శన అనుకున్నంత మేర లేదు. నాతోపాటు మిగతావారూ రాణించలేదు. మమ్మల్ని తీవ్ర నిరాశకు గురి చేసింది అని ఇమాద్ వ్యాఖ్యానించాడు.

మహిళా క్రికెటర్ల విషయంలో పీసీబీ కీలక నిర్ణయం

జాతీయ క్యాంపులకు హాజరయ్యే మహిళా క్రికెటర్లకు చెల్లించే రోజువారీ అలవెన్సులను నిలిపివేస్తూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది.

అయితే, పురుష క్రికెటర్లకు ఈ వెసులుబాటు కొనసాగిస్తూ.. తమకు ఆపేయడంపై మహిళా క్రికెటర్ల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది. వసతి, భోజనం సదుపాయాలను కల్పిస్తున్న నేపథ్యంలో అలవెన్స్ అవసరం లేదని పీసీబీ భావించింది. కానీ, పురుష క్రికెటర్లకు మాత్రం వసతి, భోజనంతోపాటు రోజువారీ అలవెన్సు ఇస్తుండటం గమనార్హం. మహిళా క్రికెటర్లకు డైలీ అలవెన్స్ ఇవ్వడం లేదు. వారికి వసతితోపాటు మూడు ఫుల్ మీల్స్ను అందజేస్తున్నాం. అందుకే, అలవెన్సు నిలిపివేస్తున్నాం అని పీసీబీ వెల్లడించింది.

### నువ్వేమీ సాధించలేవు...

## ఆత్మహత్య చేసుకోమన్నారు



విజయం.. వినడానికి మూడక్షరాలే అయినా.. దీన్ని చేరుకోవడం అంత సులువేం కాదు. ఎన్నో సవాళ్లు, అవమానాలు తట్టుకుంటేనే లక్ష్యాన్ని సాధించగలం. తన వైకల్యాన్ని చూసి సమాజం వెక్కిరించినా.. ఆత్మహత్యే నీకు శరణ్యమంటూ వేధించినా.. వాటినే గెలువునకు మార్గంగా మార్చుకున్నాడు స్టార్ జావెలిన్ త్రోయర్ నవదీప్ సింగ్ ఇటీవల ఓ యూట్యూబ్ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతడు తన గతాన్ని గుర్తు చేసుకున్నాడు. పారాలింపిక్స్లో జావెలిన్ త్రో ఎఫ్41 ఈవెంట్లో నవ్దీప్ సింగ్ బంగారు పతకం సాధించిన సంగతి తెలిసింది. ఈ స్థాయికి చేరుకునేందుకు ప్రేరణగా నిలిచిన వారి గురించి అడిగిన ప్రశ్నకు అతడు స్పందించాడు. మరుగుజ్జుగా పుట్టిన తనకు ఎదురైన అవమానాలను ఈ సందర్భంగా వెల్లడించాడు. నువ్వేమీ చేయలేవు. నీ వల్ల ఏదీ సాధ్యం కాదని చాలా మంది అవమానకరంగా మాట్లాడారు. మరికొందరైతే.. నీకు ఇలాంటి జీవితం ఎందుకు..?ఆత్మహత్య చేసుకోవడమే మంచిదంటూ వేధించారు. అలాంటి వారి నుంచే నేను ప్రేరణ పొందాను అని నవదీప్ తెలిపాడు.నేను క్రీడా ప్రపంచంలోకి అడుగుపెట్టేందుకు నా తండ్రి ఎంతో సహకరించారు. అడుగడుగునా వెన్నంటే ఉన్నారు అంటూ నవదీప్ తన తండ్రిని గుర్తు చేసుకున్నాడు. కాగా.. ఇటీవల జరిగిన పారిస్ పారాలింపిక్స్లో మరుగుజ్జు జావెలిన్ త్రోయర్ నవ్దీప్ సింగ్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఎఫ్41 ఈవెంట్లో పాల్గొన్న అతడు 47.32 మీటర్ల మేర బల్లెం విసిరి చరిత్ర సృష్టించాడు. స్వర్ణం సాధించి అంతర్జాతీయ వేదికపై దేశ కీర్తిని మరింత పెంచాడు. ప్రతిభతో అందరి దృష్టిని తనవైపునకు తిప్పుకోవడమే కాక.. ఎంతో మంది అభిమానం సొంతం చేసుకున్నాడు. అయితే, తొలుత అతడు రజతం సాధించాడు. అయితే స్వర్ణం గెలిచిన ఇరాన్కు చెందిన సదేగ్పై అనూహ్యంగా వేటు పడింది. దీంతో నవ్దీప్ సింగ్కు పసిడి పతకం లభించింది.

# 40 ఏళ్లు వచ్చే వరకూ కొనసాగుతావా?



బంగ్లాదేశ్తో టెస్టు సిరీస్ కోసం భారత జట్టు చెన్నై వేదికగా సాధన చేస్తూ సన్నద్ధమవుతోంది. సొంత మైదానంలో రవిచంద్రన్ అశ్విన్ అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ఉవ్విళ్లూరుతున్నాడు. ప్రస్తుతం టెస్టు ర్యాంకింగ్స్లో నంబర్వన్గా ఉన్న అశ్విన్ వయసు 37 ఏళ్లు. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్లో అతడికి ఓ ప్రశ్న ఎదురైంది. 40 ఏళ్లు వచ్చే వరకు క్రికెట్లో కొనసాగుతావా? దానికి అశ్విన్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు. తాను ఇప్పటి వరకు రిటైర్మెంట్పై ఆలోచన చేయలేదని పేర్కొన్నాడు. వ్యక్తిగతంగా ఏ నిర్ణయం తీసుకోలేదు. అసలు ఎప్పటి వరకు ఆడాలి? దాని గురించే ఆలోచించలేదు. ఆ రోజు వచ్చినప్పుడు తప్పకుండా అందరికీ చెబుతా. వయసు పెరిగే కొద్దీ మన శ్రమ కూడా ఎక్కువవుతుంది. ఇక నేను ఆటను ఆస్వాదించలేకపోతున్నానని అనిపించిన వెంటనే క్రికెట్కు గుడ్బై చెప్పేస్తా అని వెల్లడించాడు. అశ్విన్ ఇప్పటి వరకు 100 టెస్టుల్లో 516 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ 2023-25 సీజన్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్ అశ్విన్ కావడం విశేషం. ఎనిమిది మ్యాచుల్లో 42 వికెట్లు పడగొట్టాడు. బంగ్లాతో రెండు టెస్టులు.. ఆ తర్వాత న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో సిరీస్లను భారత్ ఆడనుంది.

అశ్విన్ వద్ద ఎప్పుడూ ఓ ప్లాన్ ఉంటుంది: ఉస్మాన్ ఖవాజా

ఆస్ట్రేలియా వేదికగా ఆ జట్టుతో టీమ్ఇండియా బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. నవంబర్ నుంచి ఇది ప్రారంభం కానుంది. అశ్విన్ మరోసారి కీలక పాత్ర పోషిస్తాడని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఆసీస్పై 22 టెస్టుల్లో 114 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశాడు. అశ్విన్ వ్యూహాలు బాగుంటాయని.. వికెట్లను తీసేందుకు ఎప్పుడూ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటాడని ఖవాజా తెలిపాడు. రవి అద్భుతమైన బౌలర్ అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అతడి వ్యూహాలు బాగుంటాయి. పక్కా ప్రణాళికలతో బరిలోకి దిగుతాడు. అతడంటే నాకు గౌరవం. అశ్విన్ క్రికెట్ బ్రెయిన్ను గౌరవిస్తా. అతడిని ఎదుర్కోవడం సవాలే కానీ ఆస్వాదిస్తా అని ఖవాజా తెలిపాడు.

# కార్తీ29 'తానక్కరన్' అనౌన్స్ మెంట్



డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ధీరన్ అధిగారం ఒంద్రు, అరువి, ఖైదీ, ఒకే ఒక జీవితం, ఫర్హానా వంటి ప్రతిష్టాత్మక సినిమాలతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అద్భుతమైన కథలతో, ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్ తో ప్రేక్షకులని అలరిస్తున్న హీరో కార్తి. ఇప్పుడు, కార్తీ, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ తమ నెక్ట్స్ ప్రాజెక్ట్ చకార్తీ 29కి డైరెక్టర్ చేయడానికి కి టాలెంటెడ్ డైరెక్టర్ తమిళ్‌ని ఎంచుకున్నారు. ఈ పీరియాడికల్ ఫిల్మ్ భారీ స్థాయిలో తెరకెక్కనుంది. విమర్శకుల ప్రశంసలు పొందిన తానాఅక్కరన్‌తో మూవీతో తమిళ్ అందరినీ ఆకట్టుకున్నారు. ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు నేతృత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్, కార్తీ కలిసి తీరన్ అధిగారం ఒంద్రు, ఖైదీ, సుల్తాన్ వంటి క్లాసిక్ బ్లాక్‌బస్టర్‌లను అందించడంతో పాటు కాష్మోరా, జపాన్ వంటి ప్రయోగాత్మక చిత్రాలతో అలరించారు. ఇప్పుడు వీరి కాంబినేషన్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు వున్నాయి. మాగ్నమ్ ఓపస్ కార్తీ29ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్‌తో పాటు, ఇషాన్ సక్సేనా, సునీల్ షా, రాజా సుబ్రమణియన్ నేతృత్వంలోని ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్, బి4యు మోషన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తాయి.

# 'కళింగ'ను ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్

క్రిరోసిన్ సినిమాతో మంచి పేరు తెచ్చుకున్న ధృవ వాయు ఇప్పుడు 'కళింగ'తో హిట్టు కొట్టారు. దర్శకుడిగా, హీరోగా కళింగ సినిమాతో అందరినీ ఆకట్టుకున్నారు. బిగ్ హిట్ ప్రొడక్షన్స్ పతాకంపై దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్ నిర్మించిన ఈ సినిమా సెప్టెంబర్ 13న విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో.. లిహీరో, దర్శకుడు ధృవ వాయు మాట్లా డుతూ.. 'ఇప్పుడున్న పరిస్థితుల్లో నాలాంటి ఓ కొత్త వ్యక్తి వచ్చి సినిమాను తీయడం.. హిట్టు కొట్ట డం.. హౌస్ ఫుల్స్ అవ్వడం అంటే మామూలు విష యం కాదు. మీడియా సపోర్ట్ వల్లే మా సినిమా ఇంత వరకు వచ్చింది. వారి సహకారం వల్లే ఇంత పెద్ద హిట్ అయింది. వర్డ్ ఆఫ మౌత్ తో మా సినిమా అందరికీ మరింత చేరువ అవుతోంది. మా సినిమాను ఇంత ఇష్టపడుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది. మా చిత్రంలోని విజువల్స్, అమ్మవారిని చూపించిన తీరు ఇలా ప్రతీ ఒక్క అంశం గురించి ఆడియెన్స్ మాట్లాడుకుంటున్నారు. ఈ సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా చిత్రాన్ని ఇంత బాగా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్. కంటెంట్ ఉంటే సినిమాను హిట్ చేస్తామని మరోసారి తెలుగు ఆడియెన్స్ నిరూపించారు. మా చిత్రాన్ని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు.



# 'శారీ' టీజర్ విడుదల



ఇండియన్ ఫిలిం ఇం డస్ట్రీలో ల్యాండ్ స్కేప్‌లు మారుతున్నప్పటికీ సంద ర్భోచితంగా ఎప్పటికప్పుడు కొత్త తరంతో పయనిస్తూ చిత్రాలు నిర్మించడంలో ముం దుంటారు దర్శక, నిర్మాత రామ్ గోపాల్ వర్మ. 90వ దశకం లో కొత్త సినిమా యుగానికి శ్రీకారం చుట్టిన మార్గదర్శకుల్లో ఒకరైన దూరద్రుష్టి గల దిగ్గజ దర్శకుడు, ఇప్పటికి తాను చూసే ప్రపం చాన్ని ప్రశ్నించే, ప్రతిబింబించే, ప్రతిస్పందించే చిత్రాలను నిర్మించగలిగారు. తెలుగు రాష్ట్రాల రాజాకీయాలను అన్వే షించి అనేక చిత్రాలను రూపొందించారు. డిఫరెంట్ కంటెంట్‌లతో, నిజ జీవిత సంఘటనల ఆధారంగా కొత్త వారితో ప్రయోగాలు చేయడంలోనూ రామ్ గోపాల్ వర్మ ముందుంటారు. తాజాగా ఈ విలక్షణ దర్శక, నిర్మాత 'శారీ' అనే చిత్రంతో మన ముందుకు రాబో తున్నారు. టైటిల్ కి 'టూ మచ్ లవ్ కెన్ బి స్కేరీ' అనే లాగ్ లైన్ కూడా జోడయింది. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మళయాళ భాషల్లో ఈ చిత్రాన్ని నవంబర్ లో విడుదల చేయను న్నారు. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో 'శారీ'ని ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ బ్యానర్ లో ప్రముఖ బిజినెస్ మాన్ రవి వర్మ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పలు నిజజీవిత సంఘటనల మేళవింపుతో ఓ సైకలాజికల్ థ్రిల్లర్ గా 'శారీ' చిత్రం రూపొందుతోంది. అమ్మాయిలపై ఎన్నో యాసిడ్ దాడులు చూసివున్నాము. అలాగే, ఉత్తర్ ప్రదేశ్‌లో 'శారీ కిల్లర్' అమాయకులైన ఎంతో మంది మహిళలను అతి క్రూరంగా మానభంగం చేసి చిత్ర హింసలకు గురిచేసి హత్యలు చేయడం జరిగింది. ఆ మృగాడికి మగువలపై ఎంతటి తీవ్రమైన కాంక్ష ఉండేదో వాడి చర్యలు తెలియచేస్తాయి. ఈ అంశాల ఆధారంగానే శారీ చిత్రం రూపొందిందిది.





(సైమా) – 2024 వేడుకలు దుబాయి వేదికగా ఘనంగా జరిగాయి. దక్షిణాది భాషల సంబంధించిన అతిరథ మహారథులు ఈ వేడుకకు హాజరై సందడి చేశారు. హీరోలు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, నిర్మాతలు అల్లు అరవింద్, టీజీ విశ్వప్రసాద్ వేడుకలో అతిథులుగా పాల్గొన్నారు. ఈ అవార్డ్స్‌లో నేచురల్ స్టార్ నాని సినిమాల హవా కొనసా

# ఘనంగా సైమా 2024 అవార్డ్స్ వేడుకలు

గింది. దసరా, హాయ్ నాన్న చిత్రాలు అవార్డులు కొల్లగొట్టాయి. 2024 సంవత్సరానికి గానూ 'దసరా' మూవీలో నటనకు ఉత్తమ నటుడిగా నాని, ఉత్తమ నటిగా కీర్తి సురేశ్ అవార్డును అందుకున్నారు. ఉత్తమ చిత్రంగా గాడ్ అఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ–అనిల్ రావిపూడి, షైన్ స్క్రీన్స్ బ్యానర్ కాంబినేషన్‌లో వచ్చిన 'భగవంత్ కేసరి' నిలిచింది.

సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు ని డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా అందుకున్నారు. 'బేబీ' చిత్రం నాలుగు అవార్డులని సొంతం చేసుకుంది. ఉత్తమ నటుడు (క్రిటిక్స్) గా ఆనంద్ దేవరకొండ, ఉత్తమ దర్శకుడు క్రిటిక్స్ గా సాయి రాజేష్ , ఉత్తమ డెబ్యు నటి గా వైష్ణవి చైతన్య, ఉత్తమ లిరిక్స్ రైటర్ గా అనంత శ్రీరామ్ గా బేబీ చిత్రానికి గాను అవార్డులు అందుకున్నారు. ఉత్తమ దర్శకుడు పాపులర్ గా శ్రీకాంత్ ఓదెల (దసరా), ఉత్తమ నటి క్రిటిక్స్ గా మృణాల్ ఠాకూర్ (హాయ్ నాన్నా), బెస్ట్ డెబ్యు డైరెక్టర్ గా శౌర్యువ్ (హాయ్ నాన్న), ఉత్తమ డెబ్యు ప్రొడ్యూసర్స్ గా వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, విజయేందర్ రెడ్డి తీగల (హాయ్ నాన్న), ఉత్తమ సంగీత దర్శకుడి గా హేషామ్ అబ్దుల్ వహాబ్ (హాయ్ నాన్న), ఎమర్జింగ్ యాక్టర్ గా సుమంత్ ప్రభాస్ (మేమ్ ఫేమస్) అవార్డులు అందుకున్నారు.

# విజయ్ హీరోగా కె.వి.ఎన్. ప్రొడక్షన్స్ బ్యానర్‌పై చివరి చిత్రం



ఇండియన్ సినీఇండస్ట్రీలో కె.వి.ఎన్.ప్రొడక్షన్స్ సంస్థ నుంచి అలజడిని సృష్టించే ప్రకటన వెలువడింది. అదే దళపతి 69. విజయ్ హీరోగా రూపొందుతోన్న చివరి చిత్రం. మూడు దశాబ్దాల ప్రయాణంలో దళపతి విజయ్ సినీ రంగంలో తిరుగులేని స్టార్‌డమ్‌తో కథానాయకుడిగా రాణించారు. ఈయన కథానాయకుడిగా రానున్న దళపతి 69 చిత్రం.. 2025 అక్టోబర్ నెలలో థియేటర్స్లో తమిళ్, తెలుగు, హిందీ భాషల్లో సంచలనం సృష్టించనుంది. హెచ్ వినోద్ మరో అద్భుతమైన కథతో సిద్ధంగా ఉన్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచం ద్రన్ గుర్తుండిపోయే సంగీతాన్ని అందివ్వనున్నారు. ఈ సినిమాకు జగ దీష్ పళనిస్వామి, లోహిత్ సహ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. ఎన్. కే., వెకంట్ కే నారాయణ ఆధ్వర్యంలో ఈ మూవీ నిర్మితం కానుంది. ఈ చిత్రం దళపతి అభిమానులకు ఎంతో ప్రత్యేకం కానుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దళపతి విధేయులైన అభిమానులకు ఈ మూవీ గుర్తుండి పోయేలా ఉంటుంది. కొంగొత్త రికార్డులను క్రియేట్ చేసేలా ఈ మూవీని రూపొందించబోతోన్నారు. కేవీఎన్ ప్రొడక్షన్ సంస్థ వదిలిన వీడియోలో దళపతి అభిమానులు ఎంతగా ఎమోషనల్ అయ్యారో అందరికీ తెలిసిందే. దళపతి పట్ల అభిమానుల ప్రేమను ఆ వీడియోలో చూడొచ్చు. ఈ సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

# "సైమా"లో సత్తా చాటిన "బేబి"



ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రల్లో మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మాణంలో దర్శకుడు సాయి రాజేశ్ రూపొం దించిన కల్ట్ బ్లాక్ బస్టర్ "బేబి" టీమ్ మరో ఘనతను సొంతం చేసుకుంది. తాజాగా దుబాయ్‌లో జరిగిన సైమా 2024 అవార్డ్స్‌లో బేబి సినిమా టీమ్ 4 అవార్డ్స్ అందు కున్నారు. బేబి సినిమాలో ది బెస్ట్ పర్ ఫార్మెన్స్ ఇచ్చిన హీరో ఆనంద్ దేవరకొండ బెస్ట్ యాక్టర్ క్రిటిక్‌గా, వైష్ణవి చైతన్య బెస్ట్ యాక్ట్రెస్ గా, బెస్ట్ డైరెక్టర్ క్రిటిక్ గా సాయి రాజేష్, బెస్ట్ లిరిక్స్ విభాగంలో అనంత్ శ్రీరామ్ అవార్డ్స్ అందుకున్నారు. క్లాసిక్ ఇమేజ్ తో పాటు కమర్షియల్ సక్సెస్ సాధించి 100 కోట్ల గ్రాసర్ గా నిలిచింది బేబి. గొప్ప సినిమాకు ప్రేక్షకుల రివార్డ్స్‌తో పాటు అవార్డ్స్ కూడా దక్కుతాయని అనేందుకు బేబి సినిమా మంచి ఉదాహరణగా నిలుస్తోంది. ఈ సినిమాకు గామా, ఫిలింఫేర్ సహా జాతీయ, రాష్ట్ర స్థాయిలో పేరున్న పలు ప్రతిష్టాత్మక అవార్డ్స్ దక్కాయి. ఇప్పుడు సైమా వంటి ప్రెస్టీజియస్ అవార్డ్స్ లోనూ సత్తా చాటింది బేబి.

# 'మత్తువదలరా2' ఆడియన్స్ కి బిగ్ రిలీఫ్: గోపీచంద్ మలినేని



శ్రీసింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్ లో రితేష్ రానా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన హిలేరియర్స్ థ్రిల్లర్ 'మత్తువదలరా2'. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటించారు. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు. సెప్టెంబర్ 13న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షుకులని అలరించిన హిలేరియస్ బ్లాక్ బస్టర్ ని అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ ని నిర్వహించారు. స్టార్ డైరెక్టర్స్ గోపీచంద్ మలినేని, శివ నిర్వాణ, వివేక్ ఆత్రేయ, అనుదీప్, మహేష్ బాబు హాజరైన ఈ వేడుక గ్రాండ్ గా జరిగింది.

సక్సెస్ మీట్ లో హీరో శ్రీసింహ మాట్లాడుతూ.. ప్రేక్షకులు సినిమాని చూసి హార్ట్ ఫుల్ గా నవ్వుకోవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. మత్తువదలరా వరల్డ్ లో నాకు బాబు లాంటి మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ రితిష్ కి థాంక్ యూ. ఇంత అద్భుతమైన టీంలోకి నన్ను ఇంక్లూడ్ చేసిన నిర్మాతలు నవీన్ గారు, రవి గారు, చెర్రి గారికి థాంక్ యూ. సత్యతో వర్క్ చేయడం వెరీవెరీ హ్యాపీ. 'మత్తువదలరా2'ని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియన్స్ కి థాంక్ యూ' అన్నారు. డైరెక్టర్ రితేష్ రానా మాట్లాడదుతూ.. మా నిర్మాత చెర్రి గారు హ్యాపీగా వున్నారు. మా టీం అంతా హ్యాపీగా వున్నారు. ఇది నాకు చాలా ఆనందాన్ని ఇస్తుంది. నా డైరెక్షన్ టీం కి థాంక్ యూ. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్ యూ. ఈ సినిమా చేసిన సింహకి థాంక్ యూ. ఒక స్టార్ తో వర్క్ చేయాలని వుండేది. సత్యతో వర్క్ చేయడంతో ఆ కోరిక తీరిపోయింది. నెక్ట్స్ మూవీ కూడా తనతో చేసే భాగ్యం దొరకాలని కోరుకుంటున్నాను.(నవ్వుతూ). అందరూ మూవీ చూసి ఎంజాయ్ చేయండి' అన్నారు.

# 'మెకానిక్ రాకీ' సెకెండ్ సింగిల్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తన అప్ కమింగ్ మూవీ 'మెకానిక్ రాకీ'తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమౌతున్నారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్ టైనర్‌గా రూపొందించారు. ఈ చిత్రానికి రవితేజ ముళ్లపూడి రచన, దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి తన ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మించారు. సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గేర్, హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జెక్స్ బిజోయ్ కంపోజ్ చేసిన ఫస్ట్ సింగల్ గుల్లెడు గుల్లెడు సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. ఓ పిల్లో సాంగ్ సెప్టెంబర్ 18న రిలీజ్ కానుంది. సాంగ్ పోస్టర్ లో విశ్వక్ సేన్, మీనాక్షి చౌదరి లవ్లీ కెమిస్ట్రీ ఆకట్టుకుంది. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి జెక్స్ బిజోయ్ మ్యూజిక్ అందిస్తున్నారు. మనోజ్ కటసాని సినిమాటోగ్రఫీ. అన్వర్ అలీ ఎడిటర్, క్రాంతి ప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. మెకానిక్ రాకీ అక్టోబర్ 31న దీపావళికి విడుదల కానుంది.

# "మహీష" టీజర్ లాంఛ్



ప్రవీణ్ కె.వి., యషిక, పృథ్వీరాజ్, వైష్ణవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "మహీష". ఈ చిత్రాన్ని స్క్రీన్ ప్లే పిక్చర్స్ బ్యానర్ పై దర్శకుడు ప్రవీణ్ కేవి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న మహీష సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర టీజర్ లాంఛ్ కార్యక్రమం హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో ఘనంగా జరిగింది. ప్రముఖ దర్శకుడు కొండా విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని టీజర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ – మహీష సినిమా టీజర్ బాగుంది. సాంగ్స్ లోని సంగీతం, సాహిత్య విలువలు ఆకట్టుకున్నాయి. మహిళల మీద దాడులు ఎలా ఆపగలం అనే కాన్సెప్ట్ తో చేసిన చిత్రమిది. ఈ రోజుల్లో సినిమా తీయడం ఒక ఎత్తు అయితే ఆ చిత్రాన్ని రిలీజ్ చేయడం మరో ఎత్తు. ఈ చిత్రం మంచి విజయం సాధించి, సినిమా హీరో కమ్ డైరెక్టర్ ప్రవీణ్, ఇతర టీమ్ అందరికీ గుర్తింపు తీసుకురావాలని కోరుకుంటున్నా అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.